తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM నిజామాబాద్ : fb.com/vaartha Digital

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-1-2026 మంగళవారం సంపుటి: 31 సంచిక: 349 పేజీలు: 10+4 వెల: 6.50






SHOWROOM: TELANGANA: RENAULT NIZAMABAD Ph: 9311700672.

# బిజెపి సారథిగా నబీన్

>> నాయకులు ప్రతిపాదకులలో ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం, బిజెపి జాతీయ అధ్యక్ష పదవికి నామినేషన్ల ప్రక్రియ సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల మధ్య పూర్తయిందని లక్ష్మణ్ చెప్పారు. "మొత్తంగా, జాతీయ అధ్యక్ష పదవికి నితిన్ నబీన్‌కు మద్దతుగా 37 సెట్ల నామినేషన్ పత్రాలు అందాయి. పరిశీలనలో, అన్ని నామినేషన్ పత్రాలు అవసరమైన ఫార్మాట్‌లో సరిగ్గా నింపబడి, చెల్లుబాటు అయ్యేవిగా ఉన్నాయని తేలింది" అని ఆయన అన్నారు. "ఇప్పుడు, నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత, భారతీయ జనతా పార్టీ, సంఘటన్ పర్వ్ జాతీయ రిటర్నింగ్ అధికారి హోదాలో, భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి నితిన్ నబిన్ అనే ఒకే ఒక్క పేరు ప్రతిపాదించబడింది" అని లక్ష్మణ్ ఆ ప్రకటనలో తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ మంగళవారం ఉదయం 11గం.లకు పార్టీ కేంద్ర కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ అధ్యక్షుడిగా నబీన్ ప్రమాణస్వీకారోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహా పలువురు కేంద్ర మంత్రులు, హాజరుకానున్నారని పార్టీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో తెలిసింది.

# 'సుప్రీం'నోటీసులు

>> బిజెపిఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి రెండు రోజుల క్రితంయ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం విచారణ చేపట్టింది. మహేశ్వర్‌రెడ్డి చేసిన ఆరోపణలపై సమాధానం చెప్పాలంటూ స్పీకర్‌ను ఆదేశిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. అనంతరం మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌ను ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న పాడి కౌశిక్‌రెడ్డి, కేటీఆర్ పిటిషన్‌లతో జతచేసింది. అన్ని పిటిషన్లన్నింటిపైనా కలిపి ఫిబ్రవరి 6న విచారణ జరుపుతావమని ధర్మాసనం స్పష్టం చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం.. మూడు నెలల్లోపు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించినప్పటికీ.. ఆ ఆదేశాలను అమలు చేయలేదని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలని కోరుతూ తెలంగాణ బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ.. తాను ఇంకా కాంగ్రెస్‌లోనే ఉన్నానని చెప్పిన కామెంట్లనూ ఈ పిటిషన్‌లో పొందుపరిచారు. గత నవంబర్‌లోనే స్పీకర్‌కు సుప్రీం కోర్టు కంటెంప్ట్ నోటీసు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు బీజేపీ పిటిషన్‌ను జతచేసి మరోసారి నోటీసులు జారీ చేయడంతో ఈ కేసు మరింత హాట్ టాపిక్‌గా మారింది. కాగా, తాము బీఆర్ఎస్ పార్టీ మారలేదని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నామని పార్టీ ఫిరాయింపు కేసులను ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ఇటీవల స్పీకర్ వద్ద విచారణ సందర్భంగా ఇచ్చిన వివరణల్లో పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో భాగంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశామని, ఈ సందర్భంగా సీఎం తమను సత్కరించడమే తప్ప తాము పార్టీ కండువా కప్పుకోలేదని వారు అఫిడవిట్ సైతం దాఖలు చేశారు. మరోవైపు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఆ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ ఆధారాలను స్పీకర్‌కు సమర్పించారు. మొదటగా ఐదుగురు ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్‌చిట్ ఇచ్చిన విషయం తెలిసిందే. రెండోసారి మరో ఇద్దరికి క్లీన్‌చిట్ ఇచ్చిన ఆయన మరో ఎమ్మెల్యేకు సంబంధించి తీర్పు రిజర్వులో ఉంచారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిషన్‌పై విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లపై ఇంకా విచారణ పూర్తి కాలేదు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు చెందిన అనర్హత పిటిషన్లపై విచారణ కొనసాగాల్సి ఉంది.

# పోల్స్‌కు రెడీ

>> ఢిల్లీలో పార్టీ పెద్దలను కలిసేందుకు రామచందర్‌రావు అక్కడే మకాం వేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలపై ఇప్పటికే కసరత్తు చేశారు. జిల్లాల పర్యటనలు కూడా చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కేడర్‌ను ఉత్సాహపరిచేందుకు వరుసగా ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, వరంగల్ సభలలో పాల్గొని ప్రసంగించారు. కాగా సిఎం రేవంత్‌రెడ్డి దావోస్, అమెరికా పర్యటనలు ముగించుకుని తిరిగి వచ్చాక ఫిబ్రవరి 3వ తేదీ నుంచి వివిధ జిల్లాల్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని నేరుగా నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 15లోగా మున్సిపల్ ఎన్నికలను పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పదవీ కాలం ముగిసిన 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో 2996 వార్డులు, డివిజన్లలో ఎన్నికలు జరపాల్సి ఉంది. డెడికేటెడ్ కమిషన్ నివేదిక ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ కూడా పూర్తి అయింది. అందుకే ఫిబ్రవరిలోనే మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 15న శివరాత్రి, 16 రంజాన్ పండుగలు, తర్వాత స్కూళ్లలో పరీక్షలు ఉన్నందున ఇబ్బంది లేకుండా 15వ తేదీ కంటే ముందే ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కేబినెట్ అధికారులకు సూచించినట్లు సమాచారం. కాంగ్రెస్ తరపున పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక కోసం టీపీసీసీ ఆధ్వర్యంలో స్క్రీనింగ్ కమిటీ ల ఏర్పాటు చేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కమిటీ ఏర్పాటు చేస్తామని, ప్రతి పార్లమెంట్ కు ఇంచార్జ్ మంత్రి చైర్మన్‌గా, పార్లమెంట్ పరిధిలోని డీసీసీ అధ్యక్షులు కన్వీనర్ లుగా, పార్లమెంట్ నియోజక వర్గంలోని ఎంపీ, ఎమ్మెల్యేలు, పోటీ చేసిన అభ్యర్థులు, సీనియర్ నాయకులతో కమిటీ ఉంటుందని, టికెట్ల ఎంపికలో కమిటీ దే కీలకమైన పాత్ర ఉంటుందని వెల్లడించారు.

**మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులు:-**

- **ఆదిలాబాద్ - ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**
- **మల్కాజిగిరి - మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**
- **చేవెళ్ల - మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**
- **కరీంనగర్ - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
- **ఖమ్మం - మంత్రి కొండా సురేఖ**
- **మహబూబాబాద్ - మంత్రి పొన్నం ప్రభాకర్**
- **మహబూబ్‌నగర్ - మంత్రి దామోదర రాజనరసింహ**
- **జహీరాబాద్ -మంత్రి అజారుద్దీన్**
- **మెదక్ -మంత్రి వివేక్ వెంకటస్వామి**
- **నాగర్‌కర్నూల్ - మంత్రి వాకిటి శ్రీహరి**
- **నల్లగొండ - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
- **భువనగిరి - మంత్రి సీతక్క**
- **నిజామాబాద్ - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
- **వరంగల్ - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
- **పెద్దపల్లి - మంత్రి జూపల్లి కృష్ణారావు**

## కాళేశ్వరం విచారణ వచ్చే నెల 25కు వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి19:** కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును సవాలు చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ చీఫ్ సెక్రటరీ ఎస్‌కె జోషి, సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. కేసీఆర్, హరీష్ రావ్ తరపున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ సుందరం వాదనలు వినిపించారు. ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వ కౌంటర్‌కు పిటిషనర్లు రిప్లై ఫైల్ చేశారు. రిప్లైకు ప్రభుత్వం రిటన్ సబ్మిషన్ ఇచ్చేందుకు సమయం కావాలని హైకోర్టును అడ్వకేట్ జనరల్ కోరారు. ఫిబ్రవరి 20లోపు లిఖిత పూర్వకమైన సబ్మిషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణను ఫిబ్రవరి 25కు వాయిదా వేసింది.

## కల్వకుంట్ల కవిత

# కొత్త పార్టీ!

### రంగంలోకి ప్రశాంత్ కిశోర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి19:** బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చాక, తన రాజకీయ భవిష్యత్తుపై కల్వకుంట్ల కవిత పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రయత్నాలను ఆమె ముమ్మరం చేశారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, కార్యాచరణ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) ఆమెకు సహాయం అందిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో తీవ్రమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది. గత రెండు నెలల వ్యవధిలో ప్రశాంత్ కిశోర్ రెండుసార్లు హైదరాబాద్ వచ్చి కవితతో సమావేశమయ్యారని సమాచారం. ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా కూడా వీరి మధ్య భేటీ జరిగినట్లు తెలుస్తోంది. కొత్త పార్టీని ప్రకటిస్తే రాజకీయ పరిస్థితులు ఎలా ఉంటాయి, పార్టీని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి, అనుసరించాల్సిన వ్యూహాలు వంటి కీలక అంశాలపై వీరిద్దరి మధ్య సుదీర్ఘంగా చర్చలు జరిగినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ సమావేశాలపై కవిత గానీ, తెలంగాణ జాగృతి ప్రతినిధులు గానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. తన సారథ్యంలోని తెలంగాణ జాగృతిని రాజకీయ శక్తిగా మార్చి, 2029 ఎన్నికల్లో ప్రజల పక్షాన పోటీ చేస్తామని ఆమె ఇప్పటికే స్పష్టం చేశారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పార్టీ విధివిధానాల రూపకల్పనకు దాదాపు 50 కమిటీలతో అధ్యయనం చేయిస్తున్నారు. కాగా. ప్రశాంత్ కిశోర్ గతంలో ఏపీలో జగన్‌కు, 2023 తెలంగాణ అసెంబ్లీఎన్నికలకు ముందు కేసీఆర్‌కు, వ్యూహకర్తగా పనిచేశారు. తమిళనాడులో నటుడు విజయ్ పార్టీకి కూడా సేవలు అందిస్తున్నారు.

## హరీష్‌కు సిట్ నోటీసులు

>> చూడగా వీటి ఆ ధారంగా బిఆర్ఎస్ ప్రముఖు లను విచారించే వీలుందని వార్తలు వచ్చాయి. కాగా హరీష్ రావును ఈ కేసులో విచారించడం మొదటిసారి కావడం గమనార్హం. ఆయన ఇచ్చే వా ంగ్మూలం ఆధారంగా మరికొందరు బిఆర్ఎస్ ప్రముఖులకు సిట్ నోటీసులు జారీ చేసే వీలుంది. ఫోన్ ట్యాపింగ్ కేసు లో హరీష్ రావు హస్తం వు ందని కాంగ్రెస్‌తో పాటు బిజెపి నేతలు ఆరోపించడం తెలిసిందే.

## వారం - వర్జ్యం

**20-01-2026, మంగళవారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,**
**మాఘమాసం, ఉత్తరాయణం**
**శిశిర ఋతువు, శుక్లపక్షం,ఉత్తరాషాఢ కార్తె**
విదియ రా. 2.41, శ్రవణ మ. 1.04,
వర్జ్యం : సా. 5.13-6.52
దు.ఉ. 8.55-9.40, 2) రా. 10.28-11.13
శుభసమయం : ఉ. 6.30-7.30,
సా. 5.30-6.30
రాహుకాలం - మ. 3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** అనుకోని అవకాశాలు దగ్గరకు వస్తాయి. బంధువులను కలుసుకొని ఉల్లాసంగా గడుపుతారు.

**వృషభం:** ఇంటా బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆప్తుల నుండి సహకారాలు అందుకుంటారు. వస్తులాభం.

**మిథునం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలతో ఇంటియందు శుభకార్యం నిర్వహిస్తారు. ఆభరణాలు కొనుగోలు.

**కర్కాటకం:** వృత్తి ఉద్యోగాలలో ఎక్కువ శ్రద్ధ కనబరచి అనుకూల ఫలితాలు సాధిస్తారు. స్వల్ప ధనలాభం పొందుతారు.

**సింహం:** ఉత్తర ప్రత్యుత్తరములకు, పత్రికల వారితో సంబంధ బాంధవ్యాలు పెంచుకోనుటకు అనుకూలం.

**కన్య :** విచారణలు, సంప్రదింపులు, సంభాషణలు సందర్భనలు అనుకూలిస్తాయి. శుభకార్యమును ఖరారుచేస్తారు.

**తుల :** పెద్దలు శ్రేయోభిలాషులు ఇచ్చిన సలహాలు పాటించడానికి కాలం కలిసి రాదు. ఋణాలు తీరుతాయి.

**వృశ్చికం:** విదేశాలలోని మీ స్నేహితుల క్షేమ సమాచారం ప్రశాంతతకు కారణం అవుతుంది. విద్యావకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** జీవితభాగస్వామి ద్వారా ధన లాభం పొందుతారు. సంక్షేమసంఘాల వలన లాభపడుతారు.

**మకరం:** పొదుపు చేయాలనుకునే ఆలోచనలు కార్యరూపం దాల్చవు. వృత్తి వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి.

**కుంభం:** మీ మేధస్సుతో ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకుంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మీనం:** వదవులలో, హోదాలు లభించటానికి సమయం పడుతుంది. వివాహయత్నాలు ఫలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మనవడితో కలిసి ముఖ్యమంత్రి బంగారం తులాభారం



సిఎం దంపతులకు కానుకలు అందజేస్తున్న మంత్రి సీతక్క



మొక్కులు చెల్లిస్తున్న డి.సిఎం భట్టి

# వనదేవతకు ప్రణమిల్లి..

>> నిలిచాయి. సోమవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి పునర్నిర్మాణం చేసిన సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని భక్తులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తన మనవడితో కలిసి నిలువెత్తు బంగారం సమర్పించుకున్నారు. కుటుంబ సమేతంగా వన దేవతలను దర్శించుకున్నారు. అంతకుముందే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లించుకున్నారు. గద్దెల ప్రాంగణంలో మంత్రి సీతక్క మంత్రివర్గ సహచరులకు పట్టు వస్త్రాలు అందజేశారు. గద్దెల ప్రాంగణంలో ఉన్న భక్తులతో సీఎం కరచాలనం చేశారు.

**మేడారం కేవలం జాతర కాదు.. ఇది ఆదివాసి అస్తిత్వ చరిత్ర**

మేడారం జాతర పనులను అత్యంత వేగంగా చేయడం వెనుక, సీఎం తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలు, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసిన మంత్రి సీతక్క నిబద్ధత స్పష్టంగా కనిపించింది. "మేడారం కేవలం జాతర కాదు.. ఇది గిరిజన చరిత్ర. సీఎం దృష్టి మేడారం పునర్నిర్మాణాన్ని సాధారణ మౌలిక వసతుల అభివృద్ధిగా కాకుండా ఆదివాసీ నాగరికతకు శాశ్వత గుర్తింపుగా చూడాలన్నది సీఎం రేవంత్ రెడ్డి దృష్టి. అందుకే బడ్జెట్ కేటాయింపుల నుంచి రూపకల్పన వరకు ఎక్కడా రాజీ పడలేదు. అభివృద్ధి పేరుతో ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు భంగం కలగకూడదన్న ఆలోచనను సీఎం స్పష్టంగా వ్యక్తం చేయగా, ఆ దిశలోనే మంత్రి సీతక్క కార్యాచరణను రూపొందించారు. సీఎం ఆలోచనలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండ సురేఖ కార్యాచరణను సీఎం ఇచ్చిన ఆదేశాలను కేవలం ఫైలులకే పరిమితం చేయకుండా భూమిపైకి తీసుకువచ్చిన బాధ్యతను భుజాన వేసుకున్నారు.

**ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట**

కోయ పెద్దలతో సంప్రదింపులు, శిల్ప నమూనాల ఎంపిక, తాళపత్రాల్లోని చరిత్రకు శిల్పరూపం, మూడు నెలల్లో పనుల పూర్తి లక్ష్యం ఇవన్నీ చరిత్ర పుటల్లో సీతక్క పేరు సువర్ణాక్షరాలతో లికించబడే సమయమిదే. ఈ ప్రతి అంశంలోనూ సీఎం, మంత్రి సీతక్క మధ్య నిరంతర సమన్వయం కొనసాగింది. అవసరమైన చోట సీఎం వెంటనే నిర్ణయాలు తీసుకోగా, వాటిని అమలు చేయడంలో సీతక్క వేగం చూపించారు.

**మహోన్నత ఆవిష్కారానికి 100 రోజులు**

100 రోజుల్లో మహాకార్యం.. పాలన సమన్వయానికి ఉదాహరణే నేటి మేడారం. సెప్టెంబర్ 23న సీఎం రేవంత్ రెడ్డి పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టగా, మూడు నెలల్లోనే పనులు పూర్తవడం పాలనలో సమన్వయం లేకపోతే సాధ్యం కాని విషయం. సీఎం స్థాయిలో నిర్ణయాలు వేగంగా రావడం, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క క్షేత్ర పర్యవేక్షణ నిరంతరం జరగడం ఈ ప్రాజెక్టును మైలురాయిగా మార్చింది.

**ఆదివాసీ సంస్కృతికి ప్రభుత్వ రక్షణ**

మేడారం అభివృద్ధిలో సీఎం, మంత్రి సీతక్కల ఉమ్మడి లక్ష్యం ఒక్కటే. "ఆదివాసీ సంస్కృతిని తాకకుండా, తుడిచిపెట్టకుండా, భవిష్యత్తు తరతరాలకు అందించాలి." ఇదే వారి లక్ష్యంగా ముందుకు సాగింది. 4 వేల టన్నుల గ్రానైట్‌పై చెక్కిన 7 వేల శిల్ప చిత్రాలు, ఆదివాసీల జీవన విధానాన్ని, పోరాట చరిత్రను, దేవతారాధనను సజీవంగా చూపిస్తున్నాయి. ఇది సీఎం విధానానికి, సీతక్క అమలుకు వచ్చిన ఫలితం.

**భారీ భద్రత నడుమ మేడారం**

భద్రతలోనూ ఉమ్మడి వ్యూహం అమలు చేశారు. మేడారం జాతర భద్రత విషయంలోనూ సీఎం, సీతక్కల సమన్వయం కనిపించింది. సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్షలు, కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం చేస్తే, అరణ్య ప్రాంత భౌగోళికతను అర్థం చేసుకుని అమలు సూచనలు ఇచ్చింది మంత్రి సీతక్క. మేడారం 2.0 యాప్లో, ఏఐ డ్రోన్లు, హీలియం బెలూన్లు, జియోట్యాగ్ వ్యవస్థ వంటి సాంకేతిక పరిజ్ఞానంప్రణాళికలో సీఎం ముద్ర, అమల్లో మంత్రి సీతక్క పట్టు స్పష్టంగా కనిపిస్తోంది.

**సీతక్క ముద్రతో మేడారంలో మరో చరిత్రకి నాంది..**

సమన్వయ పాలన మేడారం పునర్నిర్మాణంలో మైలురాయిగా నిలిచింది. మేడారం పునర్నిర్మాణం ఒక ఆలయ అభివృద్ధి మాత్రమే కాదు. సీఎం రేవంత్ రెడ్డి విధాన దృక్పథానికి, మంత్రి సీతక్క కార్యనిబద్ధతకు మధ్య ఉన్న బలమైన సమన్వయానికి నిదర్శనం. అరణ్య ఆరాధనకు శిల్పరూపం ఇచ్చిన ఈ ఘట్టం సీతక్క కృషి చిరస్థాయిగా చరిత్రలో గుర్తుండి పోతుందన్న అభిప్రాయం భక్తుల్లో వ్యక్తమవుతోంది.



ఢిల్లీ విమానాశ్రయం నుండి ఒకే కారులో ప్రయాణించిన యుఎఇ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్, ప్రధాని మోడీ

# ఎమిరేట్స్ అధ్యక్షుడికి అపూర్వ స్వాగతం

>> చూస్తున్నాను" అని ప్రధాని మోడీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "భారతదేశం- యుఎఇ బలమైన రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాల ద్వారా సన్నిహిత, బహుముఖ సంబంధాలను పంచుకుంటాయి. సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సిఇపిఎ), స్థానిక కరెన్సీ పరిష్కారం (ఎల్‌సిఎస్) వ్యవస్థ, ద్వైపాక్షి క పెట్టుబడి ఒప్పందం ద్వారా బలోపేతం చేయబడిన రెండు దేశాలు ఒకదానికొకటి అగ్ర వాణిజ్య, పెట్టుబడి భాగస్వాములలో ఉన్నాయి. భారతదేశం- యుఎఇ కూడా ఆనందిస్తాయి. దీర్ఘకాలిక ఇంధన సరఫరా ఏర్పాట్లతో సహా బలమైన ఇంధన భాగస్వామ్యం" అని యుఎఇ అధ్యక్షుడి పర్యటనకు ముందు విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఇఎ) విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. "ఈ పర్యటన ఇద్దరు నాయకులకు భారతదేశం- యుఎఇ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం కొత్త సరిహద్దులను రూపొందించడానికి అవకాశాన్ని అందిస్తుంది. ఇది భారతదేశం, యుఎఇ అధిక స్థాయిలో పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై అభిప్రాయాల మార్పిడికి కూడా వీలు కల్పిస్తుంది" అని పేర్కొంది. యుఎఇ అధ్యక్షుడి పర్యటన భారత్-యుఎఇ సంబంధాలలో మరో మైలురాయిగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పర్యటన ఇంధన భద్రత, ముఖ్యంగా దీర్ఘకాలిక చమురు సరఫరాలు, పునరుత్పాదకత శక్తిలో కొత్త కోణాలను స్థాపించడంపై దృష్టి పెడుతుందని పలువురు అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# వన్యప్రాణుల గణన షురూ..

>> వాహనం 7 సీట్లు లేదా వ్యక్తికి రూ.430), లోతైన అడవి 35 కి.మీ గుండం సఫారీ (రూ. 5,000/ వాహనం 7 సీట్లు లేదా ఒక్కో వ్యక్తికి రూ.715 ), 1 రూ. కేవ్స్ సఫారి (..3,000/ వాహనం 5 సీట్లు లేదా వ్యక్తికి 600 రూపాయలు). త్వరలో ప్రారంభించేందుకు కొత్త 20 కిమీ కొల్లం సఫారీ మార్గం కూడా అధికారులు సిద్ధం చేశారు. ఏ టి ఆర్ వద్ద పర్యాటక నమూనా సామాజిక సంక్షేమంతో లోతుగా కలిసిపోయింది. 18 సఫారీ వాహనాల సముదాయాన్ని పూర్తిగా స్థానిక చెంచు తెగ వారు నడుపుతున్నారు. కమ్యూనిటీ సభ్యులు స్వదేశీ దృక్పథాన్ని అందించడానికి డ్రైవర్లుగా, ప్రకృతి మార్గదర్శకులుగా శిక్షణ పొందారు.

ఏ.టి.ఆర్ భారత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సుస్థిర మౌలిక సదుపాయాలు, అవసరమైన సౌకర్యాలకు అధికార యంత్రాంగం ప్రాధాన్యత ఇస్తుంది. ప్రవేశ ద్వారం సౌకర్యాల సమగ్ర పునరుద్ధరణ, ఫర్హాబాద్ వ్యూ పాయింట్, గుండం వద్ద బయోటాయిలెట్ల ఏర్పాటుతో పాటు దుర్వాసల చెక్ పోస్ట్ వద్ద కొత్త టాయిలెట్ సౌకర్యం, ఫర్హాబాద్ ఎంట్రీ, దోమలపెంట యాక్టివ్ ప్లానింగ్ తో కూడిన యాక్టివ్ ప్లానింగ్ పాదముద్ర, ప్రధాన రవాణా ప్రదేశాలలో పర్యాటకుల కోసం స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాల విస్తరణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అవసరాన్ని తగ్గించడం. పెరుగుతున్న మాంసాహార వేటాడే జనాభాకు మద్దతుగా, ఏ టి ఆర్ పటిష్టమైన నీటి నిర్వహణ వ్యవస్థను అమలు చేసింది. సౌరశక్తితో నడిచే బోర్వెల్లు, రిజర్వ్ లోపల లోతుగా నీటి రంధ్రాలను నిర్వహించడం ద్వారా జంతువులకు ఏడాది పొడవునా నీరు అందుబాటులో ఉండేలా చేశారు. సఫారీ రుసుము నుండి వచ్చే ఆదాయం పారదర్శకంగా నేరుగా టైగర్ కన్జర్వేషన్ ఫౌండేషన్లోకి పంపబడుతుంది ఇది వారి జీతాలు, టైగర్ రిజర్వ్ అభివృద్ధికి ఉపయోగించబడుతుంది. ఆర్థిక సమగ్రతను మరింతగా నిర్ధారించడానికి, చెక్‌పోస్ట్ విధులు ఆదాయ లీకేజీలను తొలగించడానికి డిజిటల్ జోక్యాలతో క్రమబద్ధీకరించారు. పర్యాటకులు ఖర్చు చేసే ప్రతి రూపాయి అటవీ, వన్యప్రాణులు మరియు దాని ప్రజలకు మద్దతునిస్తుంది. అన్ని సఫారీ కార్యకలాపాలు చెంచు తెగకు చెందిన శిక్షణ పొందిన సభ్యులచే నిర్వహించబడతాయి. ఆదాయం పారదర్శకంగా సమాజ జీవనోపాధి పరిరక్షణకు మద్దతు ఇస్తుంది. ప్రస్తుతం కొనసాగుతున్న " ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ 2026" కారణంగా సఫారీ కార్యకలాపాలు జనవరి 20 నుండి జనవరి 25 వరకు మూసివేయబడతాయి. ఈ భారీ కసరత్తులో ప్రస్తుతం 139మంది సాధారణ అటవీ సిబ్బంది, 150 మంది ఔట్సోర్సింగ్ సిబ్బంది మరియు 170 మంది అంకితభావంతో కూడిన వలంటీర్లు, 253మంది వైల్డ్ లైఫ్ జనాభాలో పని చేస్తున్నారని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఫీల్డ్ డైరెక్టర్, అటవీ సంరక్షణాధికారి శివాని డోగ్రా తెలిపారు. ఇదిలా ఉండగా గత ఏడాది వన్యప్రాణి లెక్కల్లో 36 పెద్ద పులులు 2 పులి కూనలు నమోదు కాగా వందల సంఖ్యలో చిరుతపులలో ఎలుగుబంట్లు వేల సంఖ్యలో జింకలు ఉన్నట్లు గుర్తించారు.

# అన్నీ 'సోలార్' ఇళ్లు!

>> ఆలోచనగా తెలిపారు. అలాగే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాల పైన సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామన్నారు. ఇదే సమయంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు సోలార్ విద్యుత్ ఉత్పత్తిని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. రైతులు వరి పంట కోత అయ్యాక మిగిలిన వ్యర్థాలకు నిప్పు పెడుతున్నారు ఇది ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి వరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గని కాంట్రాక్టు రద్దు

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** ఛతీస్‌గఢ్ రాష్ట్రంలోని కోర్బా జిల్లా కుసుముందా ఏరియాలో ఉపరితల బొగ్గు గని త్వకాలకు సంబంధించి తెలంగాణకు చెందిన సుశీ హైటెక్ ప్రాజెక్ట్స్ కాంట్రాక్టుకు టెండర్లను రద్దు చేస్తూ సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎస్ఈసీఎల్) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బొగ్గు గని తవ్వకం నిమిత్తం కాంట్రాక్టు పొందిన సదరు కంపెనీ నిర్ణీత డిపాజిట్ చెల్లించలేదని పేర్కొంటూ ఈ సంస్థకు కేటాయించిన టెండరు అనుమతి లేఖను రద్దు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఛత్తీస్‌గఢ్‌లోని ఈ ఉపరితల గని తవ్వకాలకు సంబంధించి 1,460 రోజుల పాటు వాటి పనులు చేయడానికి వీలుగా గత సెప్టెంబరు 22వ తేదీన సదరు కంపనీకి ఎఎస్ఈసీఎల్ అంగీకార పత్రాన్ని (ఎల్ఓఏ) ఇచ్చింది. టెండరు నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిబంధనల ప్రకారం అంగీకార పత్రాన్ని జారీ చేసిన తర్వాత నిర్ణీత గడువు 21 రోజుల్లోగా జీఎస్టీని మినహాయించి పనితీరు భద్రతా డిపాజిట్ కింద కాంట్రాక్టు విలువలో 5 శాతం మేర 18.99 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. అలాగే అదనపు పనితీరు భద్రతా డిపాజిట్‌గా మరో 108.83 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉందని, కానీ కాంట్రాక్టు పొందిన సుశీ కంపెనీ వాటిని చెల్లించకపోగా, బొగ్గు గని తవ్వకం పనులనూ కూడా ప్రారంభించలేదని, దీంతో టెండర్ అనుమతి లేఖను రద్దు చేయాలని నిర్ణయించినట్లు ఎస్ఈసీఎల్ ఉత్తర్వుల్లో పేర్కొంది.

# వెళ్లిన సిఎం రేవంత్ బృందం

>> ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రముఖ కంపెనీల సీఈఓలు, అంతర్జాతీయ స్థాయి పెట్టుబడిదారులు, వివిధ రంగాల ప్రతినిధులతో విస్తృత స్థాయి భేటీలు నిర్వహించనున్నారు. దావోస్‌లో తెలంగాణ పెవిలియన్ వేదికగా గూగుల్, సేల్స్‌ఫోర్స్, యూనిలీవర్, హనీవెల్, ఎల్ఓరియల్, నోవార్టిస్, టాటా గ్రూప్, డీపి వరల్డ్, ఇన్ఫోసిస్, సిస్కో వంటి ప్రముఖ సంస్థల అధినేతలతో సీఎం విడివిడిగా భేటీ అవుతారు. పలు రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొంటారు.

తెలంగాణలో పెట్టుబడులు, పరిశ్రమల విస్తరణ, ఐటీ, ఏఐ, లైఫ్ సైన్సెస్, తయారీ రంగాల్లో పెట్టుబడులపై ప్రధానంగా చర్చలు జరుపుతారు. తెలంగాణ రైజింగ్ విజన్ 2047ను, రాష్ట్రంలో వివిధ రంగాల అభివృద్ధికి ఉన్న అనుకూలతలను దావోస్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పాలని ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ పర్యటన ద్వారా తెలంగాణను ప్రపంచ పెట్టుబడి గమ్యస్థానంగా మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులు జయష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, అధికారుల బృందం దావోస్ పర్యటనకు వెళ్లారు. మేడారం అమ్మవార్ల ఆశీస్సులతో ప్రారంభమైన ఈ విదేశీ పర్యటన తెలంగాణకు కొత్త పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు తీసుకువస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

# భూములపై ఇడి కోర్టు విచారణ

>> కోర్టు విచారణ చేబట్టింది. 2008 ఏడాది వెలుగు చూసిన సత్యం కంప్యూటర్స్ స్కాం గురించి అందరికి తెలిసిందే. అప్పట్లో సత్యం కంప్యూటర్స్‌కు సంబంధించిన నిధులను దారి మళ్లించి రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టినట్లు ఆరోపణలు రావడం విదితమే. ఈ క్రమంలో సిబిఐ రంగంలో దిగి సత్యం కంప్యూటర్స్ స్కాంపై విచారణ చేబట్టి రామలింగరాజు సహా నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపడం, వీరిలో కొందరికి శిక్షలు కూడా పడడం సంచలనం రేపింది. దీని తరువాత 2014లో ఈడీ అధికారులు రంగంలో దిగి మనీలాండరింగ్ కోణంలో విచారణ చేబట్టారు. అప్పట్లో జన్వాడలో వందలాది ఎకరాలను సత్యం కంప్యూటర్స్ యాజమాన్యం కొనుగోలు చేసి, వాటి వివరాలు బ యటపడకుండా దాచినట్లు అభినవ్ అనే వ్యక్తి ఈడీతో పాటు సిబిఐకి ఫిర్యాదు చేశాడు.

తెలంగాణ ప్రభుత్వం
చొప్పదండి మునిసిపాలిటీ
సంక్షిప్త టెండరు ప్రకటన
(1) నిట్ నెం: 11/MCC/E1/2025-26 తేది: 19.01.2026
(2) నగరాభివృద్ధి గ్రాంట్స్ క్రింద తిరిగి పిలుపు పనులు- పనుల నం.13. మొత్తం అంచనా సొమ్ము రూ.830.00 లక్షలు. (3) బిడ్స్ దాఖలు కొరకు చివరి తేది: 22.01.2026, సా.4.00గం. (4) బిడ్ తెరచు తేది: 22.01.2026 సా.4.01గం. తరువాత. (5) నగరాభివద్ధి గ్రాంట్స్ క్రింద 1వ పిలుపు పనులు- పనుల నం.2లు. మొత్తం అంచనా సొమ్ము రూ.170.00 లక్షలు. (6) బిడ్స్ దాఖలు ప్రారంభ తేది: 20.01.2026 ఉ.10.00గం. (7) బిడ్స్ దాఖలు కొరకు చివరి తేది: 28.01.2026, సా.4.00గం. (8) బిడ్ తెరచు తేది: 28.01.2026 సా.4.01గం. తరువాత. తదుపరి వివరాలకు సంప్రదించు సంబంధిత అధికారి పేరు మరియు చిరునామా: కమిషనర్, చొప్పదండి మునిసిపాలిటీ, జిల్లా: కరీంనగర్, సంప్రదింపుటకు: 9949267882, వివరాల కొరకు www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. కమిషనర్, చొప్పదండి మునిసిపాలిటీ.
DIPR.NO. 13895-PP/CL/ADVT/1/2025-26 తేది: 19.01.2026

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha Digital
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
20-1-2026 మంగళవారం సంపుటి: 31 సంచిక: 349 పేజీలు: 10+4 వెల: 6.50

డిజిపిస్థాయి అధికారి ఛాంబర్‌లో రాసలీలలు!
చుక్కలను తాకిన వెండి ధరలు 8

## ఎమిరేట్స్ అధ్యక్షుడికి అపూర్వ స్వాగతం

ఢిల్లీ విమానాశ్రయంలో స్వయంగా స్వాగతం పలికిన ప్రధాని మోడీ

ఒకే కారులో ప్రయాణించిన ఇద్దరు నేతలు

ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు నేతలు ఉన్నతస్థాయి చర్చలు



ఢిల్లీ విమానాశ్రయంలో యుఎఇ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్‌కు స్వాగతం పలుకుతున్న పిఎం

**న్యూఢిల్లీ, జనవరి 19:** భారత పర్యటనకొచ్చిన యుఎఇ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్‌కు ఢిల్లీలో ఘనస్వాగతం లభించింది. యుఎఇ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత భారతదేశానికి అధికారికంగా రావడం ఇది మూడవ సారి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వయంగా ఢిల్లీ విమానాశ్రయానికెళ్లి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఒకే కారులో ఇరువురు నేతలు ఢిల్లీ విమానాశ్రయం నుంచి ప్రయాణించారు. తద్వారా వారి దీర్ఘకాల స్నేహాన్ని, రెండు దేశాల మధ్య బహుముఖ భాగస్వామ్యాన్ని ప్రదర్శించారు. గత దశాబ్దంలో యుఎఇ అధ్యక్షుడు భారతదేశానికి ఇది ఐదవ పర్యటన. యుఎఇ అధ్యక్షుడికి స్వాగతం పలికిన అంశానికి సంబంధించి ప్రధాని మోడీ ఎక్స్‌లో ఆసక్తికర ట్వీట్ చేశారు. "సోదరుడు, యుఎఇ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌ను స్వాగతించడానికి విమానాశ్రయానికి వెళ్ళాను. ఆయన సందర్శన బలమైన భారతదేశం - యుఎఇ స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాముఖ్యతను వివరిస్తుంది. మా చర్చల కోసం ఎదురు >>2

## బిజెపి సారథిగా నబీన్

జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక

నేడు ప్రమాణం, హాజరుకానున్న ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు



**న్యూఢిల్లీ, జనవరి 19:** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ అధ్యక్ష పదవికి నితిన్ నబిన్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బిజెపి ప్రకటించింది. ఈ మేరకు బిజెపి అధ్యక్ష ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బిజెపి సీనియర్ నాయకుడు డా. కె. లక్ష్మణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్ష పదవికి నబిన్‌కు మద్దతుగా 37 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయని, అన్ని నామినేషన్ పత్రాలు చెల్లుబాటు అయ్యాయని ఆయన తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్ష పదవికి నబిన్ అభ్యర్థిత్వానికి ప్రతిపాదకులలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా ఉన్నారు. పార్టీ అధినేత జెపి నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీతో సహా పలువురు సీనియర్ బిజెపి >>2

# పోల్స్‌కు రెడీ

వచ్చే 12 లేదా 14న ఎన్నికలు జరిగే అవకాశం

నేడో, రేపో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్

అభ్యర్థుల ఎంపిక, సర్దుబాట్లపై పార్టీల కసరత్తు

ఎన్నికల ఇన్‌చార్జిలుగా మంత్రులకు బాధ్యతలు

బిజెపి ఒంటరిగానే పోటీ: రాంచందర్‌రావు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి19:** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. ఈనెల 20 లేదా 21న షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఫిబ్రవరి 12న లేదా 14న పోలింగ్ నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.అటు అభ్యర్థుల ఎంపిక,సీట్ల సర్దుబాటుపై పార్టీలు తీవ్రంగా కసరత్తు చేస్తున్నాయి. ఓటర్లను అకట్టుకునేందుకు నేతలు వ్యూహాలు పన్నుతున్నారు. కాగా, అరోజు వాలంటైన్స్ డే(ప్రేమికుల రోజు) కావడంతో ఓటర్లు ఎవరిపై ప్రేమ కురిపిస్తారోనని చర్చ జరుగుతోంది.ఇదిలా ఉండగా, తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులను నియమిస్తూ కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటనకు వెళ్లే ముందు లోక్‌సభ నియోజకవర్గాల వారీగా ఆయా మంత్రులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. 15 నియోజకవర్గాలకు గానూ 15 మంది మంత్రులు ఇన్‌ఛార్జ్‌లుగా బాధ్యతలు నిర్వహించ నున్నారు. సంబంధిత రిజర్వేషన్లు ఇప్పటికే ఖరారయ్యాయి. మున్సిపల్ ఎన్నికలను బిఆర్ఎస్ పార్టీతో సహా బిజెపి కూడా సీరియస్‌గా తీసుకున్నాయి. ఈ రెండు పార్టీలు అభ్యర్థుల ఎంపికపై ఇప్పటికే దృష్టి సారించాయి. మున్సిపల్ ఒంటరిగానే పోటీ చేస్తామని, జనసేనతో పొత్తు అంశంపై ఎలాంటి చర్చ జరగలేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు స్పష్టంచేశారు. మున్సిపల్‌ఎన్నికలపై పార్టీ సన్నద్ధతను తెలియజేసేందుకు >>2


సోమవారం మేడారంలో సమ్మక్క గద్దెల వద్ద మొక్కుతున్న సిఎం రేవంత్ రెడ్డి. చిత్రంలో మంత్రులు ఉత్తమ్ కుమార్, కొండా సురేఖ, కోమటిరెడ్డి తదితరులు

## వనదేవతకు ప్రణమిల్లి..

మేడారం అభివృద్ధిలో పాలుపంచుకోవడం పూర్వజన్మ సుకృతం: సిఎం రేవంత్.. మూలవాసుల చరిత్రకు ఘనమైన శిల్పరూపం

ఆదివాసీ బిడ్డగా సీతక్క కృషి ఫలితం.. మేడారం పునర్నిర్మాణం

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త:** పసుపుకుంకుమలే దైవంగా.. బెల్లమే బంగారంగా.. బండారే భరోసాగా... రూపమే లేని వనదేవతల ఆరాధనకు పెట్టింది పేరైన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర పునర్నిర్మాణం కేవలం ఒక అభివృద్ధి ప్రాజెక్టు కాదు.సీతక్క మహోన్నత సంకల్పానికి సీఎం రేవంత్ రెడ్డి కార్యరూపం ఇచ్చిన పాలనాత్మక సమన్వయానికి ప్రతీకనే నయా మేడారం. దక్షిణాది కుంభమేళాగా పేరుగాంచిన మేడారంలో.. 251 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు, రాజకీయాలకతీతంగా ఆదివాసీ ఆత్మగౌరవపోరాటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపుగా >>2



## స్పీకర్‌కు 'సుప్రీం' నోటీసులు

స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖిలుపై సుప్రీం స్పందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 19:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డ ప్రసాద్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటీషన్ దాఖలుచేయడంతో.. సర్వోన్నత న్యాయ స్థానం (సుప్రీంకోర్టు) ఆ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. అయితే మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌పై సమాధానం చెప్పాలని స్పీకర్‌కు నోటీసులు ఇచ్చింది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును స్పీకర్ అమలు చేయలేదని ఆరోపిస్తూ >>2

కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ!
రంగంలోకి ప్రశాంత్ కిశోర్ 2

# అన్నీ 'సోలార్' ఇళ్లు!

ప్రభుత్వ బడులు, ఆఫీసులపై కూడా సౌరవిద్యుత్ ప్లాంట్లు

రాష్ట్రవ్యాప్తంగా రూ. 1380 కోట్లతో ఏర్పాటు

వ్యవసాయదారులకు అధిక ప్రయోజనం: డిసిఎం భట్టి


బోనకల్లు మండలం రావినూతలలో సోలార్ మోడల్ విలేజ్‌ని ప్రారంభించిన డి.సిఎం భట్టి

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** ప్రతీ ఇల్లు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. రాష్ట్రంలోని బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమం దేశంలోనే కాదు ప్రపంచంలో ఓ విప్లవాత్మక కార్యక్రమమన్నారు. ఉత్పత్తి చేసిన సోలార్ విద్యుత్తును గృహ వినియోగదారులు, వ్యవసాయదారులు వాడుకున్నంత వాడుకొని మిగిలింది విద్యుత్ శాఖకు అమ్ముకునేలా ప్రభుత్వమే పూర్తి ఖర్చులు భరిస్తుందన్నారు. మొత్తంగా రాష్ట్రంలోని కొడంగల్, బోనకల్ మండలాల్లో పూర్తిగాను, మిగిలిన జిల్లాల్లోని 81 గ్రామాల్లో ఈ పైలెట్ ప్రాజెక్టు చేపట్టినట్టు తెలిపారు. ఇళ్లపై కప్పుల పైన మాత్రమే కాకుండా వ్యవసాయ పంపుసెట్ల పైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందు కోసం రూ.1,380 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. సంవత్సరం మొత్తం మీద సోలార్ విద్యుత్ ద్వారా ఒక కుటుంబ రూ. 14 వేల వరకు ఆదా చేసుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. ఉత్పత్తయిన విద్యుత్తును అవసరాల కోసం వాడుకోగా ఏడాదికి కనీసం 1,086 యూనిట్ లను యూనిట్ కు 2.57 రూపాయల చొప్పున విద్యుత్ సంస్థలకు విక్రయిస్తే ఒక కుటుంబానికి కనీసంగా దాదాపు రూ.5 వేల వరకూ మిగులుతుందన్నారు. మహిళలు ఇళ్లల్లో ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను పొదుపుగా వాడుకొని మిగిలింది విక్రయిస్తే పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతుందని చెలిపారు. ఇప్పటివరకు విద్యుత్ సంస్థలకు డబ్బులు చెల్లించామని, ఇకనుంచి విద్యుత్ సంస్థలే ప్రజలకు డబ్బులు చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ప్రణాళికలు రూపొందించిందని వెల్లడించారు. రైతులు వ్యవసాయ పంప్ సెట్‌ల పైన సోలార్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని, అందుకు ప్రభుత్వమే పూర్తి ఖర్చులతో ఏర్పాటు చేస్తుందన్నారు. సోలార్ విద్యుత్ ఏడాది మొత్తం ఉత్పత్తి అవుతుందని, వ్యవసాయ పనులు ఏడు నెలలు మాత్రమే ఉంటాయని మిగిలిన సమయాల్లో విద్యుత్‌ను విక్రయించి రైతులు ఆదాయం సంపాదించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు పంటల ఉత్పత్తితో పాటు, సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ద్వారా డబ్బులు సంపాదించాలనేదే ప్రభుత్వం >>2

## దావోస్ వెళ్లిన సిఎం రేవంత్ బృందం

ముఖ్యమంత్రి వెంట మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి, పలువురు ఉన్నతాధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి19:** ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఈఎఫ్) వార్షిక సమావేశాల్లో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రతినిధి బృందం స్విట్జర్లాండ్‌లోని దావోస్ పర్యటనకు వెళ్లారు. సోమవారం ఉదయం మేడారంలో పునర్నిర్మించిన సమ్మక్క సారలమ్మ గద్దెలకు పూజలు చేసి, మహా జాతరను సీఎం ప్రారంభించారు. ఉదయం 8 గంటలకు అక్కడినుంచి హెలికాప్టర్‌లో బయల్దేరి శంషాబాద్ ఏయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఉదయం 9.30కు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ముఖ్యమంత్రి దావోస్‌కు వెళ్లారు.. ముఖ్యమంత్రి వెంట సీఎంఓ అధికారులు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఈ పర్యటనకు వెళ్లారు. ఈనెల 20(మంగళవారం) నుంచి నాలుగు రోజులపాటు దావోస్‌లో జరిగే సదస్సులో >>2

## జన్వాడ భూములపై ఇడి కోర్టు విచారణ

సత్యం రామలింగరాజు సహా 213 మందికి నోటీసులు జారీ

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా సాఫ్ట్‌వేర్ రంగాన్ని కుదిపేసిన సత్యం కంప్యూటర్స్ స్కాంలో హైదరాబాద్ శివార్లలోని జ న్వాడలో గల భూములపై నాంపల్లిలోని ఈడీ ప్రత్యేక కోర్టు సోమవారం విచారణ చేబట్టింది. ఈ కేసులో సత్యం రామలింగరాజుతో పాటు 213 మ ందికి నోటీసులు జారీ చేసిన ప్రత్యేక కోర్టు దీనిపై వెంటనే కౌంటరు దాఖలు చేయాలని ఈడీ అధికారులను ఆదేశించింది. ప్రపంచ సాఫ్ట్‌వేర్ రంగాన్ని కుదిపేసిన స్కాంలో ఒకటిగా నిలిచి, భారతదేశ ఆర్థిక చరిత్రల అతిపెద్ద కార్పొరేట్ మోసాల్లో పెద్దదిగా వున్న సత్యం కంప్యూటర్స్ స్కాం మరోసారి వార్తల్లో నిలిచింది. ఈస్కాంకు సంబంధించి శివార్లలోని జన్వాడలో గల వందలాది ఎకరాల భూములపై నాంపల్లిలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) ప్రత్యేక >>2



## వన్యప్రాణుల గణన షురూ..

నేటి నుంచి ఆరు రోజులపాటు లెక్కింపు

25 వరకు సఫారీ సేవలు నిలిపివేత

ఇప్పటికే 50 పులుల నమోదు

దేశంలోనే రెండో అతిపెద్ద టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ అమ్రాబాద్

**మహబూబ్నగర్ బ్యూరో జనవరి 19 ప్రభాతవార్త :** దేశంలో రెండో అతిపెద్దదైన అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ఏటీఆర్) తెలంగాణలోని నల్లమల అటవీ ప్రాంతంలో ఉంది. ఇది రాష్ట్రంలోనే అతిపెద్ద పులుల నివాసం, భారత దేశంలోని అతిపెద్ద టైగర్ రిజర్వ్‌లలో ఒకటి. విస్తారమైన జీవవైవిధ్యంతో పాటు పులులు, చిరుతలు, సాంబార్, చుక్కల జింక వంటి అనేక వన్యప్రాణులకు నిలయంగా ఉంది, ఇక్కడ సఫారీలు, ట్రెక్కింగ్‌లు వంటి పర్యాటక కార్యకలాపాలు అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ ఏడాది వన్యప్రాణుల గణన నేటి నుంచి ప్రారంభం కానున్నది. ఇందులో వేలాదిమంది అటవీశాఖ అధికారులతో పాటు చెంచులు, సామాన్య ప్రజలు కూడా పాల్గొనడం విశేషం. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ఫారెస్ట్ 2611 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నది. గత నాలుగు సంవత్సరాలుగా, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ఏటిఆర్) బలమైన పరిరక్షణ ఫలితాలు, పారదర్శక సందర్శకుల అనుభవంతో వృత్తిపరంగా నిర్వహించబడే వన్యప్రాణుల గమ్యస్థానంగా అభివృద్ధి చెందింది. అక్టోబర్ 2025 ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు రిజర్వ్ దాదాపు 50 పులుల వీక్షణలను నమోదు చేసింది. ఇది మెరుగైన నివాస ఆరోగ్యం, రక్షణను ప్రతిబింబిస్తుంది. సందర్శకులు జంగిల్ సఫారీ యొక్క మూడు లీనమయ్యే సర్క్యూట్ల ద్వారా ఈ వన్యప్రాణుల సంపదను అన్వేషించవచ్చు. ఆరు రోజుల పాటు గణన నిర్వహిస్తామని డిఎఫ్ఓ రేవంత్ చంద్ర పేర్కొన్నారు. 16 కి.మీ. ఫర్హాబాద్ సఫారి (రూ.3,000/ >>2




## హరీష్‌కు సిట్ నోటీసులు

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

నేడు విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయ దుమారం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి మాజీ మంత్రి బిఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావుకు సిట్ అధికారులు సోమవారం నాడు నోటీసులు జారీ చేశారు. మంగళ వారం నాడు ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో గల సిట్ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని అందులో కోరారు. ఫో న్ ట్యాపింగ్ కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి నవీన్ రావును సిట్ అధికారులు పది రోజుల క్రితం విచారించడం తెలిసిందే. పది గంటల పాటు నవీన్ రావును విచారించిన సిట్ అధికారులు ఆయన ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా మరికొందరు బిఆర్ఎస్ ప్రముఖులను విచారించే వీలుందని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సోమవారం మాజీ మంత్రి హరీష్ రావుకు సిట్ నోటీసులు జారీ చేసింది. ఓ న్యూస్ ఛానల్ ఎండి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా హరీష్ రావుకు సిట్ నోటీసులు జారీ చేసిందని తెలిసింది. కాగా ఈ కేసులో ఇప్పటి వరకు నలుగురు మాజీ పోలీసు అధికారులను అరె స్టు చేయగా ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు సుప్రీం కోర్టు నుంచి మధ్యంతర రక్షణ పొంది విచారణకు హాజరయ్యా రు. ఇటీవలే ఆయన రెండు వారాల పాటు పోలీసు కస్టడీలో వున్నారు. ఆయన విచారణ సమయంలో కొన్ని విషయాలు వెలుగు >>2

బొగ్గు కుంభకోణం నుంచి దృష్టి మళ్లించడానికే హరీష్‌కు నోటీసులు: కెటిఆర్ 7

వార్త

ఒక వ్యక్తి పవిత్రమైన ఆలోచనలతో మాట్లాడినా, లేక పనిచేసినా, ఎప్పటికీ అతనిని విడువని నీడలాగా ఆనందం అతని వెన్నంటే ఉంటుంది.

-గౌతమబుద్ధుడు

# ఎత్తులు జిత్తులు!


అరునూరైనా, నూరు ఆరైనా ఎలాగైనా గ్రీన్‌ల్యాండ్‌ను హస్తగతం చేసుకునేందుకుఅమెరికా మహాసంకల్పం చెప్పుకుంది. గ్రీన్‌లాండ్ విషయంలో ఎవరు ఒప్పుకున్నా ఎవరు ఒప్పుకోకపోయినా తమ తడాఖా చూపించాలన్న ఉత్సాహంతోఅమెరికా అడుగులు వేస్తోంది. అమెరికా దేశ భద్రత కోసమే తాను గ్రీన్‌లాండ్‌ను సొంతం చేసుకోవాలని అనుకున్నట్లు పదే పదే శ్వేతసౌధాధినేత ట్రంప్ చెప్తూనే ఉన్నారు. అది తమ ఆధీనంలో లేకపోతే 'గోల్డెన్ డోమ్' సమస్యలో పడుతుందని ఆయన అభిప్రాయం. గ్రీన్‌లాండ్ విషయంలోతమకు వంతపాడకుంటే నాటో మిత్ర దేశాలపై 10శాతం సుంకం విధించడానికి కూడా ట్రంప్ వెనుకాడటం లేదు.డెన్మార్క్, నార్వే, స్వీడన్ ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్, నెదర్లాండ్, ఫిన్లాండ్ వంటి యూరోపియన్ దేశాలపై 10శాతం దిగుమతి సుంకం విధిస్తున్నట్లు ఆయనే స్వయంగా ప్రకటించారు. అయితే ఈ సుంకాలన్నీ ఫిబ్రవరి 1 నుంచి పెరుగుతాయని కాస్త సమయమిచ్చారు. అంతే ఆయా దేశాల వారు పునరాలోచించుకుంటారని ఆశకాబోలు.గ్రీన్‌లాండ్‌పై ఆయా దేశాలు దిగిరాకపోతే జూన్ 1నుంచి ఈ సుంకాలను 25 శాతానికి పెంచుతానని హెచ్చరిక జారీ చేశారు. సాధారణంగా ఆయన తన ఆలోచనలు, ఉద్దేశాలు, ప్రణాళికలను తన సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్' సోషల్‌లో ప్రకటించడం ఆయన అలవాటు. అకారణంగా తమపై టారిఫ్‌లను ప్రకటించడాన్ని యూరప్ దేశాలు ఖండిస్తున్నాయి. గ్రీన్‌ల్యాండ్ పూర్తిగా డెన్మార్క్ సామ్రాజ్యంలోనిదేనని, ఈ విషయంలో తమ వైఖరిలో మార్పు లేదని వారంతా స్పష్టం చేస్తున్నారు. వాటి భవిష్యత్‌ను డెన్మార్క్, గ్రీన్‌లాండ్ ప్రజలు మాత్రమే నిర్ణయించుకోవాలి. తప్ప అమెరికా కాదని వారు ముక్తకంఠంతో నిర్ణయించారు. గ్రీన్‌ల్యాండ్ దురాక్రమణ ప్రయత్నాలపై డెన్మార్క్ పాలకులతోపాటు, గ్రీన్‌ల్యాండ్ ప్రజలు కూడా నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.నాటో మిత్ర దేశాల సమష్టి భద్రత కోసం కృషి చేస్తున్న మిత్రపక్షాలపైనే టారిఫ్‌లు విధించడం సరికాదని యూరప్ దేశాల నేతలు ట్రంప్‌కు హితవు చెబుతున్నారు. పైగా ఆర్కిటిక్ ప్రాంత రక్షణ మొత్తం 'నాటో' కూటమికి అతికీలకమైన అంశం. అలాంటిది అంతర్గతంగా దూరాలు పెరిగిపోయే చర్యలనుతాము అంగీకరించేది లేదని ధ్వజమెత్తారు కూడా.యూరప్ మిత్ర దేశాలను బ్లాక్‌మెయిల్ చేయడం ట్రంప్‌కు సరైన పద్ధతి కాదని స్వీడన్ ప్రధాని క్రిస్టెర్సన్ అంటే ట్రంప్ బెదిరింపులకు తాము లొంగేదిలేదని ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ నిష్కర్షగా చెప్పారు. నార్వే, స్వీడన్, యుకెలతో కూడా వీరు చర్చిస్తున్నారు. అందరూ ఏకాభిప్రాయానికి వస్తే 'నాటో' కూటమి నుంచి అమెరికాకు ఉద్వాసన తప్పదు. లేదా తెగతెంపులు చేసుకునేందుకు అమెరికాయైనా ముందుకొస్తుంది. నాటో కూటమి బద్ధలవకుండా ఉంటేనే తమకు బలమని వారి నిర్ణయం. కాగా అమెరికా కలసి రాకుంటే విచ్ఛిన్నమే. అంతమాత్రాన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తనపట్టు వదలడం లేదు. మిత్రదేశాలమధ్యవిభేదాలతో రష్యా,చైనాలకే ప్రయోజనం కలుగుతుందనిఈయూ విదేశాంగ విధాన చీఫ్ కాజా కల్లాస్ హెచ్చరిస్తున్నారు. గ్రీన్‌ల్యాండ్ తన ఆధీనంలో లేకుంటే రష్యా, చైనాలు ప్రయోజనం పొందుతాయని ట్రంప్ యోచిస్తున్నారు.తమ మధ్యసఖ్యత గురించి అందరూ కలిసి ఆలోచించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అమెరికా మొండిగా వ్యవహరిస్తే నాటో కూటమిలోని యూరోపియన్ దేశాలతో సంబంధ బాంధవ్యాలు చెడతాయి.ఇప్పటికే డెన్మార్క్ నియంత్రణలో ఉన్న గ్రీన్‌ల్యాండ్ భద్రత నాటో ఉమ్మడిబాధ్యత అని పేర్కొంటూ జర్మనీ, స్వీడన్, ఫ్రాన్స్, నార్వే, ఫిన్లాండ్, నెదర్లాండ్స్,బ్రిటన్ సైనిక బలగాలు గ్రీన్‌ల్యాండ్‌కు రక్షణగా నిలబడ్డాయి. ఇదే సమయంలో అమెరికా దుందుడుకు చర్యలకు దిగితే ఒకే కూటమిలోని దేశాల మధ్య పొరపొచ్చాలు తప్పవు. చర్చల ద్వారా మిత్రుల మధ్య విభేదాలు సమసిపోయేలా కృషి చేసుకోవాల్సిన తరుణంలో హెచ్చరికలు చేసుకునే పరిస్థితి ఉండరాదు. కానీ పరిస్థితులు మరింత విషమిస్తున్న సంకేతాలు కనపడుతున్నాయి.ఇప్పటికే గ్రీన్‌ల్యాండ్ టారిఫ్‌లను ఎగతాళి చేస్తూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రత్యేక రాయబారి కిరిల్ డిమిత్రివ్ ట్రంప్,యూరప్ దేశాల మధ్య బెడిసికొడుతున్న సంబంధాలను ఎద్దేవా చేస్తూ పోస్టు పెట్టారు. ఈ ఎనిమిది దేశాలను ఏమాత్రం లెక్క చేయకుండా ట్రంప్ వారి మధ్య సయోధ్యకన్నా ఏకపక్షంగా యుద్ధ ప్రక్రియకుసాహసించడం ప్రపంచంలోని ఏ దేశమూ హర్షించడం లేదు. మరో అడుగు ముందుకేస్తూ యూరోపియన్ పార్లమెంటు అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేస్తూ తీర్మానించింది.గత యేడాది జులైలోనే ఈవాణిజ్య ఒప్పందం కుదిరింది. అమెరికాకు ఎగుమతి చేసే యూరోపియన్ వస్తువులపై 15శాతం సుంకాలువసూలుచేస్తుంది. అదే సమయంలో ఈయూ దేశాలకు అమెరికా నుండి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై ఎలాంటి సుంకాలూ విధించవు. త్వరలో యూరోపియన్ పార్లమెంటు ఆమోదించాల్సిన తరుణంలో ఈవాణిజ్య ఒప్పందాన్ని నిలిపివేసిందంటే అప్రకటిత యుద్ధం మొదలైనట్లే. అమెరికాతో డీల్‌ను ఆపేసిన ఐరోపా సమాఖ్య వెనువెంటనే దక్షిణ అమెరికాలోని మెర్కొనర్ కూటమి దేశాలతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంది. అమెరికా నుంచి అధిక టారిఫ్‌ల బెడదను ఎదుర్కొంటున్న సందర్భంలో చైనా నుంచి చౌక ఉత్పత్తుల వరద పర్యవసానాన్ని కూడా బేరీజు చేసుకొని ముందుకు సాగుతోంది. ఇదే కొనసాగితే అమెరికా ఒక అడుగు వెనక్కి వేయడం తప్పదేమో!

నౌకకు అండగా నిల్చే నీళ్లే ఒక్కోసారి నౌకను తలకిందులు కూడా చేయగలవు.



తిరుక్కురళ్

డబ్బు ఉన్నప్పుడు ఎడాపెడా ఖర్చు చేయడం, లేనప్పుడు ఇతరుల దగ్గర చేతులు చాచడం వల్ల మన వ్యక్తిత్వం దెబ్బతింటుంది.



మహాత్మాగాంధీ

# ప్రజావాక్కు



### అబద్ధాలమయం

సోషల్ మీడియాలో వచ్చేవన్నీ అబద్ధాలమయం అనిపిస్తోంది. లేదానిజమయితేఈవార్తలు ఏ వార్తాపత్రికలోనూ రాలేదెందుకు?ఓసోషల్ మీడియాలో గాంధీగారివల్ల మన దేశానికి స్వాతంత్ర్యం రాలేదట, సుభాష్ చంద్రబోస్ కారణంగానే వచ్చిందని భారత సీక్రెట్ ఏజెంటు అయిన అజిత్ దోవల్ అన్నట్లు వచ్చింది. మరొకటి చాలా కాలం క్రితమే వచ్చిందేమంటే అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాయలేదట. తన చేత తన కిష్టంకాని వన్నీ రాయించారని ఆయనే పార్లమెంటులో స్వయంగాచెప్పారట.దీన్ని తగులబెట్టడానికి కూడా సిద్ధమని అన్నారని ఎక్కడో చదివినట్టు గుర్తు. ఇంకా ముందుకెడితే అంబేద్కర్ సహాయకునిగా నియమించబడ్డ అంతర్జాతీయ కోర్టు జడ్జి గారయిన కె. నర్సింగరావు రాసిఅంబేద్కర్ చేతిలో పెట్టి మరణించారని మరొకరి వివరణ. చరిత్ర తెలిసిన వారు ఈ బహిరంగ రహస్యాలనువిచారించి ప్రజలకు వార్తా పత్రికల ద్వారానో మరో నమ్మదగిన మీడియా ద్వారానో తెలియచేయాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### పూర్వ వైభవం రావాలి

ఒకనాడుతెలుగునాటపాడిపంటలు వెల్లివిరిసేయి. గ్రామాలలో నిత్యంపాలు,నెయ్యి,తేనెలు పుష్కలంగా లభించేవి. నదులలో నీరు నిండుగా ప్రవహించేవి. ఎప్పుడూ సిరి సంపదలతో విలసిల్లుతూ లలిత కళలు నాట్యమాడేవి. శాతవాహన, ఇక్ష్వాక, కాకతీయ,విజయనగర సామ్రాజాల కాలంలో తెలుగుతేజం వెలుగొందిఅనంత కీర్తిని ఆర్జించింది. ఆనాటి సిరిసంపదలను తిరిగి తెలుగు రాష్ట్రాలు సాధించాలి. ప్రజా జీవితాన్ని సౌభాగ్యవంతం చేయాలి. అప్పటితెలుగభాషను, కళాప్రాభవాన్ని పునఃప్రతిష్టించాలి.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

### శాంతియుత మార్గం

అమెరికా సినేట్లో ఇటీవల ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి డాక్టర్ కేపాల్ యుద్ధాల నివారణకు ప్రజలందరూ శాంతియుతంగా బ్రతకడానికి జీసస్ క్రీస్తు ప్రబోధనలను గుర్తుచేస్తూ వాటిని ఉటంకిస్తూ శాంతి సందేశాన్ని అందించారు.ప్రపంచ దేశాల అధ్యక్షులు అందరూ శాంతి మార్గం లోనడవడానికి బాటలువేయాలని మార్గంసుగమం చేయాలనిప్రజాధనం దుర్వినియోగం ఆపాలని పిలుపునిచ్చారు.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### పొగాకుపై నిషేధం విధించాలి

పొగాకు వినియోగం కేవలం వ్యక్తిగత అలవాటు కాదు, అది కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను, ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్న తీవ్ర సామాజిక సంక్షోభం. క్యాన్సర్, గుండె, శ్వాసకోశ వ్యాధులకు ప్రధాన కారణమైన పొగాకు వల్ల ప్రతి ఏటా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. పొగాకు పరిశ్రమ ద్వారా వచ్చేప్రభుత్వ ఆదాయం కంటే, దానివల్ల కలిగే అనారోగ్యానికి చేసే వైద్య వ్యయం, మానవ వనరుల నష్టం చాలారెట్లుఅధికం.ముఖ్యంగా ఆకర్షణీయమైనప్రకటనల ద్వారా యువతను ఈ వ్యసనానికి బానిసలుగా మార్చడం భవిష్యత్తు తరాల మనుగడకే ముప్పుగా మారింది. ఈ నేపథ్యంలో, పొగాకు ఉత్పత్తులపై కేవలం హెచ్చరికలు సరిపోవని, సంపూర్ణ నిషేధం దిశగాఅడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు సంబంధించి నెలకు రూ.700 కోట్లు సరిపోవడం లేదు,రూ.1,500 కోట్లు చెల్లించాలి. ఉపాధ్యాయ అర్హతపరీక్ష (టెట్)నుంచి ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులకు మినహాయిం పునిచ్చేందుకు పార్లమెంటులో చట్టసవరణ కోసం రాష్ట్ర ప్రభుత్వంతీర్మానంచేసి కేంద్రప్రభుత్వానికి పంపాలి.జూన్ 13న విడుదల చేసిన డీఏ ఉత్తర్వులను అమలు చేయలి. ఆరోగ్యకార్డులు ఇవ్వకపోవడంవల్ల ఉద్యోగులు, పెన్షనర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటిని తక్షణమే ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయును టెట్ ఉత్తీర్ణత కావాలన్న నిబంధన నుంచి మినహాయించాలి.

-కె. సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా

### ప్రాజెక్టు పేరు మార్చాలి

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ప్రారంభించిన చెనకా కోరాట బ్యారేజ్ ఆదిలాబాద్ జిల్లాకు ప్రాణవాయువు లాంటిది. ఈ ప్రాజెక్ట్ సాకారంలో గత ప్రభుత్వం పాత్ర చాలా ఎక్కువ. జల జగడాలు ముసురుకుంటున్న ఈ తరుణంలో చర్చల ద్వారా ప్రాజెక్ట్‌ను ఎలాసాకారంచేయొచ్చో గతముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ,అప్పటి భారీ నీటిపారుదల మంత్రి హరీష్ రావు గారు చేసి చూపెట్టారు. ఇలా చేయడం వల్ల దాదాపు 68 వేల ఎకరాలకు సాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమం అమలు లోకి వచ్చినట్టు అయింది.

- భారత అవినాష్, జనగామ

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ల పాత్ర

**మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారు రాష్ట్ర రాజకీయాల్లో ఒక కీలక మైలురాయిగా నిలిచింది.ఇది సామాజిక న్యాయం,మహిళా సాధికారత, పట్టణ పాలనలో సమగ్రత అనే మూడు మూలస్తంభాలపై ఆధారపడి ముందుకు సాగుతున్న ప్రక్రియగా చూడాలి. ఈ ఎన్నికల ఫలితాలు కేవలం మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పాలనకే పరిమితం కాకుండా,రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలపై కూడా ప్రభావం చూపే సూచనలు ఉన్నాయి. పట్టణ ఓటర్లు ఇచ్చేతీర్పు రాష్ట్రరాజకీయ దిశను ఎంతవరకు మార్చగలదన్నది త్వరలో తేలనుంది. ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థలే పునాది అన్న భావనను మరోసారి గుర్తుచేస్తూ, ఈ మున్సిపల్ ఎన్నికలుఒక కీలక అధ్యాయంగా చరిత్రలో నమోదు కానున్నాయి.**



రామ కిష్టయ్య సంగన భట్ల

పట్టణ రాజకీయాల్లో కీలక మలుపుగా నిలిచే మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మరో నిర్ణాయక దశను దాటింది. ఓటరు జాబితా తుదిరూపు దాల్చిన తర్వాత తాజాగా మున్సిపల్ శాఖ రిజర్వేషన్లను పూర్తిగా ఖరారు చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థలు ఎన్నికల వాతావరణంలోకి ప్రవేశించాయి. రాష్ట్రంలో ఉన్న 131 పట్టణ స్థానిక సంస్థలు 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలు అన్నింటికీ మేయర్, చైర్పర్సన్, కార్పొరేటర్, కౌన్సిలర్ స్థాయిల్లో రిజర్వేషన్లు ఖరారయ్యాయి. ఈ నిర్ణయాలు కేవలం ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పరిపాలనా ప్రక్రియగానే కాకుండా, రాబోయే రాజకీయ సమీకరణలకు దిశానిర్దేశం చేసే అంశంగా మారాయి. ముఖ్యంగా బీసీలకు 31శాతం రిజర్వేషన్ అమలు, మహిళలకు పెద్ద ఎత్తున చైర్పర్సన్, మేయర్ స్థానాల కేటాయింపు, డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా సంఖ్యల నిర్ణయం ఈ మూడు అంశాలు ఈ ఎన్నికలను అత్యంత ప్రాధాన్యత కలిగినవిగా మార్చాయి. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో గత అనుభవాలను పరిశీలిస్తే, రిజర్వేషన్ల అంశమే అత్యంత వివాదాస్పదంగా మారిన సందర్భాలు అనేకం. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై న్యాయస్థానాల జోక్యం కారణంగా గతంలో ఎన్నికలు వాయిదా పడిన పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి ప్రభుత్వం ప్రత్యేకంగా డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసి, జనాభా గణాంకాలు, సామాజిక-ఆర్థిక పరిస్థితులు, పట్టణ ప్రాంతాల్లో వర్గాల ప్రాతినిధ్యం వంటి అంశాలను శాస్త్రీయంగా అధ్యయనం చేయించింది. ఆ నివేదిక ఆధారంగా బీసీలకు 31 శాతం రిజర్వేషన్ ఖరారు చేయడం ద్వారా ప్రభుత్వం ఒకవైపు సామాజిక న్యాయాన్ని ప్రతిపాదిస్తూనే, మరోవైపు న్యాయపరమైన అడ్డంకులకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నట్టు స్పష్టమవుతోంది. పట్టణ ప్రాంతాల్లో బీసీల జనాభా గణనీయంగా ఉన్నప్పటికీ, రాజకీయ ప్రాతినిధ్యం తక్కువగా ఉందన్న విమర్శలు చాలా కాలంగా ఉన్నాయి. ఈ నిర్ణయం ఆ అసమతుల్యతను సరిచేసే దిశగా కీలక అడుగుగా భావించబడుతోంది. మహిళలకు ఇచ్చిన ప్రాధాన్యత కూడా ఈ ఎన్నికల ప్రత్యేకతగా నిలుస్తోంది. మొత్తం మున్సిపాలిటీల్లో 60 చైర్పర్సన్ స్థానాలు, కార్పొరేషన్లలో 5 మేయర్ స్థానాలు మహిళలకు కేటాయించబడటం పట్టణపాలనలోమహిళా నాయకత్వాన్ని బలోపేతం చేసే ప్రయత్నంగా చూడాలి. ఇప్పటికే గ్రామీణ స్థాయిలో పంచాయతీ రాజ్ వ్యవస్థలో మహిళా రిజర్వేషన్లు విస్తృత ప్రభావం చూపిన నేపథ్యం ఉంది.అదే తరహాలో పట్టణ ప్రాంతాల్లోనూ మహిళా ప్రాతినిధ్యం పెరగడం వల్ల పాలనలో కొత్త దృక్పథం, ప్రజా సంబంధాలపై ఎక్కువ శ్రద్ధ, సామాజిక సమస్యల పట్ల సున్నితత్వం పెరుగుతుందన్న అంచనాలు ఉన్నాయి. అయితే, మరోవైపు కుటుంబ రాజకీయాలు, ప్రత్యక్షంగాకాకుండా పరోక్షంగా అధికారాన్ని వినియోగించే పరిస్థితులు కొనసాగుతాయన్న విమర్శలూ వినిపిస్తున్నాయి. అయినప్పటికీ, దీర్ఘకాలికంగా చూస్తే మహిళల రాజకీయ భాగస్వామ్యం పెరగడం ప్రజాస్వామ్యానికి మేలుచేస్తుందన్న వాదనకు ఈ నిర్ణయాలు బలాన్ని చేకూరుస్తున్నాయి. జీహెచ్ఎంసీ సహా అన్నికార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు ఫైనల్ కావడం వల్ల ఇప్పుడు రాజకీయ దృష్టి పూర్తిగా అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపైకి మళ్లింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడూ రాష్ట్ర రాజకీయాలకు దిక్సూచిగా భావించ బడతాయి. హైదరాబాద్ నగరం రాష్ట్ర ఆర్థిక, రాజకీయ, సామాజిక కేంద్రంగా ఉండటం వల్ల ఇక్కడి ఫలితాలు మిగతా ప్రాంతాలపై ప్రభా




వం చూపుతాయి. గత ఎన్నికల్లో జీహెచ్ఎంసీ ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. ఈసారి కూడా అదే స్థాయిలో ఆసక్తి నెలకొంది. గ్రేటర్ వరంగల్, ఖమ్మం, సిద్ధిపేట వంటి కార్పొరేషన్లలోనూ పట్టణ మధ్య తరగతి, ఉద్యోగ వర్గాలు, యువత ఓటింగ్ తీరు కీలకంగా మారనుంది. ప్రభుత్వం ఆరు గెజిట్ నోటిఫికేషన్లు విడుదల చేసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడం ద్వారా ఎన్నికల నిర్వహణపై తన సంకల్పాన్ని స్పష్టంగా చాటింది. వార్డుల వారీగా రిజర్వేషన్ల వివరాలు కలెక్టర్లకు, మున్సిపల్ అధికారులకు పంపించడంతో క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు వేగవంతమయ్యాయి. కేబినెట్ భేటీ అనంతరం ఎవరికీ ఏ స్థానం అన్న స్పష్టత రావడంతో ఆశావహుల్లో కదలిక మొదలైంది. ఒకే పార్టీ టికెట్ కోసం పలువురు పోటీ పడుతున్న పరిస్థితి అనేక చోట్ల కనిపిస్తోంది. ముఖ్యంగా బీసీ, మహిళా రిజర్వేషన్ వచ్చిన స్థానాల్లో పోటీ తీవ్రంగా మారే సూచనలు ఉన్నాయి. ఇది పార్టీలకు అంతర్గత అసంతృప్తులను ఎదుర్కొనే పరిస్థితిని కూడా తెచ్చిపెట్టవచ్చు. ప్రభుత్వ వ్యూహాన్ని గమనిస్తే, ఈ ఎన్నికలను ఒక రకంగా ప్రజాభిప్రాయ సేకరణగా మలచుకోవాలన్న ఆలోచన స్పష్టంగా కనిపిస్తోంది. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను ప్రధానంగా ప్రచారంలోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. బీసీ రిజర్వేషన్ ద్వారా సామాజిక న్యాయాన్ని, మహిళా రిజర్వేషన్ల ద్వారా ప్రగతిశీల పాలనను ప్రతిబింబించేలా ప్రభుత్వం తన వాదనను నిర్మిస్తోంది. పట్టణ ప్రాంతాల్లో అమలు చేసిన అభివృద్ధి పనులు, రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాలు ఓటర్లను ఎంతవరకు ఆకర్షిస్తాయన్నది ఫలితాల్లో తేలనుంది. మరోవైపు ప్రతిపక్షాలు ఈఎన్నికలను ప్రభుత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేసే అవకాశంగా చూస్తున్నాయి. పట్టణాల్లో పెరిగిన జీవన వ్యయం, ఇంధన ధరలు, ఆస్తి పన్నులు, ట్రాఫిక్ సమస్యలు, నిరుద్యోగం వంటి అంశాలను ప్రతిపక్షాలు ప్రధాన అంశాలను ప్రధాన అస్త్రాలుగా చేసుకోవాలని భావిస్తున్నాయి. రిజర్వేషన్ల ప్రక్రియలో కొన్ని చోట్ల అసమతుల్యత ఉందన్న ఆరోపణలు, వార్డు పునర్విభజనలో రాజకీయ లాభనష్టాల కోణంఉందన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి ఓటర్లు అభివృద్ధి, పారదర్శకత, స్థానిక సమస్యల పరిష్కారాన్ని ప్రాధాన్యంగా చూస్తారని ప్రతిపక్షాలు అంచనా వేస్తున్నాయి.గణాంకాల పరంగా చూస్తే, 121 మున్సిపాలిటీల్లో బీసీలకు 31 శాతం రిజర్వేషన్ అమలవడం వల్ల వేలాది మంది కొత్త నాయకులు రాజకీయరంగ ప్రవేశం చేసే అవకాశం ఏర్పడింది. ఎస్సీ, ఎస్టీ, మహిళా రిజర్వేషన్లతో కలిపి మొత్తం పట్టణ స్థానిక సంస్థల పాలనలో విస్తృత సామాజిక ప్రాతినిధ్యం కనిపించనుంది. ఇది స్థానిక సమస్యల పరిష్కారంలో విభిన్న వర్గాల స్వరాలు వినిపించే అవకాశాన్ని పెంచుతుంది.అయితే,అదే సమయంలో అనుభవం లేని నాయకత్వం వల్ల పరిపాలనా సామర్థ్యం తగ్గుతుందన్న ఆందోళనలూ వ్యక్తమవుతున్నాయి.దీనికి సమాధానం ఎన్నికలఅనంతరం పాలనలోనే తేలనుంది. వచ్చే నెల రెండో వారంలోపే ఎన్నికలు పూర్తి చేయాలన్న లక్ష్యంతో షెడ్యూల్ ఖరారు కావడంతో ప్రచారం మరింత ఉధృతం కానుంది. తక్కువ సమయంలో ఓటర్లను చేరుకోవడానికి పార్టీలన్నీ సామాజిక మాధ్యమాలు,డిజిటల్ ప్రచారం,వార్డుస్థాయి సమావేశాలపై ఎక్కువగా ఆధారపడనున్నాయి.యువత ఓటింగ్ శాతంపెరిగే అవకాశముండటంతో వారి సమస్యలు,ఆశలు కూడాప్రచారంలో ప్రధాన అంశాలుగా మారతాయి. పట్టణ ఓటర్లు కేవలం పార్టీ అనుబంధంతో కాకుండా, అభ్యర్థి వ్యక్తిత్వం, స్థానిక సమస్యలపై అవగాహన,అందుబాటులో ఉండే స్వభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకునే పరిస్థితి పెరుగుతోంది. మొత్తంగా మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారు రాష్ట్ర రాజకీయాల్లో ఒక కీలక మైలురాయిగా నిలిచింది.ఇది సామాజిక న్యాయం,మహిళా సాధికారత, పట్టణ పాలనలో సమగ్రత అనే మూడు మూలస్తంభాలపై ఆధారపడి ముందుకు సాగుతున్న ప్రక్రియగాచూడాలి.ఈ ఎన్నికల ఫలితాలు కేవలం మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పాలనకే పరిమితం కాకుండా,రాబోయే అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికలపై కూడాప్రభావం చూపే సూచనలు ఉన్నాయి. పట్టణ ఓటర్లు ఇచ్చేతీర్పు రాష్ట్రరాజకీయ దిశను ఎంతవరకు మార్చగలదన్నది త్వరలో తేలనుంది. ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థలే పునాది అన్న భావనను మరోసారి గుర్తుచేస్తూ,ఈమున్సిపల్ ఎన్నికలుఒక కీలక అధ్యాయంగా చరిత్రలో నమోదు కానున్నాయి. ●

# కొత్త సంవత్సరంలో కొన్ని సవాళ్లు,ఆకాంక్షలు

వి.వి.కే.సురేష్

అంతర్జాతీయంగాను, జాతీయంగాను గత ఏడాది ఎన్నో అనుభవాలను, ప్రశ్నలను ప్రజలకు మిగిల్చింది. పలు పాఠాలను కూడా నేర్పింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన అనాలోచితమైన భారీ సుంకాల విధింపుతోభారత్‌తో సహా వివిధదేశాల వాణిజ్య ప్రయోజనాలు దెబ్బతిన్నాయి. ప్రపంచంలోని పలు దేశాలను రాజకీయంగా, ఆర్థికంగా బెదిరిస్తూ, అనేక దేశాలకు ఆయుధాలను ఒక ప్రక్క అమ్ముతూ, మరో వైపు శాంతి వచనాలను ట్రంప్ వల్లె వేయడం హాస్యాస్పదంగా మారింది.మన దేశ పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తే మన ప్రజాస్వామ్య వ్యవస్థ, విశిష్టమైన రాజ్యాంగ సూత్రాలు ప్రమాదంలో పడ్డాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.లౌకికవాదం, సమాఖ్య వ్యవస్థ, సామాజిక న్యాయం, ఆర్థిక సుస్థిరత, రాజకీయ విలువలు వంటి పలు అంశాల్లో మన సమాజం పెను సవాళ్లను ఎదుర్కొంటోంది. న్యాయవ్యవస్థ, ఎన్నికల కమీషన్ వంటి రాజ్యాంగ వ్యవస్థల విశ్వసనీయతపై ప్రజల్లో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. జిడిపి వృద్ధిరేటులో ప్రపంచంలో నాల్గవ స్థానానికి చేరుకున్నామని మన ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. దీన్ని సానుకూల అంశంగానే పరిగణిద్దాం. అయితే అదే సమయంలో దేశ ప్రజల కొనుగోలుశక్తి, వారి సగటు ఆదాయం వంటిఅంశాల్లో ప్రపంచంలో మనంఎంతో దూరంలో ఉన్నాం. దేశంలో 10శాతం మంది సంపన్నుల వద్దమొత్తం సంపదలో 65శాతం ప్రోగుపడిందని ఇటీవలి నివేదికలు స్పష్టం చేశాయి.దేశ సంపద ఒక ప్రక్కన పెరుగుతుండగా, మరో ప్రక్కన కోట్ల మంది సామాన్యుల ఆదాయాల్లో మాత్రం వృద్ధి లేక ఆర్థిక అంతరాలు అత్యధికంగా ఉన్న దేశంగా భారత్ నిలిచింది. దేశ ప్రజల మౌలిక సమ స్యలకు సరైన పరిష్కారాలు నేటికీ లభించలేదు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యంగా ముమ్మర ప్రచారం జరు గుతోంది. అందుకు తగిన నిర్దిష్ట ప్రణాళిక ఏదీ తయారు కాలేదు. దేశంలో ఉపాధి కొరత తీవ్ర స్థాయికి చేరుకుంది. యువతకు ఉద్యోగాలు లేవు. మహాత్మాగాంధీ పేరుతో తీసుకు వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఇప్పుడు ఒక ప్రభుత్వ పథకంగా మార్చేశారు. ఈ చర్య గ్రామీణ పేదరికంపై దాడి చేయడమే. పైగా ఈ పథకం అమలుకయ్యే మొత్తం ఖర్చులో ఇప్పుడున్న 10శాతం నుండి 40 శాతం వరకు రాష్ట్రాలు భరించాలి.సాఫ్ట్‌వేర్ రంగంలో కూడా ఉద్యోగాలు పోతున్నాయి. మన దేశ కరెన్సీ రూపాయి విలువ చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి పతనమైంది. నిత్యావసర సరుకుల ధరలు అధికంగాఉన్నాయి.ఒక ప్రక్క తీవ్ర స్థాయిలో ఆర్థిక అసమానతలు నెలకొనగా, మరోపక్క అదానీ, అంబానీ వంటి బడాకార్పొరేట్ల ఆస్తులు భారీగాపెరిగిపోయాయి. విద్యా, వైద్యం రంగాల్లో దిగజారిన ప్రమాణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. కార్మికుల హక్కులకు ప్రాణం పోసిన 29కార్మిక చట్టాలను ఏకపక్షంగా రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలు కోసం నోటిఫికేషన్ తెచ్చారు. మహిళా కార్మికులు రాత్రి వేళల్లో పని చేసేలా చట్టాలను మార్చారు.అనేక ప్రాంతాల్లో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. ఉన్నావో నిందితుడు కుల్దీప్ సెంగార్ కు విధించిన యావజ్జీవ శిక్షను సస్పెండ్ చేసి ఢిల్లీ హైకోర్టు అతనికి బెయిల్ మంజూరు చేయడం దేశాన్ని నివ్వెరపాటుకు గురి చేసింది.సమాజంలో మహిళల అభ్యున్నతికి,వారి రక్షణకు ఇలా ఎన్నోసమస్యలు, సవాళ్లు ఎదురవుతూనే ఉన్నాయి. దేశ ఆర్థిక స్వావలంబనలో భాగంగా ఏర్పడ్డపలు ప్రభుత్వ రంగ సంస్థలను ఇప్పటికే నిర్వీర్యం చేశారు. బహుళజాతి కంపెనీలు, దేశీయ కార్పొరేట్లప్రయోజనాల కోసంవారి ముందు మన ప్రభుత్వాలు అడ్డగోలుగా మోకారిల్లడం చూస్తున్నాం. ప్రైవేట్ విమానయాన సంస్థ ఇండిగో అసమర్థత, నిస్సహాయత వేలాది మంది ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాయి. ప్రభుత్వపెద్దలు ఒక ప్రక్క స్వదేశీ పల్లవి పాడుతుండగా, మరో ప్రక్క బీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతిస్తూ బీమాచట్టాలలో తలపెట్టిన మార్పులను పార్లమెంటు ఆమోదించడం చూస్తే, ప్రజల్ని తీవ్ర గందరగోళంలోకి నెట్టితాముఅనుకున్న విధానాలను ఖచ్చితంగా అమలు చేయాలనే ప్రభుత్వవ్యూహం ఉన్నట్లు స్పష్టమవుతోంది. దేశంలో అనేక ప్రాంతాల్లో నెలకొన్న పర్యావరణ విధ్వంసం ఆందోళన కలిగిస్తోంది. ఫలితంగా జీవ సమతుల్యత, ప్రజారోగ్యం, మానవ మనుగడకు ప్రమాదాలుఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల మౌలిక సమస్యలపై విశ్లేషణాత్మక చర్చలు జరిగాలి. వాటికి పరిష్కారాలు వెతకాలి.ఇటువంటివి జరగాల్సిన కాలంలో మత ప్రాతిపదికన సమాజాన్ని విడగొట్టాలనే ఆలోచనలు, విషపూరిత ప్రచారం మరింత ఉధృతమవుతున్నాయి.దేశచరిత్రపై ఎటువంటి అవగాహన లేకుండా, వందేమాతరం గీతంపై పార్లమెంటులో జరిగిన అనవసరచర్చలు,అవాస్తవ ప్రసంగాలు దీనికి ఒక తార్కాణం. ●

# సరిహద్దుల గందరగోళంలో ప్రజాస్వామ్యం!

తిప్పర్తి శ్రీనివాస్

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు సేవల చేరువ, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలతో జిల్లాల పునర్విభజన చేపట్టింది.అప్పట్లో పెద్ద జిల్లాల వల్ల ఏర్పడిన దూరాలు, ఆలస్యాలు, అధికార వ్యవస్థలో గందరగోళం తగ్గాలనే ఉద్దేశంతో కొత్త జిల్లాలు ఏర్పడ్డాయి. అయితే కాలక్రమంలో ఈ పునర్విభజన పూర్తిగా సమతుల్యంగా జరిగిందా? ప్రజల అవసరాలను పూర్తిగా తీరుస్తుందా? అనే ప్రశ్నలు మళ్లీ ముందుకు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన మళ్లీ అవసరమా? అవసరమైతే ఎందుకు అవసరం? అలాగే ప్రస్తుతం కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు రెండు లేదా మూడు జిల్లాల్లో విస్తరించి ఉండడం వల్ల ఏర్పడుతున్న సమస్యలు ఏమిటి? పునర్విభజన శాస్త్రీయంగా ఎలా జరగాలి? అనే అంశాలు సమగ్రంగా చర్చకు అర్హమైనవే. మొదటగా, జిల్లాల పునర్విభజన అవసరమా అనే ప్రశ్నను పరిశీలిస్తే, పరిపాలన ఒక స్థిరమైన ప్రక్రియ కాదు, అది కాలానుగుణంగా మారాల్సిన వ్యవస్థ. జనాభా పెరుగుతుంది, వలసలు మారుతాయి, ఆర్థిక కార్యకలాపాలు కొత్త ప్రాంతాల్లో కేంద్రీకృతమవుతాయి. ఒకప్పుడు సరైనదిగా కనిపించిన పరిపాలనా నిర్మాణం కొన్నేళ్లకు అసమర్థంగా మారే అవకాశముంది. తెలంగాణలో కొన్నిజిల్లాలు విస్తీర్ణంలో చాలా పెద్దగాఉండగా, కొన్ని జిల్లాలు విస్తీర్ణం, జనాభా పరంగా చాలా చిన్నవిగా ఉన్నాయి. ఈ అసమతుల్యత వల్ల వనరుల పంపిణీ, అధికార యంత్రాంగ భారం, ప్రజలకు సేవల అందుబాటులో తేడాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అందువల్ల జిల్లాల పునర్విభజనను ఒక రాజకీయ అంశంగా కాకుండా, పరిపాలనా సంస్కరణగా చూడాల్సిన అవసరం ఉంది. రెండవ ముఖ్యమైన సమస్య అసెంబ్లీ నియోజకవర్గాల విస్తరణ. ప్రస్తుతం తెలంగాణలో కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు రెండు లేదా మూడు జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో తీవ్రమైన పరిపాలనా గందరగోళానికి దారి తీస్తోంది. ఒక నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనుల విషయంలో ఎమ్మెల్యే ఎవరిని సంప్రదించాలి? ఏ జిల్లా కలెక్టర్ బాధ్యత వహించాలి? ఏ జిల్లా శాఖాధికారులు స్పందించాలి?అనే ప్రశ్నలకు స్పష్టత లేకుండాపోతోంది. ఒకే నియోజకవర్గానికి సంబంధించిన ప్రజలు



వేర్వేరు జిల్లాల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం ప్రజలకు అనవసరమైన కష్టం. ఇది ప్రజల నమ్మకాన్ని పరిపాలనపై తగ్గించే ప్రమాదం కూడా ఉంది. అదేవిధంగా, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి నిధుల కేటాయింపు మౌలిక వసతుల ప్రణాళిక వంటి అంశాల్లో కూడా ఈ అసమంజసతలు అడ్డంకిగా మారుతున్నాయి. ఒక నియోజకవర్గం మొత్తం ఒకే జిల్లాలో ఉంటే, అవసరాల అంచనా, అమలు వేగం, పర్యవేక్షణ సులభంగా ఉంటుంది. కానీ రెండు లేదా మూడు జిల్లాల్లో విస్తరించిన నియోజకవర్గాల విషయంలో సమన్వయ లోపం వల్ల పనులు ఆలస్యం కావడం, బాధ్యతారాహిత్యం పెరగడం సహజం.ఈ పరిస్థితుల్లో జిల్లాల పునర్విభజన అవసరమైతే, అది ఖచ్చితంగా శాస్త్రీయంగా జరగాలి. శాస్త్రీయ పునర్విభజన అంటే కేవలం భౌగోళిక సరిహద్దులను గీసేయడం కాదు. జనాభా,విస్తీర్ణం, రవాణా సౌకర్యాలు, ఆర్థిక కార్యకలాపాలు, సాంస్కృతిక అనుబంధాలు, ప్రజల జీవన విధానం వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. ప్రతి జిల్లా పరిపాలనా పరంగా నిర్వహించదగిన పరిమాణంలో ఉండాలి. జిల్లా కేంద్రానికి చేరుకునేందుకు ప్రజలు ఎక్కువ సమయం,ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండకూడదు. అలాగే అసెంబ్లీ నియోజక వర్గాలు సాధ్యమైనంతవరకు ఒకే జిల్లాలో పరిమితం కావాలి. ఇది ప్రజాప్రతినిధులకు కూడా బాధ్యతను స్పష్టంగా చేస్తుంది. ఎమ్మెల్యే తన నియోజకవర్గ అభివృద్ధికి ఒకే జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకోవడం ద్వారా వేగంగా ఫలితాలు సాధించగలడు. జిల్లా అధికారులకుకూడా ఎవరి పరిధి ఏమిటన్న స్పష్టత ఉండటం వల్ల పనితీరు మెరుగుపడుతుంది. పునర్విభజన ప్రక్రియలో ప్రజల అభిప్రాయాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. కేవలం పైస్థాయి నిర్ణయాలతో కాకుండా, గ్రామస్థాయి నుంచి పట్టణస్థాయి వరకు సంప్రదింపులు జరపాలి. స్థానిక అవసరాలు, భావోద్వేగాలు, చారిత్రక అనుబంధాలను విస్మరించకూడదు. ఎందుకంటే పరిపాలనా సరిహద్దులు కేవలం మ్యాప్‌పై గీతలు మాత్రమే కాదు అవి ప్రజల జీవన విధానాన్ని ప్రభావితం చేసే అంశాలు. చివరగా, తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన అనేది రాజకీయ లాభనష్టాల కోణంలో కాకుండా, దీర్ఘకాలిక పరిపాలనా సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకొని జరగాలి. అసమతుల్య జిల్లాలు, విభజిత నియోజకవర్గాలు కొనసాగితే ప్రజలకు ఇబ్బందులు పెరుగుతాయి. పరిపాలనపై విశ్వాసం దెబ్బతింటుంది. శాస్త్రీయంగా, ప్రజాకేంద్రీకృతంగా, పారదర్శకంగా జరిగే పునర్విభజన మాత్రమే తెలంగాణకు నిజమైన ప్రయోజనం చేకూరుస్తుంది. ఇది రాష్ట్ర అభివృద్ధికి మరో కీలకమైన అడుగుగా నిలవగలదు. ●

## తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2025

# నిర్వహణకు ప్రభుత్వం సన్నద్ధం

### అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి:

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి 19:** తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2025 నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (దితీసీది) ద్వారా సర్టిఫికేషన్ పొందిన చిత్రాలకు ఈ అవార్డులు ప్రదానం చేయనున్నట్లు రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటివరకు ఉన్న అవార్డు విభాగాలకు తోడు ఈసారి కొత్త విభాగాలను కూడా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

సామాజిక స్పృహను ప్రతిబింబించే చిత్రాలకు ఉత్తమ సామాజిక సందేశ చిత్రం అవార్డు, ప్రత్యేక విభాగంలో డా. సి.నారాయణరెడ్డి అవార్డులను అందజేయనున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సినిమా రంగానికి పెద్దపేట వేస్తున్నామని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అర్హులైన నిర్మాతలు మరియు ఇతర దరఖాస్తుదారులు అవార్డులకు సంబంధించిన దరఖాస్తు పత్రాలు, మార్గదర్శకాలను జనవరి 31, 2026 వరకు పొందవచ్చుని, ఎంట్రీల సమర్పణకు ఫిబ్రవరి 3, 2026 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. నిర్దేశిత మార్గ దర్శకాలను పాటిస్తూ నిర్ణీత గడువులోపే దరఖాస్తులను సమర్పించాలని అర్హులైన నిర్మాతలను ప్రభుత్వం తరుపున మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కోరారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

బహిరంగ ఇ-టెండర్ ప్రకటన నం. DRM/Works/SC/01-12/2026/OT
తేది: 13.01.2026

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు 13.02.2026న 14.00 గం. వరకు క్రింది పనులకు ఇ-టెండర్ కోరుతున్నారు.

1. ఇ-టెండర్ నం.: 01_CO_SC_26_OT, పని పేరు: ELS/LGD వద్ద ప్రస్తుతం ఉన్న సౌకర్యాల స్థాయి పెంపుదల. సుమారు టెండర్ విలువ: (రూ)లో 3,09,69,156/-, బయానా: రూ.3,04,900/-, నెలల్లో పని పూర్తి చేయు కాలం: 09, నెలల్లో నిర్వహణ కాలం: 36.

2. ఇ-టెండర్ నం.: 02_CR_SC_26_OT, పని పేరు: WD-SC-KZJ సెక్షన్: DEN/Central/SC సెక్షన్ క్రింద రెండు సంవత్సరాలకు BN-SC-HS-JHYB,HYB-BMT-BTNR స్టేషన్లు ర్యాగ్ పికింగ్. సుమారు టెండర్ విలువ: (రూ)లో 1,02,33,535/-, బయానా: రూ.2,01,200/-, నెలల్లో పని పూర్తి చేయు కాలం: 24, నెలల్లో నిర్వహణ కాలం: నిల్.

3. ఇ-టెండర్ నం.: 03_CR_SC_26_OT, పని పేరు: WD-SC-KZJ సెక్షన్: హైదరాబాద్ హైదరాబాద్ వద్ద రోడ్ నం.5 మరియు 6 CSR పెంపుదల, నం.41 పాయింట్ యొక్క స్లూయింగ్. సుమారు టెండర్ విలువ: (రూ)లో 57,19,110/-, బయానా: రూ.1,14,400/-, నెలల్లో పని పూర్తి చేయు కాలం: 06, నెలల్లో నిర్వహణ కాలం: 06.

4. ఇ-టెండర్ నం.: 04_CR_SC_26_OT, పని పేరు: SC-KZJ సెక్షన్: DEN/Central/SC సెక్షన్ అధీనంలో ADEN/N/KZJ సెక్షన్ క్రింద KZJ స్టేషన్ యార్డ్ వద్ద వర్షాకాలం రిజర్వ్‌ల అత్యవసర సరఫరా. సుమారు టెండర్ విలువ: (రూ)లో 56,68,932/-, బయానా: రూ.1,13,400/-, నెలల్లో పని పూర్తి చేయు కాలం: 12, నెలల్లో నిర్వహణ కాలం: నిల్.

5. ఇ-టెండర్ నం.: 05_CR_SC_26_OT, పని పేరు: SW 1) SC-KZJ సెక్షన్: SSE/P.Way/GT సెక్షన్ క్రింద వివిధ యార్డ్‌ల వద్ద భద్రతా సంబంధిత యార్డ్ అభివృద్ధిలు మరియు స్థాయి పెంపుదల పనులకు ప్రతిపాదనలు SW 2) SC-KZJ సెక్షన్: SSE/P.Way/Aler సెక్షన్ క్రింద వివిధ యార్డ్‌ల వద్ద భద్రతా సంబంధిత యార్డ్ అభివృద్ధిలు మరియు స్థాయి పెంపుదల ప్రతిపాదన. సుమారు టెండర్ విలువ: (రూ)లో 1,27,88,484/-, బయానా: రూ.2,14,000/-, నెలల్లో పని పూర్తి చేయు కాలం: 12, నెలల్లో నిర్వహణ కాలం: 45 (రోజులు).

6. ఇ-టెండర్ నం.: 06_CR_SC_26_OT, పని పేరు: SNF-MLY సెక్షన్: SNF-AMQ సెక్షన్‌ల మధ్య కిమీ 12/7-8 వద్ద Br. No. 11 Exg.1x12.20m GB at Km. 4/9-5/1, Br. No.31 Exg. 1x12.20m GB at Km. 11/12-13 and Br. No. 35 Exg. 1x12.20m GB కొరకు PSC స్లాబ్స్‌తో స్టీల్ గర్డర్‌ల యొక్క రిప్లేస్‌మెంట్ ప్రతిపాదన. సుమారు టెండర్ విలువ: (రూ)లో 2,77,89,813/-, బయానా: రూ.2,89,000/-, నెలల్లో పని పూర్తి చేయు కాలం: 09, నెలల్లో నిర్వహణ కాలం: 48.

7. ఇ-టెండర్ నం.: 07_N_SC_26_OT, పని పేరు: Sr.DEN/North/SC పరిధి క్రింద ఫేజ్-I యొక్క పూర్తి కొరకు (PDPL, RDM & MCI) ABSS స్టేషన్‌ల వద్ద అదనపు పనులు. సుమారు టెండర్ విలువ: (రూ)లో 6,34,11,721/-, బయానా: రూ.4,67,100/-, నెలల్లో పని పూర్తి చేయు కాలం: 09, నెలల్లో నిర్వహణ కాలం: 36.

8. ఇ-టెండర్ నం.: 08_S_SC_26_OT, పని పేరు: KZJ-KI & DKJ-MUGR సెక్షన్: SSE/P.Way/DKJ, KRA & BDCR - ADEN/DKJ సబ్ డివిజన్ క్రింద వివిధ యార్డ్‌ల వద్ద భద్రతా సంబంధిత యార్డ్ అభివృద్ధిలు మరియు స్థాయి పెంపుదల పనుల ప్రతిపాదన. సుమారు టెండర్ విలువ: (రూ)లో 5,39,24,286/-, బయానా: రూ.4,19,700/-, నెలల్లో పని పూర్తి చేయు కాలం: 12, నెలల్లో నిర్వహణ కాలం: 45 (రోజులు).

9. ఇ-టెండర్ నం.: 09_S_SC_26_OT, పని పేరు: KZJ-KI సెక్షన్: SSE/P.Way/WL & MABD - ADEN/S/KZJ సబ్ డివిజన్ క్రింద వివిధ యార్డ్‌ల వద్ద భద్రతా సంబంధిత యార్డ్ అభివృద్ధిలు మరియు స్థాయి పెంపుదల పనుల ప్రతిపాదన. సుమారు టెండర్ విలువ: (రూ)లో 5,39,24,286, బయానా: రూ. 2,80,66,979/-, నెలల్లో పని పూర్తి చేయు కాలం: 12, నెలల్లో నిర్వహణ కాలం: 45 (రోజులు).

10. ఇ-టెండర్ నం.: 10_S_SC_26_OT, పని పేరు: KZJ-KI & MTMI-JNPD సెక్షన్: SSE/P.Way/MDR, KI & MTMP- ADEN/MDR సబ్ డివిజన్ క్రింద వివిధ యార్డ్‌ల వద్ద భద్రతా సంబంధిత యార్డ్ అభివృద్ధిలు మరియు స్థాయి పెంపుదల పనుల ప్రతిపాదన. సుమారు టెండర్ విలువ: (రూ)లో 4,19,64,603/-, బయానా: రూ. 3,59,900/-, నెలల్లో పని పూర్తి చేయు కాలం: 12, నెలల్లో నిర్వహణ కాలం: 45 (రోజులు).

11. ఇ-టెండర్ నం.: 11_S_SC_26_OT, పని పేరు: DKJ-MUGR సెక్షన్: BDCR అమృత్ స్టేషన్ ఫేజ్-1 (అదనపు పని) క్రింద భద్రాచలం రోడ్ స్టేషన్ వద్ద, TTE విశ్రాంతి గదులు, CCI & HI గదులు, డార్మిటరీ & రిటైరింగ్ కొరకు కొత్త బ్లాక్ యొక్క నిర్మాణం, స్టేషన్ బిల్డింగ్ ముఖతలం, PF-I ఉపరితలం మరియు సర్క్యులేటింగ్ ఏరియాకు అభివృద్ధిలు ప్రతిపాదనలు. సుమారు టెండర్ విలువ: (రూ)లో 7,61,65,985/-, బయానా: రూ. 5,30,900/-, నెలల్లో పని పూర్తి చేయు కాలం: 12, నెలల్లో నిర్వహణ కాలం: 36.

12. ఇ-టెండర్ నం.: 12_S_SC_26_OT, పని పేరు: SW 1) KZJ-KI సెక్షన్: అనుబంధం ప్రకారం 31.133 కిమీ యొక్క మొత్తం పొడవు కొరకు బాల్లాస్ట్ యొక్క డీప్ స్క్రీనింగ్ మరియు 35 cmకు కుషన్ బాల్లాస్ట్ యొక్క పెంపు మరియు రీకౌప్‌మెంట్ కలుపుకొని TSR(P) SW 2) KZJ-KI, DKJ-MUGR & MTMI-JNPD సెక్షన్‌లో-ప్యాసింజర్ నడిచే లూప్ లైన్స్‌పై 15.159 Tkm CTR (P). SW 3) KZJ-KI సెక్షన్- అనుబంధం ప్రకారం 1.000 కిమీల మొత్తం పొడవుకు బాల్లాస్ట్ యొక్క డీప్ స్క్రీనింగ్ మరియు 35 cm కు కుషన్ బాల్లాస్ట్ యొక్క పెంపు మరియు రికౌప్‌మెంట్ కలుపుకొని CTR (P). SW 4) KZJ-KI సెక్షన్-YGL స్టేషన్ వద్ద PQRS సైడింగ్ లైన్స్ యొక్క ఏర్పాటు. SW 5) KZJ-KI సెక్షన్-1x1.20x1.60m (క్యాస్ట్-ఇన్-సిటు) సైజ్ యొక్క RCC బాక్స్‌గా విస్తరణకు ప్రతిపాదన. కాజీపేట-నెకొండ స్టేషన్‌ల మధ్య కిమీ 396/1-3 కిమీ వద్ద RCC స్లాబ్ 1x1.60m ప్రస్తుతం ఉన్న DN 517 నం. బ్రిడ్జి. కాజీపేట-నెకొండ స్టేషన్‌ల మధ్య కిమీ 396/1-3 కిమీ వద్ద 1x0.60 RCC స్లాబ్ ఉన్న DN 517 నం. బ్రిడ్జి. SW 6) KZJ-KI సెక్షన్-2.60m PSC స్లాబ్ (టు ప్యాకెట్ పద్ధతి)గా విస్తరణకు ప్రతిపాదన కాజీపేట-నెకొండ స్టేషన్‌ల మధ్య 396/14-16 కిమీ వద్ద ప్రస్తుతం ఉన్న 2x3.89m +1x3.70m RCC స్లాబ్ DN 518 నం. బ్రిడ్జి. సుమారు టెండర్ విలువ: (రూ)లో 11,66,83,029/-, బయానా: రూ. 7,33,500, నెలల్లో పని పూర్తి చేయు కాలం: 18, నెలల్లో నిర్వహణ కాలం: 36.

1. టెండర్‌దారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను. మరియు మేన్యువల్ ఆఫర్లు పరిగణింపబడవు.
2. www.ireps.gov.in వద్ద IREPS వెబ్‌సైట్‌పై టెండర్ డాక్యుమెంట్స్‌లో అందుబాటులో ఉన్న టెండర్ నిబంధనలు/ఇతర ప్రత్యేక వివరణలను డౌన్‌లోడ్ చేసుకొని పాల్గొనవచ్చును మరియు ఏవైనా మార్పులు వీక్షించవచ్చును.

సీనియర్ DEN/Co-ordination/
సికింద్రాబాద్

PUB/1777

ఇ-టెండర్ ప్రకటన నం: 11 నుండి 12/ 2025-26

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (నిర్వహణ) గుంటూరు వారు IREPS పోర్టల్ www.ireps.gov.in ద్వారా క్రింది ఇ-టెండర్లు కోరుతున్నారు.

1) టెండర్ రిఫరెన్స్ నం: GNT-E.11.2025-26, తేది: 12.01.2026 టెండర్ టైటిల్: గుంటూరు డివిజన్: (i) గుంటూరు డివిజన్‌లో SJL-TEL మధ్య కిమీ 2/36-38 228 నం. LC-గేట్ మిడ్-సెక్షన్ యొక్క ఇంటర్ లాకింగ్. (ii) గుంటూరు డివిజన్‌లో NDL-PNM మధ్య కిమీ 260/12-13 LC నం.180 యొక్క ఇంటర్ లాకింగ్-విద్యుత్ ఏర్పాట్లు. సుమారు విలువ (రూ): 20,00,128-15, బయానా (రూ): 40,000-00, టెండర్ ఫారం ధర (తిరిగి ఇవ్వబడనిది) (రూ): 0/-.

2) టెండర్ రిఫరెన్స్ నం: GNT-E.12.2025-26, తేది: 12.01.2026 టెండర్ టైటిల్: గుంటూరు డివిజన్: గుంటూరు డివిజన్‌లో NRDP-VLG మధ్య కిమీ 27/13-14 LC నం.13 యొక్క ఇంటర్ లాకింగ్ విద్యుత్ ఏర్పాటు. సుమారు విలువ (రూ): 10,55,009-26, బయానా (రూ): 21,100-00, టెండర్ ఫారం ధర (తిరిగి ఇవ్వబడనిది) (రూ): 0/-.

ఇ-బిడ్స్ ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేదీ, సమయం: 03.02.2026 15.30 గం. వరకు.

ఏవైనా తదుపరి కమ్యూనికేషన్/సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.inలో మాత్రమే ప్రచురించబడతాయి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/M/
గుంటూరు

PUB/1778

టెండర్ ప్రకటన నం: G/E.29/Tr./
టెండర్ ప్రకటన/43/2025-26

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ట్రాక్షన్/గుంతకల్ క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం.: GTL-TRD-29-eTN-73-2025-26 పని పేరు: GTL డివిజన్: GTL-RU సెక్షన్-GY-DMMలో భద్రత మరియు విశ్వసనీయ పెంపుదలకు OHE/PSI మౌలిక సదుపాయాల స్థాయి పెంపుదల-ఎర్తింగ్ ఏర్పాట్లు మరియు వృద్ధి చేయుట. సుమారు విలువ: (రూ) 1,40,34,673/-, బయానా: (రూ) 2,20,200/-

టెండర్ ముగింపు తేదీ మరియు సమయం: 09.02.2026 15.00 గం. వద్ద.
గమనిక: 1. టెండర్‌దారులు ఉచితంగా టెండర్ డాక్యుమెంట్‌ను www.ireps.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
టెండర్ బిడ్డింగ్‌కు మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. సవరణ ఏవైనా, ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/
ట్రాక్షన్, గుంతకల్
A2247

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

# నిమ్స్‌లో స్టెమ్‌సెల్ ల్యాబ్ ప్రారంభం

### పేదలకు అత్యాధునిక వైద్యం లక్ష్యం: మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), జనవరి 19, ప్రభాతవార్త:** పేద ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. నిమ్స్‌లో ఏర్పాటు చేసిన స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రముఖ అమెరికన్ బయోటెక్నాలజీ సంస్థ తులసి థెరప్యుటిక్స్ సహకారంతో నిమ్స్‌లో ఈ స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సామాన్య ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరిస్తూ, ఒక పెద్ద వృక్షానికి విత్తనం ఎంత ముఖ్యమో, మన శరీరానికి స్టెమ్ సెల్స్ కూడా అంతే ముఖ్యమని అన్నారు. విత్తనం నుంచి మహావృక్షం ఎలా తయారవుతుందో, అలాగే స్టెమ్ సెల్స్ నుంచి కొత్త కణాలు, అవయవాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. మన శరీరంలోని ఏదైనా భాగం దెబ్బతిన్నప్పుడు లేదా వ్యాధికి గురైనప్పుడు, ఆ భాగాన్ని మరమ్మతు చేసే అద్భుతమైన శక్తి స్టెమ్ సెల్స్‌కు ఉందని మంత్రి తెలిపారు. మందులతో నయం కాని మొండి వ్యాధులను కూడా నయం చేసే సామర్థ్యం ఈ చికిత్సకు ఉందన్నారు. ముఖ్యంగా క్యాన్సర్, రక్త సంబంధిత వ్యాధులు, తలసేమియా వంటి రుగ్మతలతో బాధపడే వారికి ఈ చికిత్స సంజీవని లాంటిదని తెలిపారు. ప్రస్తుతం స్టెమ్ సెల్ థెరపీ కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులకే పరిమితమై, లక్షల రూపాయల ఖర్చుతో మాత్రమే అందుబాటులో ఉందని గుర్తు చేశారు. సామాన్య ప్రజలకు కూడా ఈ అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిమ్స్‌లో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ ల్యాబ్‌లో స్టెమ్ సెల్స్‌పై లోతైన పరిశోధనలు జరుగుతాయని, తులసి థెరప్యుటిక్స్ శాస్త్రవేత్తలతో పాటు నిమ్స్ వైద్యులు కలిసి పరిశోధనలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ పరిశోధనల ఫలితంగా భవిష్యత్తులో నిమ్స్‌లోనే పేద రోగులకు అతి తక్కువ ఖర్చుతో స్టెమ్ సెల్ థెరపీ అందించగలమని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ ల్యాబ్‌లో జరిగే పరిశోధనల ఫలాలు ప్రజలకు అందుతాయన్నారు. కార్యక్రమంలో తులసి థెరప్యూటిక్స్ స్థాపకుడు, సీఈఓ డా. సాయిరాం ఆట్లూరి, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



నిమ్స్‌లో స్టెమ్‌సెల్ లాబ్ ప్రారంభించిన వైద్య మంత్రి దామోదర రాజనర్సింహ

# 'సీ మిత్ర'తో బాధితులకు ఊరట

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సైబర్ నేరాల నివారణకు కొత్తగా ఏర్పాటు చేసిన సీ మిత్ర మెరుగైన ఫలితాలను సాధించింది. పది రోజుల క్రితం ఏర్పాటైన ఈ విభాగం బషీర్‌బాగ్ కేంద్రంగా వున్న సైబర్ క్రైం పోలీసు స్టేషన్ పనిచేస్తుండగా వెయ్యి మందికి పైగా బాధితులకు సీ మిత్ర సిబ్బంది నేరుగా ఫోన్‌లు చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని కేసులు నమోదు చేశారు. సీ మిత్రకు నిత్యం వంద ఫోన్ కాల్స్ వస్తున్నాయని ఈ విభాగం అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వాడుకుని 200 మంది వరకు బాధితులకు న్యాయం అందించాలని సీ మిత్ర విభాగం నిర్ణయించింది. సీ మిత్ర అమలు కోసం ఆయా ప్రాంతాలలో గల పోలీసు స్టేషన్లలో ఏర్పాట్లు చేశారు.

వీటి ద్వారా వచ్చే ఫిర్యాదులను పరిశీలించి, దీనిపై బాధితులతో సీ మిత్ర అధికారులు నేరుగా మాట్లాడి, ఎఫ్ఐఆర్ చేయదగ్గ ఫిర్యాదులను కేసులు నమోదు చేస్తున్నారు. ఇప్పటి వరకు 100కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. బాధితులు గంటల వ్యవధి పోలీసు స్టేషన్లలో వుండే అవకాశం లేకుండా సీ మిత్ర అధికారులు నేరుగా వారితో వర్చువల్‌గా మాట్లాడుతూ ఎఫ్ఐఆర్ కాపీలను వారికి వాట్సాప్‌లలో పంపుతున్నారు. కాగా సైబర్ నేరాలపై బాధితులు ఇంటి నుంచే ఫిర్యాదు చేసేందుకు సీ మిత్ర ద్వారా అవకాశం ఇచ్చారు. 1930 లేదా జాతీయ సైబర్ క్రైం పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు వీలుంది. దీని తరువాత సీ మిత్ర రంగంలో దిగి బాధితులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి కేసు వివరాలను తెలుసుకుని వారికి చేయాల్సిన సహాయం అందిస్తోంది.

# నీతులు చెప్పే డిజిపి ఖాకీ బుక్ కాకి ఎత్తుకుపోయిందా?

### కాంగ్రెస్ నేతలపై వస్తున్న ఆరోపణలపై ఎందుకు మౌనం: హరీశ్‌రావు విమర్శలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 19:** కాంగ్రెస్ నాయకుల అరాచకాలపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సోమవారం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. వ్యాపారులను తుపాకులతో బెదిరించి, కమీషన్లు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కుమార్తె చెప్పిందని గుర్తుచేశారు. సీఎం సన్నిహితుడు రోహిన్ రెడ్డి బెదిరించాడని మంత్రి కుమార్తె చెప్పిందని తెలిపారు.

అలంపూర్‌లో రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఏఐసీసీ నేత ఎమ్మెల్యే సంపత్ కుమార్ రూ.8 కోట్లు కావాలని కాంట్రాక్టర్లను బెదిరించాడని తెలిపారు. ఈ ఘటనపై స్వయంగా కాంట్రాక్టరే వచ్చి ఫిర్యాదు చేశాడని.. అయినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై సిట్ ఏది అని ప్రశ్నించారు. జర్నలిస్టులను వేధించడానికి సిట్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించడానికి సిట్‌లు, కమీషన్లు ఏర్పాటు చేస్తున్నారని.. మరి సంపత్ మీద సిట్ ఉండదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఖాకీ బుక్ అందరికీ సమానమే అని నీతులు చెప్పారు కదా.. ఇప్పుడు ఏమైందని డీజీపీ శివధర్ రెడ్డిని ప్రశ్నించారు. మీ ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా అని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులను బెదిరించిన సీపీ సజ్జనార్ రూల్ బుక్ ఏమైందని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వచ్చిందని చెబుతున్నారని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వస్తే ముఖ్యమంత్రిగా ఫెయిల్ అయినట్లే కదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి తెలియకుండా సిట్ ఎలా వస్తుందని నిలదీశారు. రాష్ట్ర అడ్మినిస్ట్రేటర్ అయిన సీఎం ఏం చేస్తున్నాడని అడిగారు. చట్టాన్ని రాజకీయాల కోసం వాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హరీశ్‌రావు హెచ్చరించారు.



సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

# ఉద్యమ బాటలో ఆర్‌టిసి కార్మికులు

### నేడు ఎర్ర బ్యాడ్జీలతో పోరాట దినం

### రేపు పెన్షనర్ల బస్‌భవన్ వద్ద బైఠాయింపు

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆర్‌టిసిలో పనిచేస్తున్న కార్మికులు, ఇప్పటికే రిటైర్ అయిన పెన్షనర్లు ఉద్యమబాట పట్టనున్నారు. ఆర్‌టిసిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు(మంగళవారం) ఎర్ర బ్యాడ్జిలతో పోరాట దినంగా నిర్వహించాలని ఆర్‌టిసి జేఏసీ నిర్ణయించింది. గత 8 సంవత్సరాలుగా రిటైర్ అయిన పెన్షనర్లకి సరైన సెటిల్మెంట్ బకాయిలు ఇవ్వక పోవడంతో రేపు(21న బుధవారం) బస్ భవన్ వద్ద బైఠాయింపు కార్యక్రమం చేపట్టనున్నట్టు పెన్షనర్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ఆర్టీసి కార్మికవర్గం తీవ్ర అసంతృప్తితో ఉన్నారని టిజిఎస్ ఆర్టీసి జెఎసి తెలిపింది. ఆర్‌టిసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు ఎర్ర బ్యాడ్జిలతో పోరాట దినం నిర్వహించాలని జేఏసీ నిర్ణయించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన విధానాలనే ఈ ప్రభుత్వం కూడా అవలంబిస్తోందని, ఎన్నిమార్లు ఆర్టీసి కార్మికుల సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ పరిష్కారం చేయటంలో తగిన శ్రద్ధ చూపకపోవడంతో జెఎసి ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించింది. సాక్షాత్తు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి కార్మిక దినోత్సవమైన మే 1, 2025న స్వయంగా స్పందించి ఆర్టీసి కార్మిక సమస్యలను పరిష్కరించేందుకు సానుకూలంగా ఉన్నామని బహిరంగంగా చెప్పి 7 నెలలు కావస్తున్నప్పటికీ ఒక్క డిమాండ్ కూడా పరిష్కరించేయలేదన్నారు. అందులో భాగంగా సోమవారం వరకు పోస్టుకార్డు ఉద్యమం చేపట్టిన జెఎసి .. ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులు అందరూ ఎర్ర బ్యాడ్జీలు (రిబ్బన్లు) ధరించి 'పోరాట దినం' పాటించాలని జేఏసీ నిర్ణయించింది.

**రేపు బస్ భవన్ ముందు పెన్షనర్ల బైఠాయింపు..**

తెలంగాణ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు గత 8 సంవత్సరాలుగా రిటైర్ అయిన వారికీ సరైన సెటిల్మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంతోపాటు గత 6 నెలల నుండి ఆర్టీసీ మేనేజ్మెంట్‌ని కలిసి తమ ఇబ్బందులు తెలియజేసినప్పటికీ వారు స్పందించడం లేదని.. తప్పనిసరి పరిస్థితుల్లో చేసేదేమీ లేక రేపు(బుధవారం 21న) బస్ భవన్ వద్ద బైటాయింపు కార్యక్రమం చేపడుతున్నట్టు ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగుల సారధ్య కమిటీ తెలిపింది. తమ పెండింగ్ బకాయిల సాధన కోసం బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు బస్ భవన్ ముందు భైఠాయింపు కార్యక్రమం చేపడుతున్నట్టు ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5 నుండి 6వేల మంది విశ్రాంత ఉద్యోగులందరూ హాజరవుతున్నారని తెలిపింది.

# నేటితో ముగియనున్న టెట్-2026 పరీక్షలు

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)-2026 పరీక్షలు నేటి(మంగళవారం)తో ముగియనున్నాయి. ఈ నెల 3న ప్రారంభమైన పరీక్షలు 9 రోజులపాటు ... 15 సెషన్స్‌లో నిర్వహించారు. నేడు జరిగే పరీక్షలతో టెట్ పరీక్షలు ముగియనున్నాయి. పరీక్షల ఫలితాలను ఫిబ్రవరి 10 నుంచి 16 మధ్య విడుదల చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 జిల్లాల్లో 97 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు అధికారులు. పరీక్షా కేంద్రాలను ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, హైదరాబాద్, జగిత్యాల, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్ నగర్, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్, యాదాద్రిభువనగిరి జిల్లాల్లో ఏర్పాటు చేశారు. టెట్-2026 కోసం రాష్ట్ర వ్యాప్తంగా 2,37,754 దరఖాస్తులు వచ్చాయి. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు కూడా టెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. టెట్ దరఖాస్తుల్లో ఇప్పటికే ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారి నుంచి 71,670 దరఖాస్తులు వచ్చాయి. వారిలో ప్రభుత్వ స్కూల్స్‌లో పనిచేస్తున్న వారు 49,236 మంది టెట్-2026 పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్నారు. పేపర్-1కి 85,538 దరఖాస్తులు రాగా వాటిలో ఇన్ సర్వీస్ టీచర్ల నుంచి 27,389 ఉండగా.. పేపర్-2కి 1,52,216 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో ఇన్ సర్వీస్ టీచర్లు 44,281 దరఖాస్తులు వచ్చాయి. టెట్ పరీక్షల్లో భాగంగా ఈ నెల 3, 4, 5, 6, 8, 9, 11 తేదిల్లో మేజర్ పరీక్షలు జరగగా.. 19, 20 తేదిల్లో మైనర్ పరీక్షలతో టెట్ పరీక్షలు ముగియనున్నాయి. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించగా.. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ పరీక్షలను 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించారు.

**9 రోజులపాటు 15 సెషన్స్‌లలో పరీక్షల నిర్వహణ**
**పరీక్షలకు 2,37,754 దరఖాస్తులు**
**18 జిల్లాల్లో 97 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**
**ఫిబ్రవరి 10 నుంచి 16 మధ్య ఫలితాలు వెల్లడి**

## పిఅండ్ఎల్ ఐజిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గజారావు భూపాల్



బాధ్యతలు చేబట్టిన గజారావు భూపాల్

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ (పి అండ్ ఎల్) ఐజిగా డాక్టర్ గజారావు భూపాల్ సోమవారం బాధ్యతలు చేబట్టారు. ఇంతకు ముందు సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం జాయింట్ పోలీసు కమిషనర్‌గా పనిచేసిన ఆయనను పి అండ్ ఎల్ ఐజిగా పదోన్నతిపై నియమించడం తెలిసిందే. పి అండ్ ఎల్ ఐజితో పాటు పోలీసు సంక్షేమం క్రీడల విభాగం బాధ్యతలను కూడా ఆయన పర్యవేక్షిస్తారు. 2008 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన గజారావు భూపాల్ ఉమ్మడి ఎపి క్యాడర్‌కు చెందిన వారు. ఎపితోపాటు తెలంగాణలోని పలుచోట్ల ఆయన పనిచేశారు. పదవీస్వీకారం తరువాత ఆయన మర్యాద పూర్వకంగా డిజిపి శివధర్‌రెడ్డిని కలిశారు.

# మీ వాహనం ఓవర్‌స్పీడ్‌తో వెళ్లింది!

### చలాన్లను చెక్ చేసేందుకు లింకులు క్లిక్ చేయండని డిసిపి శిల్పవల్లికి సైబర్ కేటుగాళ్ల సందేశాలు

### సంచార్ సాథి పోర్టల్‌లో ఫిర్యాదు చేసిన డిసిపి

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్లు బరితెగించారు. ఇప్పటి వరకు సాధారణ పౌరులను బురిడి కొట్టించిన కేటుగాళ్లు కొన్ని రోజుల క్రితం సిబిఐ మాజీ జెడి లక్ష్మీ నారాయణ సతీమణి ఊర్మిళను పెట్టుబడుల పేరిట 2.58 కోట్ల రూపాయలను ముంచడం సంచలనం రేపింది. దీనిపై విచారణ సాగుతుండగానే తాజాగా నగర పోలీసు విభాగంలోని ఖైరతాబాద్ డిసిపి శిల్పవల్లికి ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో వున్నాయని లింకులు పంపి టోకరా వేసేందుకు యత్నించారు. అయితే డిసిపి శిల్పవల్లి దీనిపై అప్రమత్తమై సంచార్ సాథి పోర్టల్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు ఈ తరహా నేరాలపై అప్రమత్తంగా వుండాలని ప్రజలను కోరారు. వివరాలు ఇలా వున్నాయి. ఖైరతాబాద్ డిసిపి శిల్పవల్లి ఫోన్‌కు కొన్ని మెసేజ్‌లు వచ్చాయి. మీ వాహనం ఓవర్ స్పీడ్‌తో వెళ్లింది...దీనికి సంబంధించిన చలాన్లు పెండింగ్‌లో వున్నాయి. వీటిని చూడాలంటే మేము పంపే లింకులను క్లిక్ చేయండి. అని సైబర్ నేరగాళ్లు డిసిపి శిల్పవల్లికి వరుసగా సందేశాలు పంపారు. మీ వాహనం అనేకచోట్ల ఓవర్ స్పీడ్‌తో వెళ్లింది...దీనిని సిసి కెమెరాలు గుర్తించాయి. చలాన్లు వెంటనే చెల్లించండి...ఇందుకోసం సెల్‌ఫోన్‌లో లింకులు పంపుతున్నాం. వాటిని క్లిక్ చేసి తెలుసుకోండి...అంటూ వరుసగా మెసేజ్‌లు పంపారు. చివరగా ట్రాఫిక్ నియమాలు పాటించండి అని మరో సందేశం పంపారు. అయితే సైబర్ నేరగాళ్ల లింకులకు డిసిపి శిల్పవల్లి క్లిక్ చేయకుండా నేరుగా సంచార్ సాథి పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. ఈ తరహా లింకులపై అందరు నిరంతరం అప్రమత్తంగా వుండాలని డిసిపి శిల్పవల్లి ఎక్స్ ద్వారా కోరారు.

## లక్నోను సందర్శించిన మండలి చైర్మన్, డిప్యూటీ చైర్మన్, లెజిస్లేచర్ బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 19:** తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్, మండలి సెక్రెటరీ డా. నరసింహా చార్యులు, శాసన సభ సెక్రెటరీ ఆర్.తిరుపతి, లేజిస్లేచర్ ఆఫీసర్లు, ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నో సిటీలో సోమవారంనాడు పర్యటించారు. 86వ ఆల్ ఇండియా ప్రెసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాంలో పాల్గొనేందుకు తెలంగాణ లేజిస్లేచర్ బృదం ఆదివారం లక్నో సిటీకి చేరుకున్నారు. స్టడీ టూర్ లో భాగంగా సోమవారం లక్నో నగరంలోని ప్రసిద్ధ ప్రాంతాలైన బార ఇమాం బార, బుల్ బులయియా, చోట ఇమాం బార, క్లాక్ టవర్‌లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండలి చైర్మన్ ఓఎస్‌డి వి. గోవర్ధన్‌రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ పిఎస్ బి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## 14 యేళ్లకంటే ఇప్పడే ఎసిబి కేసులు ఎక్కువ

### ఎసిబి డిజి చారు సిన్హా వెల్లడి

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గడచిన 14 ఏళ్లతో పోలిస్తే 2025 చివరి త్రైమాసికంలో వెలుగు చూసిన అవినీతి కేసులు ఎక్కువగా వున్నాయని ఎసిబి డిజి చారు సిన్హా తెలిపారు. సర్కారీ విభాగాల్లో అవినీతిని అంతమొందించేందుకు ఎసిబి చేస్తున్న కృషి వల్ల పెద్ద సంఖ్యలో అక్రమార్కులు పట్టుబడు తున్నారని ఆమె అన్నారు. 2025 త్రైమాసికంలో నమోదైన కేసులతో పాటు వాటి విచారణ ఏ స్థాయిలో వుందనే విషయమై ఆమె సోమవారం నాడు ఉన్నతాధికారులతో సమీక్షించారు. బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో చారు సిన్హా మాట్లాడుతూ ప్రభుత్వ విభాగాల్లో ఎక్కడ అవినీతి వున్నా దానిని వెలికి తీయాల్సిందేనని, దోషులను పట్టు కోవాల్సిందేనని తెలిపారు. ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు వుండకూడదని ఆమె అన్నారు. 2025 చివరి మూడు నెలల కాలంలో ఎసిబి అధికారులు కనబరచిన పనితీరును ఈ సందర్భంగా ఆమె సమీక్షించడంతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎసిబి అధికారులు క్షేత్రస్థాయిలో చక్కగా పనిచేసి, అవినీతిని అంతమొందించి. ప్రజల మనస్సులను గెలవాలని ఆమె కోరారు. ఎసిబి కేసుల్లో విచారణ పారదర్శకంగా జరగాలని, ఎలాంటి ఒత్తిడులకు తలొగ్గ కూడదని ఆమె తెలిపారు. కేసుల విచారణలో అధికారులు వృత్తి నైపుణ్యతను చూపాలని, అవినీతి అధికారులకు కోర్టుల్లో శిక్షలు పడేందుకు కావాల్సిన అన్ని సాక్షాలు, ఆధారాలు పక్కాగా సేకరించాలని ఆమె కోరారు. ఇందులో ఒక్కటి సవ్యంగా లేకపోయినా దోషులు తప్పించుకునే వీలుందని ఆమె తెలిపారు. ఈ విషయంలో ఎసిబి అధికారులు నిరంతరం జాగ్రత్తగా వుండాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో ఎసిబి డైరక్టర్ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బండ్ల గణేష్ సంకల్ప యాత్ర ప్రారంభం

**షాద్‌నగర్, జనవరి 19, ప్రభాతవార్త:** సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ సంకల్పించిన సంకల్ప యాత్ర సోమవారం షాద్‌నగర్ నుంచి ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జైలుకు వెళ్లిన సమయంలో ఆయనకు బెయిల్ లభిస్తే షాద్‌నగర్ నుంచి తిరుపతి వరకు పాద యాత్ర చేస్తానని బండ్ల గణేష్ మొక్కుకున్న విషయం తెలిసిందే. కొద్ది రోజులకే చంద్రబాబు నాయుడికి బెయిల్ రావడంతో, తన మొక్కును తీర్చుకునే ఉద్దేశంతో బండ్ల గణేష్ ఈ సంకల్ప యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర ప్రారంభ కార్యక్రమంలో నటుడు శివాజీ, అమలాపురం ఎంపి అప్పలనాయుడు, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తోపాటు పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ్ల గణేష్ మాట్లాడుతూ, చంద్రబాబునాయుడిపై ఉన్న అభిమానంతోపాటు ప్రజాస్వామ్య విలువల పట్ల తన నిబద్ధతకు ప్రతీకగా ఈ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు.



సంకల్ప యాత్రలో నాయకులు

# స్టైపెండ్ చెల్లించని ప్రైవేటు మెడికల్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

## ప్రభుత్వానికి యుడిఎఫ్, హెచ్‌సిఎఫ్ డిమాండ్

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో హౌస్ సర్జన్, పీజీ, సూపర్ స్పెషాలిటీ వైద్యులుగా పనిచేస్తున్న వారికి ఇవ్వాల్సిన స్టైపెండ్ ఇవ్వకుండా ఎగవేస్తున్న మెడికల్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని అర్బన్ డెవలప్‌మెంట్ ఫోరమ్(యుడిఎఫ్), హైదరాబాద్ సిటిజన్ ఫోరమ్ (హెచ్‌సిఎఫ్)లు డిమాండ్ చేశాయి. ప్రైవేటు మెడికల్ కాలేజీల స్టైఫండ్ దోపిడిపై విచారణ జరిపించాలని యుడిఎఫ్ కన్వీనర్ ఎం శ్రీనివాస్, హెచ్‌సిఎఫ్ అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కె వీరయ్య, హెచ్‌సిఎఫ్ ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రైవేటు మెడికల్ కాలేజీలు చేస్తున్న స్టైఫండ్ దోపిడిని వారు సోమవారం హైదరాబాద్‌లో మీడియాకు వివరించారు. రాష్ట్రంలోని ప్రైవేటు మెడికల్ కాలేజీలు మెడికల్ విద్యార్థులైన హౌస్ సర్జన్స్ (యుజీ), పీజీ విద్యార్థులు, సూపర్ స్పెషాలిటీ వైద్యులకు ప్రభుత్వం నిర్ణయించిన స్టైఫండ్‌ను చెల్లించకుండా తీవ్రంగా దోపిడీ చేస్తున్నాయన్నారు. 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్‌ఎంసి)కి అందిన నివేదికల ప్రకారం.. తెలంగాణలోని అనేక ప్రైవేట్ మెడికల్ కళాశాలలు హౌస్ సర్జన్స్‌కు స్టైపెండ్ చెల్లించడం లేదని, చెల్లించే కాలేజీలు కూడా అతి స్వల్ప మొత్తాలు మాత్రమే చెల్లిస్తున్నట్లు ఆర్‌టిఐ ద్వారా సేకరించిన వివరాలను బట్టి తెలుస్తుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం హౌస్ సర్జన్స్‌కు నెలకు రూ.25,906/ స్టైఫండ్ చెల్లించాల్సి ఉండగా.. రాష్ట్రంలోని చాలా ప్రైవేట్ మెడికల్ కళాశాలలు రూ.2,000, రూ. 5,000 మాత్రమే చెల్లిస్తున్నాయన్నారు. కొన్ని కళాశాలలు అయితే పూర్తిగా చెల్లించడం లేదన్నారు. పీజీ విద్యార్థులకు నెలకు రూ.58,289/ స్టైఫండ్ చెల్లించాల్సి ఉండగా సగానికి పైగా ప్రైవేట్ మెడికల్ కళాశాలలు ఈ మొత్తాన్ని చెల్లించడం లేదని, కొన్ని కళాశాలలు చెల్లిస్తున్నామని కాగితాలపై నివేదికలు ఇస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవంగా విద్యార్థులకుస్టైఫండ్ అందుతున్నట్లు ఎక్కడా నిర్ధారణ కావడం లేదన్నారు. స్టైఫండ్ చెల్లింపులపై పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఎవరిది అనే విషయంలో వైద్య, ఆరోగ్య శాఖ దగ్గర స్పష్టత లేదన్నారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ), కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయ అధికారులు తమది బాధ్యత కాదంటూ చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు.

సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) కింద అడిగిన ప్రశ్నలకు కూడా ప్రైవేట్ మెడికల్ కళాశాలల ప్రిన్సిపల్స్‌ను అడగండి అంటూ బాధ్యతారహిత సమాధానాలు ఇస్తున్నారని తెలిపారు. ఇది అత్యంత ఆందోళనకరమైన విషయమన్నారు. ప్రైవేట్ మెడికల్ కళాశాలల్లో ఫీజుల అక్రమ వసూళ్లపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ కమిటీని కొద్దిరోజుల క్రితం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.

అదే కమిటీ పరిధిలో స్టైపెండ్ చెల్లించని కళాశాలలపై కూడా విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెడికల్ విద్యార్థుల స్టైపెండ్‌ను ప్రభుత్వం 2025 జూన్‌లో 15 శాతం పెంచిందన్నారు. అప్పటి వరకు ఉన్న స్టైపెండ్ హౌస్ సర్జన్స్‌కు (యు.జి) రూ. 25,906 ఉండగా దానిని రూ. 29,792కు, పీజీ విద్యార్థులకు మొదటి సంవత్సరం రూ. 58,289 నుండి రూ. 67,032కు, రెండో సంవత్సరం రూ. 61,528 నుండి రూ. 70,757కు, మూడో సంవత్సరం రూ. 64,767 నుండి రూ. 74,482కు పెంచిందన్నారు. అలాగే సూపర్ స్పెషాలిటీ విద్యార్థులకు మొదటి సంవత్సరం రూ. 92,575 నుండి రూ. 1,06,461, రెండో సంవత్సరం రూ. 97,204 నుండి రూ. 1,11,785, మూడో సంవత్సరం వారికి రూ. 1,01,829 నుండి రూ. 1,17,103 కి పెంచారని తెలిపారు. కానీ పెంచిన స్టైపండు ఎక్కడా అమలు జరగడం లేదన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన స్టైపెండ్ చెల్లించని ప్రైవేట్ మెడికల్ కళాశాలలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న డిఎంఇ, కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వీధికుక్కల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

## సినీనటి రేణుదేశాయ్



**హైదరాబాద్, జనవరి 19,ప్రభాతవార్త:** దేశంలో వీధి కుక్కల సమస్యకు కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు శాశ్వత పరిష్కారం చూపా లని ప్రముఖ సినీ నటి, జంతు ప్రేమికు రాలు రేణూ దేశాయ్ కోరారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకించి హైదరాబాద్ మహానగరంలో వీధి కుక్కలను చంపడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి కుక్కల అంశంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్పందించారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రముఖ దర్శకుడు టిక్కా శశికిరణ్, యాంకర్ రష్మి గౌతంతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణంగా సమాజంలో కుక్క మనిషిని కరవడం తప్పేనని, ఆఒక్క మూగజీవి కోసం మిగతా కుక్కలను ఎందుకు బలిచేయాలి? అంటూ రేణూ దేశాయ్ ప్రశ్నించారు. వంద కుక్కలు ఉంటే అందులో 5 కుక్కలు మాత్రమే మనుషులను కరిస్తే మిగతా 95 కుక్కలను కూడా చంపేస్తున్నారని ఆవిధానం సరికాదని స్పష్టం చేశారు. మనిషిని కుక్క కరిస్తే స్పందించే వ్యవస్థలు, రోడ్డు ప్రమాదాలు, హత్యలు, అత్యాచారాలు, డెంగీ, మలేరియా, ఇతర వ్యాధుల బారినపడి సంభవించే మరణాలు, హెల్మెంట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోవడం, చిన్నారుల జరుగుతున్న అత్యాచారాలపై ఎందుకు స్పందించడం లేదు? అని ఆమె సూటిగా ప్రశ్నించారు. ప్రత్యేకించి సమాజంలో జరిగే చిన్నారులపై అత్యాచారాలు జరిగినప్పుడు ఎందుకు స్పందించరు? అని రేణూ దేశాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి వీధిన మద్యం దుకాణాలు ఉంటున్నాయి. లిక్కర్ తాగి రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న వ్యక్తుల గురించి ఎందుకు స్పందించరు? అంటూ దుయ్యబట్టారు. అలా గాలిలో కలిసిపోయేవి ప్రాణాలు కావా? ఒక్క కుక్క కరిచి మరణిస్తేనే అది ప్రాణమా? అని ప్రశ్నించారు. ఇటీవల నిజామాబాద్ జిల్లాలో పలు గ్రామ పంచాయతీ సర్పంచులు సామూహికంగా కుక్కలను చంపించడం అమానవీయం కాదా? అవి ప్రాణాలు కాదా? ఒక్క కుక్కే కాదు? ఆవు, గేదె, పిల్లి, కోతి అన్నీ కూడా ప్రాణులే కదా? అని ఆవేదన వ్యక్తం చేశారు. యాంకర్ రష్మీ మాట్లాడుతూ 'ప్రభుత్వ వ్యవస్థలు ఏం చేస్తున్నాయి. అవి పూర్తిగా విఫలం కావడం వల్లే కుక్కల్లో దూకుడు స్వభావం పెరుగుతోంది. వీధి కుక్కలకు ప్రత్యేక షెల్టర్లు, మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలి. విదేశీ బ్రీడ్స్ పెంచుకునే యజమానులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. అవి పెంచుకోవాలంటే నెలకు రూ.15 నుంచి రూ.25 వేలు ఖర్చవుతోంది. అదేదో దేశీయ కుక్కులు పెంచుకుంటే విశ్వాసంగా ఉంటాయి. వీధి కుక్కల నిర్వహణకు ప్రభుత్వాలు, వ్యవస్థలు శాశ్వత పరిష్కారం చూపాలి' అన్నారు. దర్శకుడు శశి కిరణ్ టిక్కా మాట్లాడుతూ తక్షణమే వీధి కుక్కల నివారణ కోసం ప్రభుత్వం, జీహెచ్ఎంసీ అధికారులు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలతోపాటు యాంటీ రేబిస్ వాక్సిన్లు వేసి షెల్టర్లలో పెట్టి సంరక్షించాలని కోరారు.

# వేగంగా వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** ఉమీద్ పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ వేగంగా జరుగుతోంది. బోర్డు అంచనాల ప్రకారం తెలంగాణలో 63,070 వక్ఫ్ ఆస్తులు ఉన్నాయి. 51,619 వక్ఫ్ ఆస్తులకు రిజిస్ట్రేషన్ ప్రారంభించబడిందని తెలంగాణ వక్ఫ్ బోర్డు అధికారులు వెల్లడించారు. ప్రధాన మసీదులు, అషుర్ఖానాలు సహా 11,451 ఆస్తులు నమోదు కాలేదని తెలిపారు. కేంద్ర వక్ఫ్ చట్టం ప్రకారం దర్గాలు వంటి సంస్థలు ఐదు సంవత్సరాలకు మించి బోర్డు ప్రత్యక్ష నిర్వహణలో ఉండకూడదనే నిబంధన ఉందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సంస్థల నిర్వహణ కోసం కమిటీలను ఏర్పాటు చేయాలని, లేకుంటే ముతవల్లీలను నియమించాల్సి ఉందన్నారు.

# శతాబ్దాల నాటి ఆలయాలకు దశాబ్ద కాలంలోనే పూర్వవైభవం తెచ్చాం

## పుల్లూరు బండకింద స్వామి పాదాలచెంత నుంచే రంగనాయకసాగర్ ద్వారా గోదావరి జలాల పరవళ్లు : మాజీ మంత్రి హరీశ్‌రావు



స్వామి వారిని దర్శించుకున్న మాజీమంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట రూరల్, జనవరి 19, ప్రభాతవార్త :** స్వామి దయతో కాళేశ్వరం ప్రాజెక్టుతో పుల్లూరు బండ కింద స్వామి పాదాల చెంత నుంచే రంగనాయక సాగర్ ద్వారా గోదావరి జలాలు పరవళ్లు తొక్కుతున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో వెలసియున్న శ్రీ స్వయంభూ లక్ష్మీ నృసింహా స్వామి జాతర సందర్భంగా సోమవారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో కాలంతో పని లేదని ఎల్ల కాలం నీళ్లు వస్తనే ఉంటాయన్నారు. స్వామి దయతో కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఈ ప్రాంతం పచ్చగా సస్యశ్యామలంగా విరాజిల్లు తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఎన్నో దేవాలయాలు అభివృద్ధి చేసుకు న్నామన్నారు. కెసిఆర్ హయాంలో యాదాద్రి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించి దేశంలో గొప్పగా తీర్చి దిద్దారని తెలిపారు. శతాబ్దాల కాలం నాటి ఆల యాలకు దశాబ్ద కాలంలోనే పూర్వ వైభ వాన్ని తెచ్చామన్నారు.

పుల్లూరు బండ స్వ యంభూ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రం చాలా గొప్ప దని ఇక్కడ నర సింహ స్వామి స్వయంగా వెలిశారని తెలిపారు. పుల్లూరు బండ క్షేత్రాన్ని బిఆర్ఎస్ హయాంలో రూ. కోట్లతో అభివృద్ధి చేసుకున్నా మన్నారు. వచ్చే జాతర నాటికి చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో ఆలయానికి ధ్వజ స్తంభం, తిరుపతి నుంచి వచ్చిన స్వామి మూల విరాట్ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహిద్దా మన్నారు. పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యా టకంగా ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దుతానని తెలి పారు. కార్యక్రమంలో సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోలుకుంటున్న ఖజానా

## రూ.1,24,911 కోట్లు వసూళ్లు

## పెరిగిన పన్నుల ఆదాయం

## రూ.1,77,204 కోట్ల వ్యయం

## ఆర్థిక లోటు రూ.65,930.31 కోట్లు

## సర్కార్‌కు చేరిన కాగ్ నివేదిక

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఖజానా ఆర్థిక పరిస్థితి క్రమంగా మెరుగుపడుతోంది. తెలంగాణ మొత్తం ఆదాయ వసూళ్లు రూ.1,24,911.19 కోట్లుగా ఉన్నాయి. బడ్జెట్ అంచనాలైన రూ.2,29,720.63 కోట్లలో 54.38 శాతం సాధించాయి. 2024-25లో ఇదే కాలంలో సాధించిన 50.76 శాతం కంటే 3.62 శాతం మెరుగుదల చోటు చేసుకుంది. ఖర్చుల విషయానికొస్తే రూ.1,77,204.16 కోట్లకు చేరుకుంది. ఇది బడ్జెట్ మొత్తంలో 67.25 శాతం. గత సంవత్సరం ఇది 61.87 శాతం కంటే ఎక్కువ. డిసెంబర్ 2025 తో ముగిసిన కాలానికి తెలంగాణ ఆర్థిక స్థితిపై కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ఆదాయ స్థితిలో గణనీయమైన మెరుగుదలను హైలైట్ చేసింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే రసీదులు గణనీయమైన పెరుగుదలను నమోదు చేశాయి. స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, రాష్ట్ర ఎక్సైజ్ సుంకాలు, వస్తు, సేవల పన్ను నుండి బలమైన వసూళ్లతో పాటు, పన్నుయేతర ఆదాయాలలో స్థిరమైన పెరుగుదల నమోదైంది.

కాగ్ నివేదిక ప్రకారం పన్నుల ఆదాయం ఖజానా ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు అతిపెద్ద సహకారిగా కొనసాగుతోంది. రూ.1,13,985.07 కోట్లకు చేరుకున్న పన్నుల ఆదాయం బడ్జెట్‌లో 65.02 శాతంగా (గత ఏడాది 62.07 శాతం) ఉంది. గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ వసూళ్లు రూ.39,004.84 కోట్లకు చేరుకున్నాయి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ ఆదాయం గణనీయంగా పెరిగి రూ.11,304.19 కోట్లతో వార్షిక లక్ష్యంలో 59.22 శాతానికి (41.28శాతం) చేరుకుంది. రాష్ట్ర ఎక్సైజ్ సుంకాలు గణనీయంగా పెరిగి రూ.17,507.01 కోట్ల వసూళ్లతో బడ్జెట్‌లో 63.38 శాతంగా (54.96 శాతం) ఉంది. ఇక పన్నుయేతర ఆదాయం రూ.7,120.53 కోట్లుగా నమోదైంది.

ఇది బడ్జెట్ అంచనాలలో 22.52 శాతం కాగా, గత ఏడాది ఇదే కాలంలో నమోదైన 15.59 శాతం కంటే ఎక్కువ. అయితే గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ మరియు విరాళాలు రూ.3,805.59 కోట్లతో సాపేక్షంగా తక్కువగా ఉన్నాయి.

ఇది వార్షిక అంచనాలో 16.7 శాతానికి మాత్రమే. అంతకుముందు ఇది 22.05 శాతంగా ఉంది. అలాగే మూలధన వసూళ్లు అంచనాలను మించిపోయాయి. బడ్జెట్ అంచనా అయిన రూ.55,116.67 కోట్లకు గాను రూ.65,965.32 కోట్లు సమకూరింది ఇది 119.68 శాతం విజయాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది ఎక్కువగా రుణాలు, ఇతర అప్పుల ద్వారా నమోదై వార్షిక లక్ష్యాన్ని దాటి రూ.65,930.31 కోట్లుగా నిలిచింది.

రెవెన్యూ వ్యయం రూ.1,34,512.21 కోట్లు కాగా, జీతాలు మరియు వేతనాలు సహా ప్రధాన భాగాలు రూ.35,746.99 కోట్లు, వడ్డీ చెల్లింపులు రూ.21,454.17 కోట్లు, పెన్షన్లు రూ.14,126.99 కోట్లు ఖర్చు చేసింది. గతంలో అంచనా వేసిన మిగులు స్థితితో పోలిస్తే డిసెంబర్ 2025 నాటికి రాష్ట్రం రూ.9,601.02 కోట్ల రెవెన్యూ లోటు, ఆర్థిక లోటు రూ.65,930.31 కోట్లుగా ఉంది. రెవెన్యూ వసూళ్లు మెరుగుపడినప్పటికీ, పెరుగుతున్న వ్యయం మరియు అధిక రుణాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని కొనసాగిస్తున్నాయని కాగ్ పేర్కొంది.

# రేపటితో ముగియనున్న టిజి సెట్ దరఖాస్తు గడువు

## ఫిబ్రవరి 22న ప్రవేశపరీక్ష

## 637 స్కూళ్లలో 51,408 సీట్లు

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించే టిజి కామన్ ఎంట్రన్స్ టెస్ట్(టిజి సెట్)-2026 దరఖాస్తు గడువు రేపటి(బుధవారం)తో ముగియనుంది. ఇప్పటి వరకు సుమారు 1.54 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ సంక్షేమ గురుకులాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలతో పాటు 6, 7, 8, 9, 10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి కోసం టిజి సెట్‌ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు గడువు రేపటి(21)తో ముగియనుంది. దరఖాస్తు గడువు పొడిగించబోమని ఎస్సీ గురుకుల సొసైటీ ఇప్పటికే స్పష్టం చేసింది. మే నెలాఖరు నాటికి ప్రవేశాల ప్రక్రియను పూర్తిచేయాలని లక్ష్యంగా ఎస్సీ గురుకులం అధికారులు ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకుల సొసైటీల పరిధిలో 637 పాఠశాలల్లో 5వ తరగతిలో 51,408 సీట్లు అందు బాటులో ఉన్నాయి. అవి కాకుండా 6, 7, 8, 9, 10 తరగతుల్లో బ్యాక్ లాగ్ ఖాళీలు అందుబాటులో ఉన్నాయి. టిజి సెట్ నోటిఫికేషన్‌లో భాగంగా గత యేడాది డిసెంబరు 11 నుంచి ఎస్సీ గురుకులు సొసైటీ దరఖా స్తులు స్వీకరిస్తోంది. ఫిబ్రవరి 22న అన్ని జిల్లాల్లో ప్రవేశపరీక్షను నిర్వ హించ నున్నారు. ఈ యేడాది మార్చిలో ఫలితాలను వెల్లడించనున్నారు.

# స్థానిక నిధి ఆడిటర్లు, రాష్ట్ర ఆడిట్ విభాగాల పాత్ర కీలకం

## ఎన్ఐఆర్‌డిపిఆర్‌లో ఆడిట్ విభాగాల కోసం జాతీయ వర్క్‌షాప్




సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఐఆర్‌డిపిఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ నరేంద్ర కుమార్ తదితరులు

**హైదరాబాద్ (అత్తాపూర్), జనవరి 19, ప్రభాతవార్త :** స్థానిక నిధి ఆడిట్ (ఎల్ఎఫ్ఎ) డైరెక్టరేట్లు, రాష్ట్ర ఆడిట్ విభాగాల కోసం మూడురోజుల జాతీయ వర్క్‌షాప్ సోమవారం రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)లో ప్రారంభ మైంది. ఈ వర్క్ షాప్‌ను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (సిఎజి) మార్గ దర్శకత్వంలో ఇంటర్నే షనల్ సెంటర్ ఫర్ ఆడిట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ (ఐసి ఎఎల్) సహకారంతో సెంటర్ ఫర్ ఇంటర్నల్ ఆడిట్ ఇన్ రూరల్ డెవల ప్‌మెంట్ (సిఐఎఆర్‌డి), ఎన్ఐఆర్‌డిపిఆర్ నిర్వ హిస్తున్నాయి. ఈనెల 21 వరకు జరగనున్న ఈ వర్క్‌షాప్, దేశవ్యాప్తంగా ఉన్న పంచాయతీరాజ్ సంస్థలు (పిఆర్ఐలు), పట్టణ స్థానిక సంస్థల్లో ఆడిట్ వ్యవస్థల ప్రభావం, ఏకరూపత ప్రభావాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టు కుంది. ఎన్ఐ ఆర్‌డిపిఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ నరేంద్ర కుమార్ ప్రసంగించారు. స్థానిక ప్రభుత్వాల్లో జవాబు దారీతనం, పారదర్శకత, ఆర్థిక క్రమశిక్షణను నిర్ధారించడంలో స్థానిక నిధి ఆడిటర్లు, రాష్ట్ర ఆడిట్ విభాగాల కీలక పాత్రను ఆయన నొక్కి చెప్పారు,

స్థానిక ప్రభుత్వ ఆడిట్ వ్యవస్థలను బలోపేతం చేయడంలో రాష్ట్రాలకు మద్దతు ఇవ్వడానికి ఎన్ఐఆర్‌డిపిఆర్ నిబద్ధ తను పునరుద్ఘాటించారు. అనంతరం డిప్యూటీ కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ (స్థానిక ప్రభుత్వ ఆడిట్) మనీష్‌కుమార్ మాట్లాడుతూ.. పిఆర్ఐలు యూఎల్ బిల్లో ఆడిట్ రాజ్యాంగ ఆదేశాన్ని, పారదర్శకత, జవాబుదారీతనాన్ని నిర్ధారిం చడంలో స్థానిక నిధి ఆడిట్ కీలక పాత్రను హైలైట్ చేశారు. పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సుశీల్ కుమార్ లోహాని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్స్, అకౌంటెంట్ జనరల్స్, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ, ఎన్ఐఆర్‌డిపిఆర్, ఐసి ఎఎల్ నుండి సీనియర్ అధికారులు, నిపు ణులు, రాష్ట్ర ఆడిట్, స్థానిక నిధి ఆడిట్ విభాగాల డైరెక్టర్లు/ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం



అంబేద్కర్ విగ్రహం ఎదుట జరిగిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, గుజ్జ కృష్ణ, గణేశాచారి తదితరులు

# మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తే బసిలను మళ్లీ దగా చేయడమే

## బసి జెఎసి ఛైర్మన్ జాజుల ఆగ్రహం

**హైదరాబాద్(సైఫాబాద్), జనవరి 19, ప్రభాతవార్త:** మేడారంలో జరిగిన రాష్ట్ర కేబి నెట్ సమావేశంలో కనీసం బిసి రిజర్వేషన్‌లపై చర్చించకుండా మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని నిర్ణయం తీసుకోవడం మరొకసారి బిసిలను దగా చేయడమేనని బిసి జెఎసి రాష్ట్ర ఛైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసి జెఎసి ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం ఎదుట పెద్దఎత్తున బిసిలు చేసిన ఆందోళనా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే భవిష్యత్‌లో రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకొక తప్పదని హెచ్చరించారు. గ్రామ పంచాయితీ ఎన్నికల తరువాత బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, కల్పించకుండానే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమైందని ఆరోపించారు. మున్సిపల ఎన్నికల్లో బిసిలకు న్యాయం చేయకపోతే ఈ మూడు పార్టీలను బిసి ద్రోహుల పార్టీలుగా ప్రకటిస్తామన్నారు.




సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

# కేంద్ర కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

## రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్

**హైదరాబాద్ (ముషీరాబాద్), జనవరి 19, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ పిలుపునిచ్చారు. సోమవారం కార్మిక కర్షక పోరాట దినాన్ని పురస్కరించుకుని సీఐటియూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో అశోక్‌నగర్ చౌరస్తా నుంచి ఇందిరాపార్కు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో సీఐటియూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్షులు ఎం.దశరథ్ అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమనుద్దేసించి సాగర్, పాలడుగు భాస్కర్ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే విబిజి-రామ్‌జీ 2025 చట్టాన్ని, విత్తన సవరణ చట్టాన్ని, విద్యుత్ సవరణ బిల్లు 2025లను తక్షణమే ఉపసంహరిం చాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అండగా ఉండే యూనియన్స్ లేకుండా చేయాలనే కుట్రలో భాగంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చారని ఆరోపిం చారు. పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే ఫిబ్రవరి 12న కార్మిక, కర్షక మైత్రితో దేశవ్యాప్త సమ్మెలో సకల జనులు పాల్గొని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# నేడు ఉన్నత విద్యామండలి ఇసి మీటింగ్

## అజెండాలో 30కిపైగా అంశాలు

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్(ఇసి) మీటింగ్‌కి నేడు(మంగళవారం) జరగనుంది. ఉదయం 11.30 గంటలకు మాసబ్‌ట్యాంక్‌లో గల ఉన్నత విద్యా మండలి కార్యా లయంలో సమావేశం జరగనుంది. ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిన సమావేశం నేడు జరగనుంది. ఏడాదిన్నర అనంతరం నేడు (శని వారం) సమావేశం జరగనుంది. సమావేశంలో 30కి పైగా అంశాలపై చర్చించనున్నారు. 2026లో జరిగే సెట్స్‌పై కూడా సమావేశంలో చర్చించనున్నారు. ఉన్నత విద్యా మండలి సమావేశంలో 2024 ఆగస్టు చివరి వారంలో జరిగింది. అనంతరం 2024 అక్టోబర్ 17న ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌గా ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. బాలకిష్టారెడ్డి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇప్పటి వరకు ఉన్నత విద్యా మండలి ఈసీ మీటింగ్ జరగలేదు. ఆయన ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి 15 నెలలు పూర్తికావొస్తుంది. ఉన్నత విద్యా మండలి ఈసీ మీటింగ్ జరగక సుమారు ఏడాదిన్నర కావొస్తోంది. ఈ నేపథ్యంలో సాధారణంగా ఈసీలో అనుమతి తీసుకోవల్సిన అంశాలతోపాటు ఆర్థిక అవసరాల కోసం బడ్జెట్ ఆమోదం కూడా తీసుకోవల్సి ఉంటుంది. ఇలా ఏడాదిన్నరలో పలు నిర్ణయాలు తీసుకున్నందున వాటిన్నింటికీ ఈసీలో ఆమోదం తీసుకోవల్సి ఉంటుంది. సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శితోపాటు ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి కూడా ప్రభుత్వం తరపున పాల్గొనాల్సి ఉంటుంది.

# ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలి

## 2010 కంటే ముందు నియామకమైన టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

## బిసిటిఎ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి వెంటనే నోటిఫికేషన్‌ను జారీ చేయా లని బ్యాక్ వర్డ్ క్లాసెస్ టీచర్స్ అసోసి యేషన్(బిసిటిఎ) రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసింది. బిసిటిఎ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం హైదరాబాద్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె కృష్ణుడు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాల న్నారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్, అసోసి యేట్, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు.

బీసీ విద్యార్థులకు ర్యాంకులతో సంబంధం లేకుండా అన్ని ఇంజనీరింగ్ కోర్సులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియం బర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులందరికీ టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. బిసిటిఎ రాష్ట్ర అధ్యక్షులు కె కృష్ణుడు మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు.

పెండింగ్‌లో ఉన్న డీఏలను కూడా విడుదల చేయాలన్నారు. బిసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అందుకోసం కావాల్సిన ఉన్నత చదువును చదవడం కోసం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయిం చాలన్నారు. క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తి వేయాలని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని, అదేవిధంగా బీసీ ఉద్యోగ ఉపాధ్యా యులకు ట్యాక్స్ నుంచి మినహాయింపు ఇప్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కృష్ణన్నని కోరినట్టు తెలిపారు.

సమావేశంలో బిసిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు రాఘవేందర్, కార్యదర్శి ధనంజయ, రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలం వేణు సుభాష్, నల్గొండ జిల్లా అధ్యక్షులు రవికుమార్, జనగామ జిల్లా అధ్యక్షులు యాదగిరి, వనపర్తి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, మహేష్ బాలగోపాల్‌తోపాటు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారని కృష్ణుడు తెలిపారు.



## మహిళా ప్రీమియర్ లీగ్‌లో ఆర్సీబి జోరు

### 61 పరుగులతో గుజరాత్ జైంట్స్‌ను ఓడించిన రాయల్ ఛాలెంజర్స్

వడోదర, జనవరి 19: మహిళా ప్రీమియర్‌లీగ్‌లో ఆర్సీబీ దుమ్మురేపుతోంది. వరుసగా ఐదో మ్యాచ్‌లో కూడా విజయం తన సొంతంచేసుకుంది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుజట్టు ఆరు వికెట్ల నష్టానికి 178 పరుగులుచేసి గుజరాత్ జైంట్స్‌కు 179 పరుగుల భారీ లక్ష్యం విధించింది. అయితే ఛేదనలో తడబడిన గుజరాత్‌జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 117 పరుగులకే పరిమితం అయింది. దీనితో ఆర్సీబీ జట్టు 61 పరుగులతో ఐదో విజయం తమ ఖాతాలో వేసుకుంది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ 20 ఓవర్లను సద్వినియోగంచేసుకుంది. గౌతమి నాయక్ 55 బంతుల్లో ఏడుఫోర్లు ఒక సిక్స్‌తో 73 పరుగులుచేసింది. రిచాఘోష్ 27, స్మృతి మంధాన 26 పరుగులుచేసారు. చివరలో రాధాయాదవ్ 8 బంతుల్లో రెండు ఫోర్లు ఒకసిక్స్‌తోకలిపి రాధాయాదవ్ 17 పరుగులుచేసింది. ప్రేయాంకపాటిల్ రెండు బంతుల్లో రెండుఫోర్లుబాది ఎనిమిది పరుగులుచేసి మెరుపులు మెరిపించారు. ఆరంభంలో గ్రేస్ హారిస్ ఒకటి, జార్జియా ఒకటి పరుగుచేసి విఫలం కావడంతో బెంగళూరు తొమ్మిది పరుగులకే రెండు వికెట్లు నష్టపోయింది. ఈదశలో మంధాన, రాచాఘోష్‌తో కలిసి గౌతమి కీలక భాగస్వామ్యాలు నమోదుచేసింది. గుజరాత్ బౌలర్లలో ఆష్లీన్ గార్డనర్ రెండు, కాష్వీగౌతమ్‌రెండు, రేణుకాసింగ్, సోఫీ డివైన్ ఒక్కోవికెట్ తీసారు. ఛేదనలో గుజరాత్‌కు ఆర్సీబీ షాకులిచ్చింది. ఓపెనర్ బేతమూనీ 3పరుగులకే ఔట్ అయింది. సదర్లీ నక్వర్ 16 పరుగులిచ్చి రెండు వికెట్లుతీసింది. ఐదో బంతికి సోఫీ డెవైన్ వెనక్కిపంపించింది. తరువాత ఓవర్‌లో కనికా అహూజాను లారెన్‌బెల్ డకౌట్ చేసింది. దీనితో ఐదు పరుగులకే గుజరాత్‌మూడు వికెట్లు నష్టపోయింది. చివరివరకూ పోరాడినా గుజరాత్ సక్సెస్‌కు చేరుకోలేకపోయింది.

## రాజీవ్ స్వగృహ ఓపెన్‌ప్లాట్లకు వేలం

### తొర్రూర్, బహదూర్‌పల్లి, కుర్మల్‌గుడల్లోని 137 ప్లాట్లు

### ఫిబ్రవరి 7, 8 తేదీల్లో బహిరంగ వేలం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 19: హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న 137 ఓపెన్ ప్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ నిర్ణయించింది. రంగారెడ్డి జిల్లా తొర్రూర్, కుర్మల్ గుడ, మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాలోని బహదూర్ పల్లి ప్రాంతాల్లో ఇప్పటికే అభివృద్ధి చెంది మౌలిక వసతులతో ఉన్న ప్లాట్లకు ఫిబ్రవరి 7,8 తేదీల్లో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. ఆయా ప్రాంతాలను బట్టి బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరల్లోనే చదరపు గజానికి రూ. 20 వేల నుంచి 30 వేల వరకు అప్ సెట్ ప్రైస్‌తో ఈ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తమ ఆకాంక్షలు, అభిరుచులకు అనుగుణంగా సొంత స్థలంలో ఇంటిని నిర్మించుకోవాలనుకుంటున్న వారికి ఈ ప్లాట్లు చాలా అనుకూలంగా ఉంటాయని గౌతం తెలిపారు. మంచి కనెక్టివిటీతో ఎటువంటి వివాదాలు లేని క్లియర్ టైటిల్, ప్రభుత్వ యంత్రాంగమే ఈ లేవుట్లను అభివృద్ధి చేయడం, కొనుగోలు చేసిన వెంటనే భవన నిర్మాణాలను చేపట్టేందుకు వీలుగా ఉన్న ఈ ప్లాట్లకు మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ ప్రాంతాల్లోని ప్లాట్ల కొనుగోలుకు గతంలో పెద్ద ఎత్తున స్పందన రావడంతో మరోసారి ప్లాట్లను వేలం ద్వారా విక్రయిస్తున్నామని ఆయన తెలిపారు. వీటి కొనుగోలుపై ఆసక్తి ఉన్నవారు నిర్ణీత ధరావతును (ఇఎండి) మీసేవా కేంద్రాల్లో ఆన్ లైన్ /యుపి ఐ ద్వారా చెల్లించవచ్చని, అలాగే డిడి ద్వారా కూడా చెల్లించవచ్చన్నారు. ఓఆర్ఆర్-ఆదిభట్ల, ఐటి క్యారిడార్‌కు సమీపంలోని తొర్రూర్ లే అవుట్ లోని ప్లాట్లకు ఫిబ్రవరి 7, 8 వ తేదీ న, ఓఆర్ఆర్ సమీపంలోని బహదూర్ పల్లి, శంషాబాద్ ఎయిర్ పోర్టుకు దగ్గర్లో ఉన్న కుర్మల్ గుడ ప్రాంతాల్లోని ప్లాట్లకు ఫిబ్రవరి 8 వ తేదీ మధ్యాహ్నం బహిరంగ వేలం నిర్వహిస్తామని తెలిపారు. అందుబాటులో ని ప్లాట్లు-తొర్రూర్ - 105 ప్లాట్లకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నారు. చదరపు గజానికి కనీస ధర (అప్ సెట్ ప్రైస్) రూ. 25 వేలు కాగా ఇవి 200 -500 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నాయి. బహదూర్ పల్లి - 12 ప్లాట్లు ఉన్నాయి. 200-1000 చ.గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ లేవుట్ లోని కార్నల్ ప్లాట్ కు చదరపు గజానికి కనీస ధర రూ.30 వేలుగాను, ఇతర ప్లాట్లకు రూ.27 వేలుగాను నిర్ధారించారు. కుర్మల్ గుడ - 20 ప్లాట్లు 200-300 చ.గజాల విస్తీర్ణంలో ఉండగా చదరపు గజానికి రూ.20 వేలు కనీస ధరగా నిర్ధారించి బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తున్నారు. దరఖాస్తుకు ఆఖరు తేదీలు- తొర్రూర్ ప్రాంతంలోని ప్లాట్ల కొనుగోలుకు ఆసక్తి చూపే వారు రూ. 2 లక్షల ధరావతుతో ఫిబ్రవరి 6 తేదీ లోగా, బహదూర్ పల్లిలోని ప్లాట్లకు రూ.3 లక్షలు, కుర్మల్ గుడ లోని ప్లాట్లకు రూ.2 లక్షల ధరావతుతో ఫిబ్రవరి 7 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.



## వరల్డ్ కప్‌కు పాకిస్థాన్ బోణీ

### స్కాట్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపు

న్యూఢిల్లీ, జనవరి 19, ప్రభాతవార్త: అండర్ 19 ప్రపంచకప్-2026లో పాకిస్థాన్ బోణీ కొట్టింది. స్కాట్లాండ్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో పాక్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ 49.1 ఓవర్లలో 187 పరుగులకే కుప్పకూలింది. స్కాట్లాండ్ ఇన్నింగ్స్‌లో 37 పరుగులు చేసిన థామస్ నైట్ టాప్ స్కోరర్ కాగా, లోయర్ ఆర్డర్ ఆటగాళ్లు ఫిన్లే జోన్స్ (33), ఓల్లీ జోన్స్ (30), మను సరస్వత్ (25), రోరి గ్రాంట్ (21), ఫిన్లే కార్టర్ (12) రెండంకెల స్కోరులన చేశారు. ఏడో వికెట్‌కు సరస్వత్, ఫిన్లే జోన్స్ 58 పరుగులు జోడించడంతో స్కాట్లాండ్ ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది. అలీ రజా (10-0-37-4) అద్భుతమైన బౌలింగ్‌తో స్కాట్లాండ్ పతనాన్ని శాసించాడు. మొమిన్ కమర్ 3 వికెట్లతో సత్తా చాటగా, మొహమ్మద్ సయ్యమ్, అబ్దుల్ సుభాన్ తో వికెట్ తీశారు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన పాకిస్థాన్ ఆచితూచి ఆడి 43.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. ఉస్మాన్ ఖాన్ (75), అహ్మద్ హుసేన్ (47) పాక్ గెలుపులో కీలకపాత్ర పోషించారు. కెప్టెన్ ఫర్హాన్ (18 నాటౌట్) పాక్‌ను గెలుపు తీరాలు దాటించాడు. పాక్ ఇన్నింగ్సలో అలీ హసన్ బలోచ్ 15, స్టార్ బ్యాటర్ సమీర్ మిన్హాస్ 28 పరుగులు చేశారు. స్కాట్లాండ్ బౌలర్లలో ఓల్లీ జోన్స్, సరస్వత్ తలో 2 వికెట్లు తీశారు.

# కేస్లాపూర్‌లో వైభవంగా ప్రారంభమైన నాగోబా జాతర

### శాస్త్రోక్తంగా మహాపూజ నిర్వహించిన మెస్రం వంశీయులు

### జాతరను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎంపి, ఎమ్మెల్యేలు

### నాగోబా దేవతకు హారతి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్న ప్రముఖులు



ఆదిలాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో గిరిజనుల ఆరాధ్య దైవమైన నాగోబా జాతర, పుష్యమాస అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. మెస్రం వంశీయులు పవిత్ర గంగాజలంతో నాగోబా దేవతకు అభిషేకం చేసి, కొత్త కుండల్లో వండిన నైవేద్యాలను సమర్పించి శాస్త్రోక్తంగా మహాపూజ నిర్వహించారు.

అనంతరం జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు నాగోబా దేవతకు హారతి ఇచ్చి జాతరను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు కేస్లాపూర్ నాగోబా జాతర ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని అన్నారు. మెస్రం వంశీయులు వందల కిలోమీటర్లు పాదయాత్ర చేసి పవిత్ర గంగాజలంతో నాగోబాను అభిషేకించడం వారి అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జాతరను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. గిరిజన గూడల్లోని ప్రతి కుటుంబంపై నాగోబా దేవత ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షి ంచారు.

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, నాగోబా జాతర కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాకుండా గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ నెల 22న జరగనున్న దర్బార్ కార్యక్రమంలో గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, తెలంగాణలో రెండో అతిపెద్ద జాతరగా పేరుగాంచిన నాగోబా జాతరకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని తెలిపారు. భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు దేవాలయ పరిసరాల్లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, గిరిజనుల ఆచార వ్యవహారాలకు నాగోబా జాతర ఒక ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలు ఏర్పాటులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. గత సంవత్సరం దర్బార్‌లో స్వీకరించిన అర్జీల పరిష్కారానికి ఇప్పటికే చర్యలు చేపట్టామని, ఈ నెల 22న నిర్వహించనున్న దర్బార్ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో జాతరను జరుపుకోవాలని కోరారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, జాతర సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. సీసీ కెమెరాల నిఘాతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు.

అంతకుముందు మెస్రం వంశీయులు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి నాగోబా దేవత చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీవో యువరాజ్ మర్మాట్, వివిధ శాఖల అధికారులు, మెస్రం వంశీయుల పీఠాధిపతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిరిసిల్ల మెగా పవర్‌లూమ్ క్లస్టర్ మంజూరులో జాప్యం

### తెలంగాణ చేనేతలపై కేంద్రానిది రాజకీయ కక్షే

### కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్‌కు కెటిఆర్ లేఖ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 19: సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరులో కేంద్ర ప్రభుత్వం కావాలనే జాప్యం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆరోపణ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. ఇది కేవలం నిరక్ష ్యం కాదని, తెలంగాణపై ఉద్దేశపూర్వక వివక్షేనని లేఖలో ఆయన ఆరోపించారు. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ కావాలన్న డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, దీనిపై పదేళ్లుగా నిరంతరం పోరాడుతున్నామని గుర్తు చేశారు. కేంద్ర బృందాలే అన్ని అర్హతలు ఉన్నాయని నిర్ధారించినా ఫైళ్లను పక్కన పెట్టడమేంటని ప్రశ్నించారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయ లాంటిదని, ఈ ప్రాంతం 30 వేలకు పైగా పవర్ లూమ్స్‌తో వేలాది కుటుంబాల జీవనాధారమని కేటీఆర్ తెలిపారు. తక్కువ సామర్థ్యం ఉన్న ప్రాంతాలకు క్లస్టర్లు ఇచ్చి, సిరిసిల్లను విస్మరించడం ప్రాంతీయ వివక్షకు నిదర్శనమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవసరమైన భ ూమి, విద్యుత్, నీరు, అనుమతులు అన్నీ సిద్ధం చేసిందని గుర్తుచేశారు. 'మేక్ ఇన్ ఇండియా' అంటూ నినాదాలు ఇచ్చే కేంద్రం, నిజంగా సామర్థ్యం ఉన్న సిరిసిల్లకు మద్దతు ఇవ్వకపోవడం ద్వంద్వ నీతేనన్నారు. వచ్చే కేంద్ర బడ్జెట్‌లోనైనా సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను ప్రకటించి పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ఫైళ్లను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు.

తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత క? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిరక్ష ్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు, రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుంద్ది అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జనంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు

### సిఎం రేవంత్‌రెడ్డిపై అదనపు డిజిపి మహేశ్ భగవత్‌కు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఫిర్యాదు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 19: ఓటుకు నోటు కేసుతో.. టిడిపి పతనానికి బీజం వేసింది సిఎం రేవంత్‌రెడ్డినే అని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ తెలిపారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా రేవంత్ వ్యాఖ్యలు చేస్తున్నారని దాసోజు శ్రవణ్, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిజిపి మహేష్ భగవత్ కు రేవంత్ పై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ ను 100 అడుగుల భూమిలోకి తొక్కిపెట్టాలని అప్రజాస్వామికంగా మాట్లాడారని, బిఆర్ఎస్ దిమ్మెలను టిడిపి నాయకులు కూలగొట్టాలని పిలుపునిచ్చారని మండిపడ్డారు.

బిజెపి-టిడిపితో చీకటి రాజకీయాలు చేస్తూ తెలంగాణ అస్థిత్వాన్ని రేవంత్ దెబ్బతీస్తున్నారని, రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని బిఆర్ఎస్ నేతల డిమాండ్ చేశారని దాసోజు శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. అదనపు డిజిపిని కలిసిన వారిలో ఎమ్మెల్సీ శ్రవణ్‌తో పాటు ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, పార్టీ నాయకులు యాదగిరిగౌడ్ తదితరులు ఉన్నారు.



సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సభలో మాట్లాడుతున్న సీనియర్ జర్నలిస్టు డాక్టర్ సంజయ్ బారు

## దేశంలో పెరిగిపోయిన కార్పొరేట్ మీడియా

### సీనియర్ జర్నలిస్టు డాక్టర్ సంజయ్ బారు

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: దేశంలో కార్పొరేట్ మీడియా పెరిగిందని, పెత్తనమంతా యాజమాన్యాల చేతుల్లోకి వెళ్లాయని సీనియర్ జర్నలిస్టు డాక్టర్ సంజయ్ బారు అన్నారు. వయోధిక పాత్రికేయ సంఘం ఆధ్వరయంలో 'అనుభవాలుజ్ఞాపకాలు' అనే అంశంపై సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తన 13 ఏండ్ల వయస్సులోనే జర్నలిజాన్ని ప్రారంభించానని, మూడు పేజీల కుటుంబ మాసపత్రికను నడిపానని గుర్తు చేశారు. పాఠశాలకు వెళ్లే రోజుల్లోనే తాను పాత్రికేయుడిని కావాలని నిర్ణయించుకున్నానని, కళాశాలకు వెళ్తూ వివిధ పత్రాలకు వ్యాసాలు పంపించానని తెలిపారు.

1985 దశకంలో ఓ సారి ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా వ్యాసాన్ని రాస్తే ఓ పత్రిక ప్రచురించ లేదని, దీంతో అప్పటి నుంచి ఆ పత్రికకు వ్యాసాలు పంపడం మాని వేశానన్నారు. ఆ తర్వాత ఎకనామిక్ టైమ్స్ చేరి వ్యాసాలు రాయడం ప్రారం భించానని, ఆ తర్వాత ఎడిటర్ స్థాయికి ఎదిగానని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం మీడియా అనేది కార్పొరేట్ వ్యవస్థ చేతుల్లో ఉందని, అదాని, అంబానీ లాంటి వారు మీడియా సంస్థలను నిర్వహిస్తున్నారన్నారు. ఎలాంటి వార్తలు రావాలన్న యాజమాన్యం పెత్తనం ఉంటుందని, స్వతంత్రంగా పోయే అవకాశం ఉండదన్నారు. గడిచిన 25 సంవత్సరాల్లో మీడియాలో మహిళల సంఖ్య పెరిగిందని, అది మరింత పెరుగాలని ఆకాంక్షి ంచారు. కేంద్ర సమాచార హక్కు పూర్వ కమిషనర్ డాక్టర్ మాడభూషి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో వయోధిక పాత్రికేయ సంఘం అధ్యక్షులు దాసు కేశవరావు, కార్యదర్శి కె. లక్ష ్మణ్ రావు, ఉడయవర్లు తదితరులు పాల్గొన్నారు.

### బొగ్గు కుంభకోణం నుంచి దృష్టి మళ్లించేందుకే

## హరీశ్‌రావుకు నోటీసులు: కెటిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 19: బొగ్గు కుంభకోణం నుండి దృష్టి మళ్లించేందుకే హరీష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు పంపారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రమారావు అన్నారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ ను సమర్థంగా ఎదుర్కొంటామని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు కొట్టేసిన కేసుతో మళ్లీ డ్రామా చేస్తున్నారు రేవంత్ బావమరిది సుజన్ రెడ్డి స్కామ్ బయటపడటంతో ముఖ్యమంత్రిలో వణుకు మొదలైందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు హరీష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ అంశంలో నోటీసులు ఇచ్చారని తారకరామారావు విమర్శించారు. రాజకీయ వేధింపులే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ పాలన సాగిస్తోందని కేటీఆర్ ధ్వజమెత్తారు అవినీతి ఆరోపణల నుంచి తప్పించుకోవడానికి ప్రతిపక్ష నేతలపై బురద చల్లడం, నోటీసులతో బెదిరించడం ఈ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీష్ రావు తెలంగాణ ఉద్యమం నాటి నుండి నేటి వరకు నిరంతరం ప్రజల కష్టాల్లో తోడున్న నాయకుడని, అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో ఆయన చూపిస్తున్న చొరవను చూసి రేవంత్‌రెడ్డికి వణుకు పుడుతోందని అన్నారు. అందుకే రాజకీయంగా ఎదుర్కోలేక, పాతవడిపోయిన కేసులతో ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని పేర్కొన్నారు. గత 24 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే ఈ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, తమకు చట్టంపైన, న్యాయస్థానాలపైన పూర్తి గౌరవం ఉందని కేటీఆర్ తెలిపారు. ఏ విచారణకైనా తాము సిద్ధమని స్పష్టం చేస్తూనే.. నోటీసులతో ప్రతిపక్ష గొంతు నొక్కాలని చూడటం భ్రమ మాత్రమేనని రేవంత్‌ను ఆయన హెచ్చరించారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా ప్రజల పక్షాన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వేటాడటం ఆపేది లేదని, కుంభకోణాలను బయటపెడుతూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## న్యూజిలాండ్‌తో వన్‌డే సిరీస్ ఓటమిపై సివి ఆనంద్ ట్వీట్ వైరల్

### భారత్ క్రికెట్‌లో ఏం జరుగుతోందంటూ సూటిప్రశ్న

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: మొన్నటి తరం అండర్ 19 క్రికెటర్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో కీలకంగా వున్న రాష్ట్ర హోం శా ఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వి ఆనంద్ న్యూజీలండ్‌తో భారత జట్టు వన్ డే సీరిస్ ఓడిపోవడంపై ఘాటుగా స్పందించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎక్స్‌లో చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. న్యూజీలండ్‌తో వన్‌డే సీరిస్ ఓడిపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు ఆవేదన చెందారు. అసలు బారత క్రికెట్‌లో ఏం జరుగుతోందంటూ ఆయన ప్రశ్నించారు. వన్ డే సీరిస్‌ను న్యూజీలండ్ చే తిలో ఓడిపోవడం భారత్‌లో భారత్‌కు ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో స్పందించిన ఆనంద్ అంతకు ముందు ఇదే న్యూజీలండ్ చేతిలో టెస్ట్ సీరిస్ ను 3.0 తేడాతో ఓడిపోయామని గుర్తు చేశారు. వైట్‌వాష్ అవడం ఆవేదనను మిగిల్చిందని ఆయన తెలిపారు. ఇప్పుడు వన్ డే సీరిస్‌ను 2.1 తే డాతో ఓటమి చెందడం మరింత కలచి వేసిందని ఆయన తెలిపారు. ప్రపంచంలో అత్యంత ధనిక క్రికెట్ బోర్డు మనది. టి.20, వన్‌డేలు, లాంగ్ ఫార్మాట్‌లను కవర్ చేస్తూ ఏడాది పొడవునా దేశవాళి క్రికెట్ కొనసాగే వ్యవస్థ మనకు వుంది. ఇందు కోసం అపారమైన ప్రతిభావంతులు అందుబా టులో వున్నారు. అయినా మధ్యలో ఒక టి20 ప్రపంచ కప్ గెలవడం మినహా అన్నీ వరుసగా ఓడిపోతున్నామని ఆయన వెల్లడించారు. దీనికి కార ణం ఐపిఎల్ డబ్బా...? ఆటగాళ్లలో టెంపర్‌మెంట్ లోపమా...? పక్షపాతంతో కూడిన సెలక్షన్లా...? లేక గౌతం గంభీర్ కోచ్‌గా వుండడమా...? అ ని ఆనంద్ ట్వీట్ చేశారు. ఆనంద్ ట్వీట్‌పై నెటిజన్లు తమదైన శైలిలో స్పందించారు. సెలక్షన్లలో లోపంతో పాటు ఐపిఎల్ డబ్బుల వల్ల ఆటగాళ్లలో టెంపర్‌మెంట్ లోపించిందని వారు తెలిపారు.

## సింగరేణి నైనికోల్ బ్లాక్ టెండర్లపై సిబిఐ విచారణ జరిపించాలి

### సిఎం, మంత్రుల మధ్య వాటాల పంచాయితీ నడుస్తోంది: హరీశ్‌రావు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 19: తెలంగాణలో సీఎం, మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. సింగరేణి నైనీ కోల్ బ్లాక్‌లోనూ ఇదే జరిగిందని, వాటాల పంచాయతీ వచ్చి కొట్టుకునే పరిస్థితి వచ్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంట్రాక్టు సైట్ విజిట్ పద్దతి మన రాష్ట్రంలో లేదు, దేశంలో లేదు. వెస్టన్ కోల్ ఫీల్డ్, కోల్ ఇండియాలో కూడా లేదు అని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. .రేవంత్ ప్రభుత్వం వచ్చాక 2024లో సైట్ విజిట్ విధానం తెచ్చారు. ఈ విధానం వచ్చాక మొదటి లబ్ధిదారులు రేవంత్ బామ్మర్ది సుజన్ రెడ్డి ఆయన కంపెనీ శోదా కన్స్‌స్ట్రక్షన్ కే ఈ సర్టిఫికేట్ వచ్చాక మొదటి టెండర్ దక్కింది అని చెప్పారు. ఈ విధానం వచ్చాక సింగరేణిలో ఆరు టెండర్లు కూడా ప్లస్ 7 పర్సంటేజ్ కు టెండర్లు వారి అనుయాయకులకు కట్టబెట్టారన్నారు. 'ఎనీ ఓటీ కోల్ బ్లాక్ టెండర్ మన దేశంలో ఎక్కడ జరిగినా మైనస్ 10 నుంచి మైనస్ 22 శాతానికి పోతుంది. గతంలో సింగరేణి మైనస్ 7, మైనస్ 8, మైనస్ 10, మైనస్ 20 పోతుండే. మైనస్ 10 టు మైనస్ 20 ఎక్కడైనా ఉంటుంది. రేవంతు వచ్చాక కొత్త విధానం తెచ్చాక అన్ని టెండర్లు ప్లస్ 7 నుంచి ప్లస్ 10 శాతానికి పోతున్నాయి. డిప్యూటీ సిఎం భట్టి కేవలం నైనీ టెండర్లు మాత్రమే రద్దు చేస్తాం అన్నరు. మరి మిగతా వాటి సంగతి ఏమిటి? అని ప్రశ్నించారు. ఆన్ లైన్ టెండర్ల ద్వారా దేశంలో ఎవరైనా వేయొచ్చు, కానీ సైట్ విజిట్ విధానంలో ముందే వెళ్లి సైట్ విజిట్ చేసి సింగరేణి నుంచి సర్టిఫికేట్ తెచ్చుకోవాలి. అంటే ఈ విధానంలో ఎవరు ముందుగానే టెండర్ వేస్తున్నారో తెలుసుకొని, బెదిరించి, బయపెట్టి వారికి టెండర్ దక్కకుండా చేసి తమ అనుయాయకులకు ప్లస్ 7 నుంచి ప్లస్ 20 శాతానికి కట్టబెట్టి, కమీషన్లు కొల్లగొట్టారు.. నైనీ బ్లాక్ లో ఇదే జరిగిందని పేర్కొన్నారు. వాటాల పంచాయతీ వచ్చి కొట్టుకునే పరిస్థితి వచ్చింది. కోల్ ఇండియా, వెస్టన్ కోల్ బ్లాక్ లో లేని విధానం సింగరేణిలో ఎందుకు అనే దానిపై అనేక ఫిర్యాదులు వచ్చాయి అని పేర్కొన్నారు. రెండో కోణం ఏమిటంటే.. గతంలో ఇదే సింగరేణిలో బిఆర్ఎస్ సమయంలో ఉన్న టెండర్లు రద్దు చేసి, వాటినే తమ అనుయాయులకు కట్టబెట్టారు. అప్పుడు కాంపిటీటివ్ విధానంలో ఇచ్చిన టెండర్లు రద్దు చేసి ఇప్పుడు ప్లస్ 7 మీద టెండర్లు కట్టబెట్టారు. గతంలో వెంకటేషన్ కని అనే టెండర్ బిఆర్ఎస్ హయాంలో మైనస్ 7 ఉంటే, ఇప్పుడు ప్లస్ 7మీద రీ టెండర్ చేసి కట్టబెట్టారు అని పేర్కొన్నారు. ఎస్ ఆర్ పీ ఎసీ టూ శ్రీరాంపూర్ అనే మైనస్ 7 టెండర్ రద్దు చేసి, ప్లస్ 7లో అప్పగించారు. ఎస్ ఆర్ పీ ఓసీ టూ విస్తరణ 2025 టెండర్ మూడు సార్లు వాయిదా వేసారు. డీల్ సెట్ కాక. మళ్లీ వారి అనుయాయులకు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చీటికి మాటికి సెట్ అంటున్నవు, నీకు నిజాయితీ ఉంటే దమ్ముంటే సీబీఐ విచారణకు అనుమతించు. అన్ని వివరాలు అందించేందుకు నేను సిద్ధంగా అని సవాల్ చేశారు. రేవంత్ రెడ్డి, బిజేపీ అక్రమ సంబంధం లేకుంటే, చీకటి ఒప్పందం లేకుంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని కిషన్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.. రెండేళ్ల నుంచి సింగరేణికి రెగ్యులర్ సీఎండీ లేదు. ఇంచార్జిని పెట్టి ఇలాంటి అడ్డగోలు వ్యవహారాలు చేస్తున్నారు. అన్ని టెండర్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. సైట్ విజిట్ విధానం శాశ్వతంగా రద్దు చేయాలని, సింగరేణికి సీనియర్ అర్హత కలిగిన సీఎండీని పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సింగరేణి టెండర్ల విషయంలో సీఎం, భట్టి, కోమటి రెడ్డి మధ్య వాటాల పంచాయతీ కాదా? మధ్యలో ఐఏఎస్, జర్నలిస్టులు బలి పశువులు అయ్యారు. తన్నుకు చచ్చింది నిజం, వాటాల కోసం కొట్టుకున్నది నిజం ఇందులో జర్నలిస్టులు, ఐఏఎస్ లో ఏం పాపం చేసారు అని ప్రశ్నించారు.

# బిజెపి,ఆర్ఎస్ఎస్‌ది అధికార కేంద్రీకరణ, కాంగ్రెస్‌ది వికేంద్రీకరణ

## ఇరుపార్టీలకు తీవ్ర సైద్ధాంతిక వ్యత్యాసముంది, ప్రజల స్వేచ్ఛ కోసం పోరాటం కొనసాగిస్తాం: రాహుల్ గాంధీ





**కొచ్చి, జనవరి 19:** బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్ర సైద్ధాంతిక వ్యత్యాసముందని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. బిజెపి- ఆర్ఎస్ఎస్ అధికార కేంద్రీకరణను విశ్వసిస్తే, కాంగ్రెస్ వికేంద్రీకరణకు గట్టిగా కట్టుబడి ఉందన్నారు. 'వారు భాగస్వామ్యాన్ని కాదు, విధేయతను కోరుకుంటున్నారు. వారు ప్రజల గొంతు వినడానికి ఇష్టపడరు' అని అధికార పక్షంపై ఆరోపణలు గుప్పించారు. దేశ సంపదను, ఆస్తులను కొన్ని కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకరించడానికి వారు 'మౌన సంస్కృతిని' ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. సోమవారం కొచ్చిలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) నిర్వహించిన భారీ మహా పంచాయతీ సభలో మాట్లాడుతూ, డిసెంబర్ 2025 స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించిన సుమారు 7,800 మంది కాంగ్రెస్ ప్రతినిధులను అభినందించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇది ఆత్మవిశ్వాసాన్ని నింపిందని పేర్కొన్నారు. ఈ తీర్పును 'అద్భుతమైన విజయం'గా అభివర్ణిస్తూ, రాజ్యాంగాన్ని పరిరక్షించడం అనేది క్షేత్రస్థాయి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో విడదీయరానిదని రాహుల్ గాంధీ అన్నారు. 'మనం రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటే, మనం మూడవ స్థాయి పాలనను పరిరక్షించాలి.అక్కడే మీరు విజయం సాధించారు' అని స్థానిక స్వపరిపాలన సంస్థలకు అధికారం కల్పించే 73వ, 74వ రాజ్యాంగ సవరణలను కాంగ్రెస్ రూపొందించిందని గుర్తుచేశారు. ఈ తరుణంలో ప్రముఖ రచయిత్రి డాక్టర్ లీలావతికి ప్రియదర్శిని సాహిత్య అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ, దేశమంతటా మౌనం వ్యాప్తిస్తోందని డాక్టర్ లీలావతి ఆందోళన వ్యక్తం చేశారని గుర్తు చేస్తూ, కేరళ గొంతును ఎవరూ అణచివేయలేరని తాను వందశాతం ఖచ్చితంగా చెప్పగలనన్నారు. రాబోయే ఎన్నికలు కేరళ గట్టిగా మాట్లాడుతుందని చూపిస్తాయన్నారు. ప్రజల స్వేచ్ఛ కోసం కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాటం కొనసాగిస్తుందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని రాహుల్‌గాంధీ పునరుద్ఘాటించారు.

# ప్రియురాలిని దహనం చేసిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి



**ఝాన్సీ(యుపి), జనవరి 19:** ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీలో అత్యంత దారుణమైన ఘటన వెలుగుచూసింది. సహజీవనం చేస్తున్న మహిళను ఓ రిటైర్డ్ రైల్వే ఉద్యోగి కిరాతకంగా హత్య చేశాడు. ఆతర్వాత ఆధారాలు లేకుండా చేసేందుకు మృతదేహాన్ని ముక్కలుగా చేసి, ఓ ఇనుప పెట్టెలో పెట్టి రోజుల తరబడి కాల్చేశాడు. చివరకు ఆ పెట్టెను తరలిస్తుండగా ఆటో డ్రైవర్‌కు వచ్చిన అనుమానంతో ఈ ఘోరం బయటపడింది. ఝాన్సీకి చెందిన రామ్ సింగ్ పరిహార్ (64) అనే రిటైర్డ్ రైల్వే ఉద్యోగి ప్రీతి (35) అనే మహిళతో గత ఆరేళ్లుగా సహజీవనం చేస్తున్నాడు. డబ్బు విషయంలో వారిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో జనవరి 8వ తేదీన ప్రీతిని హత్య చేసిన పరిహార్ మృతదేహాన్ని అద్దె ఇంట్లో ఉంచి, ఆనవాళ్లు లేకుండా చేసేందుకు ప్రయత్నించాడు. మృతదేహాన్ని ముక్కలుగా చేసి, రోజూ కొన్ని భాగాలను ఓ పెద్ద ఇనుప పెట్టెలో పెట్టి కాల్చడం మొదలుపెట్టాడు. శనివారం రాత్రి, మిగిలిన శరీర భాగాలు, కాలిపోయిన ఎముకలు ఉన్న పెట్టెను తన రెండో భార్య ఇంటికి తరలించేందుకు ఓ లోడర్ ఆటోను మాట్లాడుకున్నాడు. అయితే, పెట్టె నుంచి వస్తున్న తీవ్రమైన దుర్వాసన, కారుతున్న ద్రవాలతో అనుమానం వచ్చిన ఆటో డ్రైవర్ పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు వచ్చేలోపే ప్రధాన నిందితుడు రామ్ సింగ్ అక్కడి నుంచి పరారయ్యాడు.

# 18.3 ట్రిలియన్ డాలర్లకు పెరిగిన బిలియనీర్ల సంపద




**దావోస్, జనవరి 19:** ప్రపంచంలోని అపర కుబేరుల సంపద గత ఏడాది రికార్డు స్థాయికి చేరిందని, ఇది అత్యంత ప్రమాదకరమైన రాజకీయ పరిణామాలకు దారితీస్తుందని స్వచ్ఛంద సంస్థ ఆక్స్‌ఫామ్ హెచ్చరించింది. దావోస్‌లో జరగనున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఈఎఫ్) సదస్సు ప్రారంభానికి ముందు తన వార్షిక నివేదికలో సంచలన విషయాలను వెల్లడించింది. ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం ప్రపంచ కుబేరుల మొత్తం సంపద 18.3 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. ముఖ్యంగా అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే వీరి సంపద 16.2 శాతం పెరిగింది. చరిత్రలో మొదటిసారిగా ప్రపంచంలో బిలియనీర్ల సంఖ్య 3,000 దాటిందని పేర్కొంది.

# ఓస్లో చేరిన మచాడో సాహసకృత్యం వైరల్

**కారకాస్, జనవరి 19:** వెనిజువెలా ప్రభుత్వ కళ్లుగప్పి, దేశం విడిచి పారిపోయిన ప్రతిపక్ష నేత,మరియా కొరినా మచాడో సాహసోపేత పలాయనానికి సంబంధించిన వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. నార్వేలోని ఓస్లోలో జరిగే నోబెల్ బహుమతి ప్రదానోత్సవానికి హాజరయ్యేందుకు ఆమె దేశం విడిచి వెళ్లాలని నిర్ణయించుకుని 'ఆపరేషన్ గోల్డెన్ డైనమైట్'లో భాగంగా మచాడో విగ్‌తో మారువేషం ధరించి, కారకాస్‌లోని ఓరహస్య ప్రాంతంనుంచి బయలుదేరారు.మార్గమధ్యంలో సుమారు 10సైనిక చెక్‌పోస్టులనుదాటుకుని ఓ మారుమూల చేపలరేవుకు చేరుకున్నారు. అక్కడ నుంచి ఓ చిన్న పడవలో కరీబియన్ సముద్రంలోకి ప్రయాణమయ్యారు.ఆ సమయంలో వాతావరణం అత్యంత ప్రతికూలంగా మారింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో గ్రేబుల్ రెస్క్యూ బృందం ఆమెను తమ నౌకలోకి సురక్షితంగా చేర్చింది. అక్కడి నుంచి ఆమెను కురకావో దీవికి, ఆ తర్వాత ప్రైవేట్ విమానంలో ఓస్లోకు తరలించారు. అప్పటికే ఆమె కుమార్తె తన తరఫున నోబెల్ బహుమతిని స్వీకరించగా, ఆ తర్వాత మచాడో కార్యక్రమంలో ప్రత్యక్షమయ్యారు.

# అమెరికాపై 'ట్రేడ్ బజూకా' ప్రయోగానికి ఇయు సిద్ధం

**బ్రెస్సెల్స్, జనవరి 19:**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి ఎదురవుతున్న టారిఫ్ బెదిరింపులను ఎదుర్కొనేందుకు ఐరోపా సమాఖ్య (ఈయూ) సిద్ధమవుతోంది. గ్రీన్‌లాండ్ అంశంలో తమపై ఒత్తిడి తెచ్చేందుకు ట్రంప్ ప్రయత్నిస్తుండటంతో 'యాంటీకోయెర్షన్ ఇన్‌స్ట్రుమెంట్'ను ప్రయోగించేందుకు సిద్ధమవుతోంది. ఈ పరిణామం అమెరికా-ఈయూ మధ్య వాణిజ్య సంబంధాలను మరింత ఉద్రిక్తంగా మార్చింది. ఏదైనా దేశం ఆర్థికంగా బెదిరింపులకు పాల్పడితే, వారిపై వాణిజ్యపరమైన ఆంక్షలు విధించేందుకు 'యాంటీ కోయెర్షన్ ఇన్‌స్ట్రుమెంట్'ను 2023లోఈయూ రూపొందించింది. దీనిని 'ట్రేడ్ బజూకా'అని కూడా పిలుస్తారు. ఇప్పటివరకు దీనిని ఎప్పుడూ ఉపయోగించలేదు. రాబోయే రోజుల్లో దావోస్‌లో జరిగే సమా వేశంలో ఈఅంశంపై కీలకచర్చలు జరిగే అవకాశం ఉంది.



# కర్ణాటకలో డిజిపి స్థాయి అధికారి ఛాంబర్‌లోనే రాసలీలలు

## వివాదంలో చిక్కిన అధికారి కె.రామచంద్రరావు


**బెంగళూరు, జనవరి 19:**కర్ణాటకలో డీజీపీ స్థాయి అధికారి కె.రామచంద్రరావు తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. ఓ మహిళతో రాసలీలల వీడియోలు వైరల్ అయి పెనుదుమారం రేపుతున్నాయి. తన కార్యాలయంలోనే ఓ మహిళతో అభ్యంతరకర రీతిలో ప్రవర్తించినట్లు ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోమవారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఆరోపణలను రామచంద్రరావు ఖండించారు. అవన్నీ మార్ఫింగ్ చేసిన వీడియోలని స్పష్టం చేశారు. గతంలో గోల్డ్ స్మగ్లింగ్ కేసులోనూ రామచంద్రరావుపై ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో అరెస్టయిన నటి రన్యా రావుకు ఈయన సవతి తండ్రి. ఈ కేసు నేపథ్యంలో 2025 మార్చిలో ప్రభుత్వం ఆయన్ను నిర్బంధ సెలవుపై పంపించి, ఇటీవలే తిరిగి విధుల్లోకి తీసుకుంది. ప్రస్తుతం ఆయన సివిల్ రైట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ డీజీపీగా పనిచేస్తున్నారు. కాగా, ఈ వీడియోల వ్యవహారంపై న్యాయవాదిని సంప్రదించి తదుపరి చర్యలు తీసుకుంటానని రామచంద్రరావు మీడియాకుతెలిపారు. ఈ వివాదంపై వివరణఇచ్చేందుకు రామచంద్రరావు సోమవారం హోంమంత్రి జి. పరమేశ్వర కార్యా లయానికి వెళ్లారు. అయితే,ఆయనతో భేటీకి మంత్రి నిరాకరించినట్లు సమాచారం. ఈపరిణామంపై ముఖ్యమంత్రి సిద్దరామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని,ఘటనపై పూర్తి నివేదిక సమర్పించాలని హోంశాఖను ఆదేశించారని తెలిసింది.

# సమయం ఆసన్నమైంది.. గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ కీలక పోస్ట్



**వాషింగ్టన్, జనవరి 19:** వనరుల పరంగా ఎంతో కీలక దీవి అయిన గ్రీన్‌లాండ్‌ను చేజిక్కించు కుంటామంటూ ట్రంప్ చేస్తున్న హెచ్చరికలను గ్రీన్‌లాండ్, డెన్మార్క్‌లతోపాటు ఐరోపా దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డెన్మార్క్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్ నార్వే ప్రధాని జోనాస్ గహర్ స్టోర్‌కు లేఖ రాశారు. అందులో తాను 8యుద్ధాలు ఆపినప్పటికీ తనకుశాంతి బహుమతి ఇవ్వలేదని పేర్కొన్నారు. దీంతో ఇకపై కేవలం శాంతి గురించి మా త్రమే ఆలోచించాల్సిన అవసరం తనకు లేదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. నాటోకు పంపిన మరో లేఖలో ట్రంప్ గ్రీన్‌లాండ్ గురించి ప్రస్తా విస్తూ ఆ దేశాన్ని చైనా, రష్యాల నుంచి డెన్మార్క్ రక్షించలేనప్పుడు గ్రీన్‌లాండ్‌పై దానికి యాజమాన్య హక్కు ఎలా ఉంటుందని ప్రశ్నించారు. గ్రీన్‌లాండ్‌పై మనకు పూర్తి నియం త్రణ లేకపోతే ప్రపంచం సురక్షితంగా ఉండదని హెచ్చరించారు. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలపని దేశాలపై 10శాతం అదనపు సుంకాలను విధిస్తున్నట్లు ట్రంప్ చేసిన ప్రకటనపై బ్రిటన్‌తోపాటు ఐయుదేశాలు మండిప డడంతో అమెరికా అధ్యక్షుడు ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా చర్యపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ మాట్లాడుతూ లొంగేది లేదన్నారు.

# విమానం ల్యాండ్ అవుతుండగా ఊడిన టైరు..



**వాషింగ్టన్, జనవరి 19:** అమెరికాకు చెందిన ప్రముఖ విమానయాన సంస్థ యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఓ విమానానికి త్రుటిలో ప్రమాదం తప్పింది. ఆదివారం ఓర్లాండో అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం ల్యాండ్ అవుతున్న సమయంలో దాని టైరు ఊడి పడింది.పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రాణనష్టం తప్పింది. చికాగోలోని ఓహేర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఓర్లాండోకు సిబ్బందితో సహా 206మంది ప్రయాణికులతో యునైటెడ్ఎయిర్‌లైన్స్ బయల్దేరింది.ఆదివారం ఓర్లాండో అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుండగా సాంకేతిక లోపం తలెత్తడంతో ముందు టైరు ఊడి రన్‌వేపై పడింది.

# కుల్దీప్ సెంగర్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురు


**న్యూఢిల్లీ, జనవరి 19:** ఉన్నావ్ అత్యాచార బాధితురాలి తండ్రి కస్టోడియల్ డెత్ కేసులో దోషిగా తేలి పదేళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్న బిజెపి బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగర్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో పదేళ్లశిక్షను నిలిపివేయాలంటూ దాఖలు చేసిన ఆయన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది.శిక్షలో ఉపశమనం కల్పించేందుకు సరైన కారణాలు లేవని జస్టిస్ రవీందర్ పేర్కొన్నారు. తదుపరి విచారణను ఫిబ్రవరి 3కు వాయిదా వేశారు. ఉన్నావ్ అత్యాచారం కేసులో కుల్దీప్ సెంగర్ దోషిగా తేలి జీవితఖైదు అనుభవిస్తున్నారు. ఇటీవల ఈ శిక్షను నిలిపివేస్తూ ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.అంతేకాదు షరతులపై బెయిల్ కూడా ఇచ్చింది. ఈ తీర్పుపై సిబిఐ అధికారులు, బాధితురాలి తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దాంతో శిక్ష నిలిపివేతపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. కస్టడీ నుంచి విడుదల చేయవద్దని పోలీసు శాఖను ఆదేశించింది.

# డ్రగ్స్,వ్యభిచారం నేరాలపై భారత్ దంపతుల అరెస్టు



**వర్జీనియా(యుఎస్), జనవరి 19:** అమెరికాలో భారీ సెక్స్, డ్రగ్స్ రాకెట్ నిర్వహిస్తున్నారన్న ఆరోపణ లపై భారత సంతతికి చెందిన దంపతులతో పాటు మరో ముగ్గురిని ఫెడరల్, స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. వర్జీనియా రాష్ట్రంలో వీరు తమ సొంత మోటల్‌నే అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మార్చి ఈ దందా నడిపినట్లు అధికారులు గుర్తించారు. 52ఏళ్ల కోశా శర్మ, 55 ఏళ్ల తరుణ్ శర్మ దం పతులు వర్జీనియాలో 'రెడ్ కార్పెట్ ఇన్' అనే మోటెల్ నిర్వహిస్తున్నారు. తమ మోటల్‌లోని మూడో అంతస్తును పూర్తిగా డ్రగ్స్ అమ్మకాలు, వ్యభిచారం కోసం కేటాయించి, కింది అంతస్తులలో సాధారణ అతిథులకు గదులు ఇచ్చేవారు. ఈ అక్రమ కార్యకలాపాల ద్వారా వచ్చే లాభాల్లో వాటాలు తీసు కునేవారని ఫెడరల్ అధి కారులు తెలిపారు.వీరితో పాటు ఈ రాకెట్‌లో భాగస్వాములైన మార్గో పియర్స్ (51), జాషువా రెడ్డిక్ (40), రషార్డ్ స్మిత్ (33) అనే మరో ముగ్గురిని కూడా అరెస్ట్ చేశారు.

# స్పెయిన్‌లో రెండురైళ్లు ఢీ: 39 మంది మృతి



**మ్యాడ్రిడ్, జనవరి 19:** స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు హైస్పీడ్ రైళ్లు ఒకదానినొకటి ఢీకొన్న దుర్ఘటనలో 39 మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు 100 మంది గాయ పడ్డారు. దేశ దక్షిణ ప్రాంతంలోని కొర్డోబా ప్రావిన్స్‌లో ఆదివారం సాయంత్రం ఈ విషాదం జరిగింది. మాలాగా నుంచి రాజధాని మాడ్రిడ్ వెళ్తున్న ఇర్యో అనే ప్రైవేట్ హైస్పీడ్ రైలు అదుపుతప్పి పట్టాలు తప్పింది. దాని వెనుక బోగీలు పక్కనే ఉన్న మరో ట్రాక్‌పైకి దూసుకెళ్లాయి. అదే సమయంలో ఆ ట్రాక్‌పై మాడ్రిడ్ నుంచి హుయెల్వా వెళ్తున్న ప్రభుత్వ రంగ 'రెన్ఫే' రైలు వేగంగా వచ్చి పట్టాలు తప్పిన ఇర్యో రైలు బోగీలను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెన్ఫే రైలు డ్రైవర్ కూడా మృతి చెందాడు. కొర్డోబా ప్రావిన్స్‌లోని అడముజ్ గ్రామం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది.

# మహిళల్లో కేన్సర్ చికిత్సకోసం ప్రత్యేక జెల్



**న్యూఢిల్లీ, జనవరి 19:** మహిళల్లో వచ్చే క్యాన్సర్ల చికిత్సలో ఒక సరికొత్త అధ్యయనం ఆశాజనక ఫలితాలను ఇచ్చింది. రేడియేషన్ చికిత్స సమయంలో క్యాన్సర్ కణితికి, సమీపంలోని ఆరోగ్యకరమైన అవ యవాలకు మధ్య దూరం పెంచేందుకు 'స్టెబిలైజ్డ్ హయలురోనిక్ యాసిడ్'ఎస్‌హెచ్ఎ అనే ప్రత్యేక జెల్ ను వాడటం సురక్షితమని, సాధ్యమేనని ఆస్ట్రేలియా పరిశోధకులు ప్రపంచంలోనే తొలిసారిగా నిరూ పించారు. మోనాశ్ యూనివర్సిటీ నిపుణుల బృందం ఈ పరిశోధన చేపట్టింది.12 మంది రోగులపై జరిపిన ఈ అధ్యయనంలో, జెల్‌ను వాడటం చాలా సులభమని, ఎంఆర్ఐ స్కాన్‌లలో స్పష్టంగా కని పించిందని వైద్యులు తెలిపారు. దీని ద్వారా మరింత ప్రభావవంతమైన చికిత్సలకు మార్గం సుగమం చేయాలని ఆశిస్తున్నామని పరిశోధన బృందానికి నేతృత్వంవహించిన డాక్టర్ కార్మినియా లాపుజ్ వివ రించారు. ఈ అధ్యయన వివరాలు 'జర్నల్ ఆఫ్ మెడికల్ రేడియేషన్ సైన్సెస్'లో ప్రచురితమయ్యాయి.

# నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

## ఈక్విటీ సూచీలపై గ్లోబల్ ఎఫెక్ట్



**ముంబయి, జనవరి 19:** అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలు ఎదురుకావడంతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం నష్టాల్లో ముగిశాయి. త్రైమాసిక ఫలితాల్లో నిరుత్సాహకర ఫలితాలను ప్రకటించిన నేపథ్యంలో రిలయన్స్, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అదే సూచీలపై ఒత్తిడి పెంచింది. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలపని యూరోపియన్ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించడం అంతర్జాతీయ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ సోమవారం ఉదయం 83,494.49 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,898.31 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 324.17 పాయింట్ల నష్టంతో 83,246.18 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 90.91గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్, ఐసిఐసిఐ, ఎటర్నెల్, టైటాన్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇండిగో, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. విప్రో 7.95శాతం, రిలయన్స్ 3.04శాతం, ఐసిఐసిఐబ్యాంకు 2.26శాతం చొప్పున నిఫ్టీలో భారీగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ ముడిచమురు బ్యారెల్ 63.57 డాలర్ల వద్ద కొనసాగుతుండగా బంగారం ఔన్సు 4,667 డాలర్ల వద్ద ట్రేడయింది. ఎంసిఎక్స్‌లో ఫ్యూచర్స్ పసిడిధరలు ఫిబ్రవరి ఐదునాటి సెటిల్‌మెంట్లు 1.81శాతంపెరిగి రూ.1,45,102 వద్ద కొనసాగాయి. మార్కెట్లపరంగా బిఎస్ఇలో 1226 కంపెనీలషేర్లు పెరిగితే 3075 కంపెనీలషేర్లు క్షీణించాయి. మొత్తం 191 కంపెనీలషేర్లుమాత్రం యధాతథంగా కొనసాగాయి. భారత్ కోకికోల్ బిఎస్ఇలో 40.66 వద్ద ముగిసింది. 76.78శాతం ప్రీమియంకు కొనుగోళ్లుజరిగాయి. ఇష్యూధర రూ.23 కంటే భారీ ఎత్తున డిమాండ్ పెరిగింది.

# 3.96 లక్షల దరఖాస్తులు..

# రూ.52,300 కోట్ల రుణాలు జారీ



**న్యూఢిల్లీ జనవరి 19:** ప్రభుత్వరంగ బ్యాంకులు ఎంఎస్ఎంఇ రంగంలో ఏప్రిల్‌నుంచి డిసెంబరు మధ్యకాలంలో 3.96 లక్షల రుణదరఖాస్తులను పరిష్కరించి రుణాలు జారీచేసాయి. మొత్తం రూ.52,300 కోట్ల రుణాలను ఎంఎస్ఎంఇ రంగానికి విడుదల చేసినట్లు కేంద్రం ప్రకటించింది. కొత్తగా విడుదలచేసిన క్రెడిట్ అస్సెస్‌మెంట్ మోడల్ (కామ్) ఆధారిత రుణాలు వేగవంతంగా జరిగినట్లు అంచనా. ఈ మోడల్ డిజిటల్ క్రెడిట్ వ్యవస్థలను అమలు చేస్తోంది. సాంప్రదాయబద్ధమైన సెక్యూరిటీ ఆధారిత రుణ వ్యవస్థనుంచి రియల్‌టైమ్ డిజిటల్ ఫుట్‌ప్రింట్స్ ఆధారంగా ఇపుడు ఎంఎస్ఎంఇ రంగానికి రుణం మంజూరుచేస్తోంది. ప్రస్తుతం రుణగ్రహీతలతోపాటు కొత్త ఎంఎస్ఎంఇ రుణగ్రహీతలకు కూడా ఇదే వర్తింపచేస్తున్నారు. జిఎస్టీ డేటా విశ్లేషణ, బ్యాంకు నివేదిక అకౌంట్ అగ్రిగేటర్లనివేదిక, ఐటిఆర్ పరిశీలన వంటివి ఈ వ్యవస్థలో ఉన్నాయి. కెవైసి ధృవీకరణ, మొబైల్, ఇమెయిల్ తనిఖీలు, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలనుంచి డేటా సేకరించి వెనువెంటనే రుణాలను అందచేస్తున్నాయి. క్రెడిట్‌గ్యారంటీ స్కీమ్‌లను వీటిలో ఏకీకరణచేసి రుణాలను అందచేసే వ్యవస్థను కూడా అమలుచేస్తోంది. చిన్న పరిశ్రమలకు తోడ్పాటుగా సిజిటిఎంఎస్ఇకూడా అందిస్తున్న సంగతి తెలిసిందే. జన్‌సమ్మర్థ్ పోర్టల్‌తో ఏకీకృతంచేసి డిజిటల్‌క్రెడిట్ ఎకో వ్యవస్థనుంచే ఎంఎస్ఎంఇలకు ఆన్‌లైన్ రుణాలు పంపిణీచేస్తున్నట్లు పిఎస్‌బిలు చెపుతున్నాయి. ఈకొత్త వ్యవస్థ వల్ల ఎంఎస్ఎంఇ రంగం మరింతగా విస్తృతం అవుతుందని కేంద్రం భావిస్తోంది.

# చుక్కలను తాకిన వెండి ధరలు




## కిలో రూ.3 లక్షలకు చేరిక!

**ముంబయి,జనవరి 19:** వెండి ధరల పెరుగుదల అప్రతిహతంగా కొనసాగుతోంది. పెట్టుబడిదారుల ఆసక్తిని చూరగొంటూ ఈ తెల్లని లోహం సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. ఈ జనవరి నెలలోనే ఇప్పటివరకు 22 శాతం మేర ధర పెరిగి, ప్రధాన పెట్టుబడి సాధనాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తోంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 3 లక్షల మైలురాయికి అత్యంత చేరువలో ఉంది. పారిశ్రామిక సంస్థల్లో వెండి వినియోగం పెరగడం, చిప్ తయారీ సంస్థలు కొనుగోళ్లు పెంచడంతోపాటు సోలార్ వాల్టాయిక్ ఫాయిల్స్ తయారీలో వెండి వినియోగాన్ని పెంచడం, ఆభరణాల తయారీకూడా పెరగడంతో వెండిధరలు చుక్కలను తాకుతున్నాయి. ఎంసీఎక్స్‌లో కిలో వెండిధర రూ. 2,87,762 వద్ద ముగిసింది. గత ఏడాది ఏప్రిల్‌లో రూ. 95,917గా ఉన్న ధర, అప్పటి నుంచి దాదాపు 200 శాతం పెరిగింది. సాధారణంగా మల్టీబ్యాగర్ స్టాక్స్‌లో కనిపించే ఈ తరహా రాబడి, కమోడిటీలో నమోదు కావడం విశేషం. గత వారంలోనే కిలో వెండి రూ. 2,92,960 వద్ద సరికొత్త రికార్డును సృష్టించింది. వెండి ధరకు ఇంతటి డిమాండ్ రావడానికి పలు అంతర్జాతీయ అంశాలు దోహదం చేస్తున్నాయి. గత మూడేళ్లుగా పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేసిన ప్రపంచ కేంద్ర బ్యాంకులు, ఇప్పుడు తమ నిల్వల్లోకి వెండిని కూడా చేర్చుకుంటున్నట్లు వస్తున్న నివేదికలు ధరలకు మరింత ఊతమిస్తున్నాయి. దీనికి తోడు, మార్కెట్లో భౌతిక వెండి నిల్వలు తగ్గడం కూడా ధరల పెరుగుదలకు మరో కారణంగా నిలుస్తోంది. 2025 ప్రారంభంలో వెండిపై పెట్టుబడిదారులు పెద్దగా ఆసక్తి చూపలేదు. గత ఏడాది చివరి నాటికి వెండి ధర రూ.1.10లక్షలకు చేరుకుంటుందని విశ్లేషకులు అంచనా వేయగా, ఆ మార్కును చాలా ముందే దాటేసింది. ఆ తర్వాత కూడా ఆగకుండా రూ. 2.54లక్షల స్థాయిని తాకి, అంచనాలను తలకిందులు చేసింది. ప్రస్తుత ముగింపు ధర ప్రకారం చూస్తే, రూ.3 లక్షల మైలురాయిని దాటడానికి వెండికి కేవలం 4.2 శాతం పెరుగుదల మాత్రమే అవసరం. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల దృష్టి ఇప్పుడు పూర్తిగా వెండిపైనే కేంద్రీకృతమై ఉంది.

**బంగారం ధర కూడా పైపైకి**

భౌగోళిక ఉద్రిక్తతలసమయంలోను, ఈక్విటీల నష్టాల్లోనేకాకుండా ఫెడ్‌రిజర్వు రేట్ల సడలింపులకు అనుగుణంగా బులియన్ మార్కెట్ ధరలు పెరుగుతున్నాయి. బంగారం, వెండి ధరలు సోమవారం ఆల్‌టైమ్ గరిష్టాలకు చేరాయి. గ్రీన్ లాండ్ వివాదం నేపథ్యంలో పలు యూరోపియన్ దేశాలపై కొత్తగా సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించడంతో ఇన్వెస్టర్లు బంగారం వైపు పరుగులు పెట్టారు. దీంతో అంతర్జాతీయంగా, దేశీయంగా పసిడి, వెండి ధరలు కొత్త రికార్డులు సృష్టించాయి. దేశీయ మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్)లో ఫిబ్రవరి ఫ్యూచర్స్ బంగారం ధర 1.68 శాతం పెరిగి 10 గ్రాములకు రూ. 1,44,905 పలికింది. అలాగే మార్చి ఫ్యూచర్స్ వెండి ధర ఏకంగా 4.39 శాతం వృద్ధితో కేజీకి రూ. 3,00,400 వద్ద ఆల్ టైమ్ హై రికార్డును నమోదు చేసింది.

అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో కూడా ఔన్స్ బంగారం ధర 1.6 శాతానికి పైగా పెరిగి 4,700 డాలర్ల స్థాయిని తాకింది. గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేసేందుకు అమెరికాను అనుమతించే వరకు యూరప్‌లోని ఎనిమిది దేశాల నుంచి దిగుమతులపై సుంకాలు పెంచుతామని ట్రంప్ హెచ్చరించారు. ఈ పరిణామంతో ఇన్వెస్టర్లలో ఆందోళన పెరిగి, వారు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం, వెండి వైపు మళ్లించారు. రాజకీయ అస్థిరత, అమెరికా ద్రవ్య విధానంపై నెలకొన్న సందేహాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కూడా బంగారం ధరల పెరుగుదలకు దోహద పడ్డాయని మెహతా ఈక్విటీస్ ఉపాధ్యక్షుడు రాహుల్ కలాంత్రి తెలిపారు. సౌరశక్తి, ఎలక్ట్రిక్ వాహనాలు, ఏఐ వంటిరంగాల్లో వెండికి పెరుగు తున్న డిమాండ్ కూడా దాని ధరల పెరుగు దలకు కారణమవుతోంది. డాలర్ ఇండెక్స్‌లోని ఒడిదొడుకులు, సుంకాలపై యూఎస్ సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ఈవారంకూడా బులియన్ మార్కెట్‌లో హెచ్చుతగ్గులు ఉంటాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# భెల్ నికరలాభం రూ.382.49కోట్లు




**న్యూఢిల్లీ, జనవరి 19:** ప్రభుత్వరంగంలోని ఇంజినీరింగ్ దిగ్గజం భారత్ హెవి ఎలక్ట్రికల్స్ (భెల్) నికరలాభంలో మూడు రెట్లు వృద్ధి సాధించింది. డిసెంబరు త్రైమాసికంలో రూ.382.49 కోట్ల లాభం వచ్చిందని ప్రకటించింది. అదే గత ఏడాది ఇదే కాలంలో రూ.124.77 కోట్లు మాత్రమే రాబట్టుకో గలిగింది. కార్యకలాపాలద్వారా రాబడులు కూడా 16.4శాతం పెరిగి రూ.8473.10 కోట్లకు చేరాయి. విద్యుత్,పారిశ్రామిక విభాగాల్లో భారీ వృద్ధిని నమోదుచేయడంతో రాబడులు పెరిగాయి. కంపెనీ ఆపరేషనల్ వ్యవస్థను క్రమేపీ విస్తరించడంతో రాబడులు కూడా ఊపందుకున్నట్లు చెపుతోంది. ఇంజినీరింగ్ దిగ్గజం రాబడులు విద్యుత్ విభాగంలో రూ.6322.36 కోట్లుగా ఉంది. ఇక పారిశ్రామిక విభాగంలో రూ.2150.74 కోట్లుగా ఉన్నాయి.భెల్ కూడా ప్రభుత్వం ప్రకటించిన నాలుగు లేబర్‌కోడ్‌లను అమలుచేస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఉన్న 29 కార్మికచట్టాలను క్రమబద్ధీకరించి నాలుగు కోడ్‌లుగా తెచ్చింది. నికరలాభాలు పెరగడంతో భెల్‌షేర్లు కూడా ర్యాలీ తీసాయి. ప్రస్తుతం షేర్లు రూ.187.45 వద్దట్రేడ్ అయ్యాయి. ఈనాలుగు లేబర్‌కోడ్‌ల అమలుతో భవిష్యత్తులో ఆర్థికసేవల్లో కొంత భారం పెరగవచ్చన్న అంచనా కూడా వేసింది. వృత్తిపరంగాభద్రత, ఆరోగ్యం, వర్కింగ్ పరిస్థితులు, గిగ్ ప్లాట్‌ఫామ్ వర్కర్లు అందరికీ అమలుచేస్తున్న కేంద్రం పారిశ్రామిక విధానాలకు కూడా కొత్తకోడ్‌లను అన్వయింపచేసింది. గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లు అందరికీ పిఎఫ్, ఇఎస్ఐసి, బీమా వంటి సామాజికభద్రతా పథకాలను అమలుచేస్తామని ప్రకటించింది.

# వచ్చే ఐదేళ్లలో బీమా మార్కెట్ 6.9% వృద్ధి




**న్యూఢిల్లీ, జనవరి 19:** భారత్ బీమా రంగంలో భారీ వృద్ధి ఉంటుందని బీమారంగ నిపుణులు అంచనావేస్తున్నారు. బీమారంగంలోనికి నూరుశాతం విదేశీ పెట్టుబడులను అనుమతిస్తూ కేబినెట్ నిర్ణయించడం ఇందుకు మరింత ఊతం ఇచ్చింది. భారత్‌లో బీమా మార్కెట్ 6.9శాతం వృద్ధిచెందుతుందని, 2039 వరకూ ఈ వృద్ధి నమోదవుతుందని అంచనాలున్నాయి. రీఇన్సూరెన్స్‌కంపెనీ స్విస్‌రే తన సర్వే నివేదికలో భారతీయ బీమారంగం కొత్తశకానికి చేరిందని, మధ్యంతర వృద్ధిని నమోదుచేసిందని, పటిష్టమైన స్థూల ఆర్థిక వనరులు పెరగడంతో వినియోగదారులనుంచి డిమాండ్‌కూడాపెరిగిందని తెలిపారు. జీవితబీమా రంగం సాలీనా 6.8శాతం వృద్ధితో ఉంటే ఆరోగ్యబీమా రంగం 7.2శాతం వృద్ధిని నమోదుచేసిందని, మోటారు వాహన బీమా 7.5శాతం చొప్పున ఈ ఐదేళ్లలో వృద్ధి నమోదవుతుందని స్విస్‌రే సంస్థ అంచనావేసింది. బీమా నియంత్రణ సంస్థచేపట్టి సంస్కరణలు, డిజిటల్ ఒరవడి, ఆకర్షణీయమైన ఉత్పత్తులు కూడా వినియోగదారులను ఆకర్షిస్తున్నట్లు తేలింది. భారత్‌లో రానున్న కాలంలో బీమారంగానికి మంచి రోజులున్నట్లు స్విస్‌రే మార్కెట్ హెడ్ అమితాభా రాయ్ తెలిపారు. ఐఆర్‌డిఎఐ సంస్కరణలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితులు పెంచడం వంటివి జిఎస్టీ రేట్ల మార్పులు కూడా బీమారంగ వృద్ధికి దోహదంచేసింది. బీమారంగం వృద్ధి ఎక్కువగా పంపిణీ నెట్‌వర్క్, రిటైర్ అయినవారి ఉత్పత్తులమీద ఆధారపడి ఉంటుంది.

## నడిచేటప్పుడు నిటారుగా !



వ్యాయామం చేయాలనుకున్నప్పుడు ప్రతి మహిళా మొదట ఏంచుకునే మార్గం నడక. కానీ, ఆదిలోనే బోలెడన్ని కారణాలు చెప్పుకొని ఆగిపోతుంటారు. అలా కాకుండా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోండి.

◆ సౌకర్యవంతమైన నడకకు వీలుగా షూస్ ఉండాల్సిందే. ఇవి కాళ్ల నొప్పులు రాకుండా కాపాడతాయి. మృదువైన కుషనింగ్తో కీళ్లకు సపోర్ట్ను ఇస్తాయి. అరికాళ్లపై ఒత్తిడిని తగ్గిస్తుంది. అంతేకాదు, మట్టి, రాళ్లు, నీళ్లు, టైల్స్... ఇలా వేటి మీదైనా నడవడానికి అనుకూలంగా ఉంటాయి. అసమానంగా ఉంటే నేలపై నడవడానికి స్థిరత్వాన్ని ఇస్తాయి.

◆. వ్యాయామం ప్రారంభించిన రోజు నుంచే నడుచుకోవాలని అనుకోవద్దు. మొదట ఓ 1015 నిమిషాల దూరాన్ని నడిచి చూడండి. కాస్త శరీరం అలవాటు పడ్డాక క్రమంగా సమయాన్ని పెంచుకోండి. అయితే, వాకింగ్తో పాటు స్ట్రెచింగ్, కూల్డౌన్ ఎక్స్ఆర్ సైజులు చేయడమూ ముఖ్యమే. ◆ వాకింగ్ చేసేటప్పుడు నిటారుగా అడుగులు వేయండి. అప్పుడే సరైన పోశ్చర్ సాధ్యమవుతుంది. అంతేకాదు, నడిచేముందు, తర్వాత తగినంత నీరు తాగడం తప్పనిసరి..

ప్రయోజనాలు: నడక గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమా దాన్ని తగ్గిస్తుంది. రక్తపోటుని అదుపులో ఉంచుతుంది. బరువు తగ్గడానికి సాయపడుతుంది. ఎముకల్ని దృఢంగా మారుస్తుంది. కండరాల బలాన్ని పెంచుతుంది. శరీరాన్ని ఉత్పత్తి చేస్తుంది.

## నువ్వుల లడ్డు విరగకుండా !

నువ్వులు, పల్లీలతో చేసిన లడ్డూలు పిల్లలకు బలమని, ఇంట్లో పెట్టమని అంటున్నారు. వాటిని ఏ పద్ధతిలో చేస్తే మంచిదో తెలుసుకుందాం..

లడ్డూలు చలికాలంలో ఆరోగ్యాన్నీ, రుచినీ కూడా ఇస్తాయి. వీటిలో క్యాల్షియం, ఐరన్, పొటాషియం, పీచు ఉంటాయి కాబట్టి పిల్లల ఆరోగ్యానికి చాలా మంచిది. వీటి కోసం పావు కప్పు పల్లీలు, మూడోవంతు కప్పు తెల్ల నువ్వులు, పావు కప్పు కొబ్బరిపొడి, అర కప్పు బెల్లం తురుము, పావుచెంచ యాలకులపొడి, రెండు చెంచాల నెయ్యి తీసుకోవాలి. మందపాటి అడుగున్న కడాయిలో మొదట నువ్వులు, తర్వాత పల్లీలు దోరగా వేయించు కోవాలి. వాటిని చల్లారనిచ్చి.. ఈ లోపు కొబ్బరిపొడిని బంగారు రంగు వచ్చేంతవరకూ వేయించుకోవాలి. పల్లీల పొట్టు తీసి బరకగా మిక్సీ పట్టుకోవాలి. ఒక పాత్రలో యాలకుల పొడి, పల్లీల పొడి, నువ్వులు వేసి కలపాలి. స్టౌపై కడాయి పెట్టి దానిలో బెల్లం తురుము వేసి నాలుగు చెంచాల నీళ్ల పోసుకోవాలి. బెల్లం పూర్తిగా కరిగే సమయానికి నువ్వులు,పల్లీలు, కొబ్బరి, యాలకులపొడి వేసుకొని బాగా కలపాలి. చేతికి నెయ్యి రాసుకుని లడ్డూలు చుట్టుకోవడమే. లడ్డూలు పొడిగా రాలిపోతుంటే మరొక్కసారి మొత్తం మిశ్రమాన్ని పొయ్యిమీద పెట్టండి. పాకం ముదిరి చక్కని లడ్డూలు వస్తాయి. నువ్వులు మరీ ఎక్కువ కాకుండా రంగు మారేంతవరకూ వేయిస్తే చాలు. కాసిని వేయించిన జీడిపప్పు పలుకులు కలిపినా కూడా కరకరలాడుతూ రుచిగా ఉంటాయి.



## నేనెప్పుడూ నిత్య విద్యార్థినే !



**పట్టుదల, క్రమశిక్షణ, శ్రమశక్తి.. వీటినే ఆయుధాలుగా చేసుకుని కెరియర్లో విజయం సాధించారు సంగీత యనమండ్ర.. జావా నుంచి ఏఐ వరకూ.. ఎన్నో నేర్చిన నిత్య విద్యార్థి. ఓపెన్ టెక్స్ట్ టెక్నాలజీస్ హైదరాబాద్ కేంద్రంలో 'వైస్ ప్రెసిడెంట్-ఇంజినీరింగ్, సైట్ లీడర్'గా వందలమందికి నాయకత్వం వహిస్తూ వేలమందికి స్ఫూర్తినిస్తోన్న ఆమె ప్రస్థానం ఇది.**

1987... నాకప్పుడు 13 ఏళ్లు. మోపెడ్ నేర్చుకుంటుంటే అడ్డు చెప్పలేదు నాన్న. అదేకాదు, నేనేదైనా కొత్తగా ప్రయత్నించే మోనంగానే ఆమోదించేవారు. దాంతో నేర్చుకోవాలనే కుతూహలం పెరిగి, బైక్ నడపడమూ నేర్చుకున్నా. ఇప్పటికీ కొత్త ప్రాజెక్టు వస్తే ముందు చేస్తానని చెప్పేసి తర్వాత వివరాల్లోకి వెళ్తా. నాన్న లక్ష్మ ణరావు, అమ్మ కుసుమకుమారి హైదరా బాద్, ఈసీఐఎల్లో పనిచేసేవారు. ఉదయం ఆరున్నరకే అమ్మ ఆఫీసుకు వెళ్లాలి. అందుకని మూడున్నరకే లేచి వంట చేసేది. ఆమె నుంచే మల్టీ టాస్కింగ్ నేర్చుకున్నా. తన ప్రోత్సాహంతో... బీఎస్సీ ఎలక్ట్రానిక్స్, చేశాను. వై2కే సమస్యవల్ల ఐటీలోకి వెళ్లలేకపోయా. దాంతో బీసీఏ, ఇంజినీరింగ్ విద్యార్థులకు పార్టమ్ క్లాసులు చెప్పేదాన్ని. తర్వాత ఉస్మానియా ఈవెనింగ్ కాలేజీలో చేరి బ్యాచ్ టాపర్గా ఎం.టెక్. పూర్తిచేశా. స్కూల్లో ఉన్నప్పుడు మ్యాథ్స్, సైన్స్ అంటే భయం. రోజూ 2గం. అదనంగా చదివి వాటిపై భయం పోగొట్టు కున్నా. కొత్తవాటిని నేర్చుకుంటే ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. పట్టుదలతో పరిమితులను అధిగమించొచ్చు అని తెలుసుకున్నా. మావారు మెహర్జీ, అడ్వొకేట్. తన ప్రోత్సాహంతోనే ఎంటెక్, ఎల్ఎల్బీ పూర్తిచేయగలిగారు..

**నా లక్ష్యం అదే...** ఎంటెక్ తరవాత ఐటీలోకి వచ్చా. ప్రస్తుతం ఓపెన్ టెక్స్ట్ టెక్నాలజీస్ ఇంజినీరింగ్ విభాగాల పర్యవేక్షణ, ప్రొడక్ట్ మేనేజ్మెంట్లతోపాటు అనలిటిక్స్, లీగల్ టెక్ విభాగాలనూ పర్యవేక్షిస్తున్నా. లీడర్షిప్ ఉంటే ప్రణాళిక రచన నుండి అమలు వరకు మన బాధ్యత. జావా, సీ. పైథాన్, డాట్నెట్, ఏఐ... ఇలా అన్ని రకాల లాంగ్వేజ్లు, సాఫ్ట్వేర్లతో ముడిపడిన ప్రాజెక్టులు చేశాను. ప్రాజెక్టులో భాగమవు తూనే కొత్త అంశాల్ని ఒకట్రెండు నెలల్లోనే నేర్చుకునేదాన్ని. నా కెరియర్లో నేనెప్పుడూ ఆవిష్కరణలకే ప్రాధాన్యమిచ్చా. ఈ ప్రయాణంలో ఇప్పటివరకూ 5 పేటెంట్లు పొందాను. స్టార్టప్, ఆంత్రప్రెన్యూర్ మైండ్ సెట్తో వేగంగా, నాణ్యంగా ఉత్పత్తులు తెస్తాను. పనులకు ప్రాధాన్యక్రమం నిర్దేశిం చుకుని, చిన్న భాగాలుగా విభజించుకోవడం వల్ల ఇది సాధ్యమవుతుంది. సమస్యను రివర్స్ ఇంజినీరింగ్ చేసి పరిష్కరిస్తా. రాత్రి ఏ సమయానికి నిద్రపోయినా.. తెల్లవారు జామున మూడింటికే నిద్రలేచి చదువు తుంటా. ఐఐటి హైదరాబాద్ ఏఐ క్లాసులు నిర్వహిస్తుంటే వెళ్లి నేర్చుకున్నా. ఇండిపెండెంట్ డైరెక్టర్ ఫ్రమ్ మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ పరీక్షనీ రాశా. అప్స్కిల్లింగ్ కోసం రోజుకు 15 నిమిషాలు కేటాయించినా పురోగతి ఉంటుంది. అయిదేళ్లలో సిటిఓ/సిఈఓ అవ్వాలన్నది లక్ష్యం. ఇటీవల 3 ఏఐ, హైసియా ద్వారా అనలిటిక్స్ రంగంలో ఇన్స్పైరింగ్ విమెన్ లీడర్గా గుర్తింపు పొందా. విమెన్ ఇన్ సెర్చ్ ఆఫ్ ఎక్సలెన్స్(వైజ్) హైదరాబాద్లో నెలకోసారి సమావేశమై మహిళలకున్న అవకాశాలూ, అవరోధాలనూ చర్చిస్తాం. సాస్కామ్ లాంటి సంస్థల్లో మెంటార్గాన ఉన్నా. అమ్మాయిలూ తాత్కాలిక సమస్య లకు భయపడి కెరియర్ను వదులు కోకూడదు. లక్ష్యాన్ని సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర అభ్యాసం అవసరం. ఇది మా అమ్మాయి వైష్ణవి నుంచి నేను నేర్చుకున్న పాఠం.

## రామభక్తిలో హనుమ

శ్రీరాముడి నామ రూప గుణ లీలాదికాలను ఎక్కడ కీర్తిస్తారో, అక్కడ గానంచేస్తారో ఆంజనేయుడు అంజలి ఘటించి కన్నీళ్లతో నిల్చుని ఉంటాడట.

నవ విధ భక్తి మార్గాల్లో దాసభక్తి అనిర్వచనీయం. వామే భూసుతా ఉరస్త హనుమాన్ పశ్చాద్వయో లక్ష్ మణః అన్నారు. స్వామి సేవలో సీతమ్మ తర్వాత హనుము పేరు చెప్పి ఆ తర్వాతే లక్ష్మణుని లెక్కించారు. అంతటి రామభక్తుడు ఆంజనేయుడు, సీతారాముల వియోగం తర్వాత వారి కలయికకు అగ్రదూతగా నిలిచాడు. రామబంటు, పరంధాముడి కన్నా ఆయన భక్తులను, దాసులను ఆశ్రయిస్తే త్వరగా ముక్తి దొరుకుతుందంటారు. నారాయణుడు నరుడై శ్రీరాముడిగా అవతరించాడు. శంకరుడు నరరూపానికి భక్తుడిగా కొనసాగాలని.. వానర రూపాన్ని ఉత్తమ మార్గంగా ఎంపిక చేసుకున్నాడు. అలా శివుడు హనుమ రూపం దాల్చాడు. గోస్వామి తులసీ దాసు ఈ పరిశీలన తన రచనల్లో హృద్యంగా వర్ణించాడు. హనుమంతుడి రోమరోమంలో రాముడుంటాడు. ఆ స్వామిని వేయి కళ్లతో కాపాడుకుంటాడు. అలాగే తన భక్తులను కని పెట్టుకుంటాడని ప్రతీతి. అందుకే భక్త కవులు హనుమను ఎంతగానో స్తుతించారు. పుట్టిన ప్రతి జీవికీ మరణం తప్పదు. అలాగని అంత్యకాలంలో ముక్తి ఒక్కటే కాకుండా జీవనపర్యంతం బుద్ధి, బలం, కీర్తి, ధైర్యం, నిర్భయత్వం, ఆరోగ్యం, వివేకం, వాక్పటిమ అనే ఎనిమిదింటినీ ప్రసాదించే దైవం హనుము. సీతమ్మకు హనుమ ముద్దుబిడ్డ నిరంతరం ఆమెని సేవిస్తాడు. ఆ తల్లి నుదుటిపై సింధూరం ధరించడం చూసి ఈ తిలకం ఎందుకమ్మా? అనడిగాడు. 'ఇది మంగళదాయకం, సౌభాగ్యకరం, నేనిలా ధరిస్తే నీ స్వామి రామచంద్రుల ఆయువు పెరుగుతుంది' అంది. హనుమ వెంటనే ఒళ్లంతా సింధూరం పులుముకుని వచ్చి 'ఇప్పుడు స్వామి ఆయువు ఇంకా పెరుగుతుంది కదమ్మా! నేనిక జీవితమంతా ఒళ్లంతా సింధూరం ధరిస్తాను' అన్నాడు.

## నవ్వుతూ మాట్లాడితే అలుసా?



నాయకత్వ స్థానాల్లో ఉన్న చాలామంది మహిళలు ఈ లైకబిలిటీ అనే ఉచ్చులో పడుతుంటారు. అందరిలో మంచివాళ్లుగా పేరొందాలనుకునే తాపత్ర యమే ఇది. అయితే, నాయకత్వం అంటే అదొక్కటే కాదు కదా! అవసరమైనప్పుడు కచ్చితత్వంతోనూ, డిమాండింగ్గానూ ఉండాలి. కచ్చితత్వంతో ఉండడానికీ, అందరూ ఇష్టపడేలా ఉండడానికీ మధ్య సన్నని వ్యత్యాసం ఉంటుంది. కచ్చితత్వంతో ఉండడానికీ, అందరూ ఇష్టపడేలా ఉండడానికీ మధ్య సన్నని వ్యత్యాసం ఉంటుంది. మహిళా నాయకురాలిగా ఈ రెండింటినీ సమన్వయం చేసుకోవడం సవాలే. ఎందుకంటే ఎక్కడ మన గురించి చెడుగా అనుకుంటారో అనే భయం. దాంతో బృంద సభ్యులే ఇలా ఇబ్బందికర కామెంట్లు చేస్తున్నా ఏమీ అనలేకపోతారు. ముందు మీరు ఎలాంటి సంశ యాలు లేకుండా వాళ్లతో నేరుగా మాట్లాడండి. టీమ్ సభ్యులు ఎలా ప్రవర్తించా లనే విషయాన్ని వాళ్లకు అర్థమయ్యేలా చెప్పండి. మీ మధ్య ఆరోగ్యకరమైన హద్దులూ పెట్టుకోండి. వాటిని వాళ్లు దాటకుండా చూడండి. అప్పుడే మీరు పనిచేయగలుగుతారు. వాళ్లతోనూ పనిచేయించ గలుగుతారు. ఎన్ని చెప్పినా వాటిని పాటించని వాళ్లూ ఉంటారు. అటువంటి వాళ్లను ఎలా డీల్ చేయాలన్నదీ ముందే ఆలోచించు కోవాలి. దానివల్ల ఇలాంటివి మరెప్పుడైనా ఎదురైతే తేలిగ్గా ఎదుర్కో గలుగుతారు. దాన్ని చూసైనా మిగతా వారు జాగ్రత్తగా, హుందాగా మసలు కుంటారు.

## పచ్చి బఠాణీలో ఎన్నో సుగుణాలు



**తాజా బఠాణీలు..** ఆకుపచ్చ ముత్యాల్లా ఎంత అందంగా ఉంటాయి కదూ! చూస్తుంటేనే నోట్లో వేసుకోబుద్ధేస్తుంది. బఠాణీ లను క్యాలీఫ్లవర్, క్యాబేజ్, బంగాళ దుంప, క్యారెట్.. ఇలా దేనితో కలిపి వండినా వాటి రుచి రెట్టింపవుతుంది. బిర్యానీ, కిచిడీల్లో ఇవి గనుక లేకపోతే.. పెద్ద లోటుగానే ఉంటుంది. వీటితో స్వీట్లు, హాట్లు కూడా చేయొచ్చు. సూప్, సలాడ్ రూపంలోనూ సేవించ వచ్చు. బఠాణీల్లో ఎన్ని సుగుణాలున్నాయంటే.. ఇవి.. పచ్చిబఠాణీలు ఎర్రరక్త కణాలు వృద్ధిచెందడంలో, శరీరం అంతటికీ ప్రాణ వాయువును అందజేయడంలో తోడ్పడతాయి. రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తాయి. బఠాణీలు తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడు తుంది. తరచుగా బఠాణీలు తినేవారికి క్యాన్సర్ వచ్చే అవకాశం తక్కువ. వీటిలో ఉన్న సెపోనిన్స్ ద్రవ్యాలు క్యాన్సర్ చేరిన సూక్ష్మ క్రిములను నశింప చేస్తాయి. వీటిల్లో ఉండే కెరొటి నాయిడ్స్, జిక్సాంథిన్లు కళ్లకు దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా కాపాడతాయి. యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మధుమేహం, ఉబకాయం, గుండెజబ్బుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లను సైతం నిరోధిస్తాయని పరిశోధనల్లో తేలింది. పీచు, పొటాషియం, ప్రొటీన్లు ఉన్నాయి. మాంసాహారం తినని వాళ్లకి మంచి పోషకాహారం. ఇంత మేలు చేసే బఠాణీలను విస్మరిస్తే ఎలా! తరచూ ఏదో రూపంలో తీసుకుందాం. ఆరోగ్యంగా ఉందాం కానీ అవసరమైన దాని కంటే ఎక్కువగా తింటే మాత్రం అనర్థ మేనండోయ్.

## 'లేడీ సూపర్ స్టార్' పర్ఫెక్ట్ ప్లానింగ్



లేడీ సూపర్ స్టార్ నయనతార సౌత్ లో ఎంత పెద్ద హీరోయిన్ అన్నది చెప్పాల్సిన పనిలేదు. లేడీ సూపర్ స్టార్ నయనతార సౌత్ లో ఎంత పెద్ద హీరోయిన్ అన్నది చెప్పాల్సిన పనిలేదు. దక్షిణాదిన ట్రెడింగ్లో ఉన్న నెంబర్ వన్ బ్యూటీ. అత్యధిక పారితోషికం తీసుకుంటోన్న హీరోయిన్ కూడా ఆమే. సౌత్ లో అన్ని పరిశ్రమలు ఆమెతో సినిమాలు చేయడానికి ఎంతో ఆసక్తి చూపిస్తాయి. స్టార్ హీరోలు సైతం ఆమె డేట్లు కోసం క్యూలో ఉంటారు? అంటే అతి శయోక్తి కాదు. దీనంతటికీ కారణం నయనతార తనను తాను బిల్డ్ చేసుకోవడమే. నలుగురిలో ఒకరిలా కాకుండా? నలుగురికి భిన్నంగా ఉండటమే ఆక్రేజ్కి కారణమైంది. వృత్తి, వ్యక్తగతంగా నయన్ ఎంతో స్పెషల్ గా కనిపిస్తుంది. నటిగా మాత్రం భిన్నమైన స్ట్రాటజీతోనే అడుగులు వేస్తోంది. క్లాస్ మాస్ ఇమేజ్ ని తెలివిగా బ్యాలెన్స్ చేయడం తనకు తెలిసినట్లుగా మరో నటికి తెలియడం లేదనొచ్చు. కోలీవుడ్ స్టార్స్ తో నటిస్తూనే తెలుగులో సీనియర్ హీరోలకు జోడీగా నటిస్తోంది. ఆ తర్వాత తరం హీరోలతో సినిమాలు చేయడం లేదు. అవకాశాలు వస్తున్నా? స్కిప్ కొడుతుంది. వాళ్లతో నటించిన సినిమాలు ఫెయిలైతే? ఆ ప్రభావం తర్వాత సినిమాలపై పడుతోంది అని భావించి సెలక్టివ్ గా ఉంటుంది. సీనియర్ హీరోల సినిమాలు ఫ్లాప్ అయినా? ఆ ఇంపాక్ట్ తనపై పెద్దగా పడటం లేదు. ఫ్లాప్ క్రెడింట్ అంతా హీరో ఖాతాలోకే వెళ్లిపోతుంది. హిట్ అయితే హీరోతో పాటు హీరోయిన్ కి పేరొస్తుంది. ఇది తెలుగు సినిమాల పరంగా నయన్ ఆడుతోన్న తెలివైన ఆట. కోలీవుడ్ లో మాత్రం కమర్షియల్ చిత్రాల్లో నటిస్తూనే లేడీ ఓరియేంటెడ్ నాయికగానూ సత్తా చాటే ప్రయత్నా లు చేస్తోంది. దురదృష్టం కొద్ది లేడీ ఓ రియేంటెడ్ చిత్రాలు సక్సెస్ అవ్వడం లేదు. సోలోగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటాలని కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నా సరైన ఫలితాలు రావడం లేదు. నిజంగా అదే జరిగిన రోజు నయన్ ఇమేజ్ నాలిగింతలు రెట్టింపు అవుతుంది

## 'శంకర వర ప్రసాద్ గారు' 261 కోట్లకు పైగా వసూలు



'మన మెగాస్టార్ చిరంజీవి సంక్రాంతి సంచలనం 'మన శంకర వర ప్రసాద్గారు' 6 రోజుల క్రితం థియేటర్లలో విడుదలైనప్పటి నుంచి బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం రోజులు గడిచే కొద్దీ మరింత జోరుగా దూసుకెళ్తుతోంది. కుటుంబ ప్రేక్షకులలో చిరంజీవికి ఉన్న అద్భుతమైన ఆదరణ, అనిల్ రావిపూడి అదిరిపోయే కథనం, విక్టరీ వెంకటేష్ ప్రత్యేక పాత్ర, కథానాయికగా నయనతార ఆకట్టుకునే నటన కలగలిసి థియేటర్లలో పండగ నెలకొంది. బిగ్ ఫిలిమ్స్ సాధించడానికి వారాలు పట్టే విజయాన్ని 'మన శంకర వర ప్రసాద్ గారు' కేవలం ఆరు రోజుల్లోనే సాధించింది. ఈ చిత్రం దేశీయంగా, విదేశాలలో అన్ని ప్రాంతాలలో కేవలం ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే అద్భుతమైన 261 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి, 300 కోట్ల గ్రాస్ దిశగా దూసుకుపోతోంది. ఈ చిత్రం 'దే కాల్ హిమ్ ఓజీ (2.78 మిలియన్లు) ఫైనల్ సేల్స్ ని అధిగమించి, 6 రోజుల్లో 2.81 మిలియన్లకు పైగా టిక్కెట్ల అమ్మకాలను నమోదు చేసింది. ఏపీ, తెలంగాణలో అత్యధిక షేర్ వసూలు చేసిన చిత్రాలలో ఈ చిత్రం 13.85 కోట్లతో రెండవ స్థానంలో నిలిచింది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం 14.05 కోట్ల షేర్తో అగ్రస్థానంలో ఉంది. అంతకుముందు, ఈ చిత్రం ఐదవ రోజు అత్యధిక వసూళ్ల సాధించిన చిత్రంగా నిలిచి, RRR యొక్క ఇండస్ట్రీ రికార్డును బద్దలు కొట్టింది. ఇది అనిల్ రావిపూడికి కూడా ఓవర్సీస్లో అత్యధిక వసూళ్ల సాధించిన చిత్రంగా నిలుస్తుంది.


## తెర

## 'మీనాక్షి చౌదరి'కి మంచి విజయం



అందాల మీనాక్షిచౌదరి మంచి విజయంతో కొత్త ఏడాదిలోకి గ్రాండ్ గా అడుగు పెట్టింది. సంక్రాంతి కానుకగా రిలీజ్ అయిన అనగనగా ఒక రాజు తో డీసెంట్ హిట్ అందుకుంది. ఇందులో మీనాక్షి పాత్రకు మంచి పేరొచ్చింది. మరి ఈ విజయంతో ఎలాంటి అవకాశాలు అందుకుంటుందో చూడాలి. గత ఏడాది సంక్రాంతికి కూడా అమ్మడు సంక్రాంతికి వస్తున్నాం తో భారీ విజయాన్నే అందుకుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా 300 కోట్ల వసూళ్లనే సాధించింది. కానీ ఆ తర్వాత నటిగా మాత్రం బిజీ కాలేకపోయింది. అక్కడో కారణం ఉంది. ఇప్పుడే అసలు పరీక్ష.. హీరోయిన్ పరంగా ఆ సినిమా క్రెడిట్ అంతా ఐశ్వర్యా రాజేష్ కొట్టేసింది. కానీ ఆ సక్సెస్ తో ఐశ్వర్య కూడా బిజీ కాలేదు. మరి తాజా సక్సెస్ తోనైనా మీనాక్షిబిజీ అవుతుందా? అన్నది చూడాలి. కానీ లైనప్ పరంగా చూస్తే? మీనాక్షిచౌదరి హ్యాట్రిక్ విజయానికి ఒక్క అడుగు దూరంలో ఉంది. సంక్రాంతికి వస్తున్నాం , అనగనగా ఒక రాజు తో బ్యాక్ టూ బ్యాక్ విజయాలు అందుకుంది. అమ్మడి ఖాతాలో మరో విజయం పడితే హ్యాట్రిక్ నమోదైనట్లే. అందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రస్తుతం నాగచైతన్య హీరోగా నటిస్తోన్న మిస్టికల్ థ్రిల్లర్ వృషకర్మలో హీరోయిన్గా నటిస్తోంది. కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి.

## 'గాంధీ టాక్స్' టీజర్..



శబ్దంతో నిండిన సినిమా ప్రపంచం లో సైలెంట్ ఫిల్మ్తో నిశ్శబ్దాన్ని ఆవిష్కరించనున్న జీ స్టూడియోస్ స్టోరీ టెల్లింగ్లో శబ్దంతో నిండిన సినిమా ప్రపంచంలోకి సైలెంట్ ఫిల్మ్గా రూపొందిన 'గాంధీ టాక్స్ టీజర్ వచ్చేసింది. ఇది నిశ్శబ్దం గానే కాదు.. ధైర్యంగా చేసిన ఓ ప్రయత్నంగా కనిపిస్తోంది. ప్రేక్షకులను ఆకట్టుకునేలా, దృష్టిని మరల్చనీయకుండా, మాటలతో పని లేకుండా రా ఎమోషన్స్ తో, కట్టిపడేసే దృశ్యాలతో, భావోద్వేగ ప్రపంచం లోకి ఆడియెన్స్ను ఇది ఆహ్వానిస్తోంది. ఒక డైలాగ్ కూడా లేకుండా రూపొందిన ఈ టీజర్ ప్రేక్షకుల మనసుల్లో అనేక ప్రశ్నలను లేవనెత్తు తుంది. ఉద్వేగ భరితమైన నిశ్శబ్దంతో కూడిన ఈ ఇంటెన్స్ విజువల్స్ మనసుల్లో ఓ సంఘర్షణను, అశాంతి, మార్పును సూచిస్తూ.. గాంధీ నిజంగా ఏదో చెప్పబోతున్నాడనే ఆసక్తిని కలిగిస్తోంది. ఈ టీజర్ మరింత ప్రభావ వంతంగా ప్రతి ఫ్రేమ్ను గమనించేలా, భావాలను ఫీల్ అయ్యేలా చేస్తుంది. విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి, అదితి రావ్ హైదరి, సిద్ధార్థ్ జాధవ్ వంటి టాలెంటెడ్ నటీనటులు ప్రధాన పాత్రల్లో నటించిన గాంధీ టాక్స్ టీజర్, మాటలు లేకుండానే భావాలను బలంగా వ్యక్తపరిచేలా వారి నటనలోని కొత్త కోణాలను ఆవిష్కరిస్తోంది. మారుతుంది.

## బండ్ల గణేశ్ 'సంకల్ప యాత్ర'



'సంకల్ప యాత్ర' ఇది రాజకీయ యాత్ర కాదు. దైవ సంకల్పం. దేవుడికి మొక్కు కున్న మొక్కు. దేవుడు నా కోరిక తీర్చినందుకు రుణం తీర్చుకోవడానికి చేస్తున్న యాత్ర అన్నారు ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేశ్. షాద్నగర్ నుంచి తిరుమలకు 'సంకల్ప యాత్ర' ప్రారంభిం చారు బండ్ల గణేశ్. ఈ నేపథ్యంలో మీడియా సమావేశంలో నిర్మాత బండ్ల గణేశ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సంకల్ప యాత్ర.. ఇది రాజకీయ యాత్ర కాదు. దైవ సంకల్పం. దేవుడికి మొక్కుకున్న మొక్కు. దేవుడు నా కోరిక తీర్చినందుకు ఆయన రుణం తీర్చు కోవడానికి చేస్తున్న యాత్ర. ఇది రాజకీయ యాత్ర కాదు. ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేదు. నా షాద్నగర్ ప్రజలు, నాకు ఈ స్థాయి ఇచ్చి, నా జీవితానికి అర్థం చెప్పి, నేనున్నానని ముందుకు నడిపించిన దైవ సమానులు పవన్ కళ్యాణ్ గారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ నేను అడుగు ముందుకు వేస్తున్నాను. చిరంజీవి గారిని చూడాలని హైదరాబాద్ కు వెళ్లాను. ఈరోజు ఆయన నటించిన సినిమా నా థియేటర్లో ఆడుతుంది. నేను పాదయాత్ర మొదలు పెడుతున్నాను ఇది భగవంతుని ఆశీస్సులుగా భావిస్తున్నాను.

## 'ఆకాశంలో ఒక తార' నుంచి సాత్విక పరిచయం



వైవిధ్యమైన సినిమాలు, పాత్రలతో బహు భాషా నటుడిగా తనదైన గుర్తింపు సంపాదించుకున్న స్టార్ దుల్కర్ సల్మాన్. కంటెంట్ బేస్డ్ మూవీస్ ప్రేక్షకులపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయని ఆయన గట్టిగా నమ్ముతుంటారు. ఆ నమ్మకంతో ఆయన చేస్తోన్న మరో డిఫరెంట్ మూవీ'ఆకాశంలో ఒక తార్థ. ఈ మూవీ ఫస్ట్ లుక్, టీజర్ అందరినీ ఆకట్టుకోవటంతో పాటు సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచాయి. యూనిక్ సినిమాటిక్ ఎప్రోచ్, ఇన్నోవేటివ్ స్టోరీ టెల్లింగ్తో సినిమాను రూపొందించే డైరెక్టర్ పవన్ సాధినేని ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఆకాశంలో ఒక తార్థ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో లైట్ బాక్స్ మీడియా బ్యానర్పై సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్నారు. పెద్ద నిర్మాణ సంస్థలు భాగం కావటంతో సినిమా ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంది. ఈ ప్రముఖ బ్యానర్స్ మరో బ్రిలియంట్ టాలెంట్ను ఈ సినిమాతో పరిచయం చేస్తున్నారు. సినిమాలో నటీనటులెవరనే విషయాలను ఇంకా పూర్తిగా చెప్పకపోయినప్పటికీ విడుదలైన గ్లింప్స్ మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఆమె ప్రయాణంలోని నిశ్శబ్దమైన క్షణాలు, చివరల్లో దుల్కర్ తళుక్కున కనిపించటం.. వంటి విషయాలు చాలా భావాలను వ్యక్తం చేస్తున్నాయి. వైవిధ్యమైన, అర్థవంతమైన కథలను ఎంచుకునే దుల్కర్ సల్మాన్ అభిరుచికి తగ్గట్లు, డైరెక్టర్ పవన్ సాధినేని క్రియేటివిటీ కలిసి ఒక ప్రత్యేకమైన, గుర్తుండిపోయే సినిమాగా'ఆకాశంలో ఒక తార్థ సినిమా రూపొందుతోంది.



# ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఆల్ట్ పై సిలిక్ అద్భుత విజయం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్-2026లో మాజీ ఫైనలిస్ట్ మారిన్ సిలిక్ వరుస సెట్లలో ఆల్ట్‌మైర్‌ను ఓడించగా, 2014 ఛాంపియన్ వావ్రింకా జెరెతో జరిగిన సెట్ నుండి పుంజుకుని తన చివరి మెల్‌బోర్న్ పార్క్ ప్రదర్శనలో పురోగతి సాధించాడు. సోమవారం మెల్‌బోర్న్ పార్క్‌లో జరిగిన తొలి రౌండ్‌లో మాజీ ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనలిస్ట్ మారిన్ సిలిక్ 6-0, 6-0, 7-6(3) తేడాతో జర్మనీకి చెందిన డేనియల్ ఆల్ట్‌మైర్‌ను ఓడించాడు. 2018 రన్నరప్ అయిన సిలిక్, మూడవ సెట్ ప్రారంభంలో బ్రేక్ పాయింట్‌ను కాపాడుకుని ట్రాక్‌లో కొనసాగాడు. కానీ ఆల్ట్మేయర్ అకస్మాత్తుగా గేర్‌లోకి క్లిక్ చేశాడు. జర్మన్ ఆటగాడు 1-1తో విజయం సాధించాడు. గత వారం అడిలైడ్ ఇంటర్నేషనల్‌లో జౌమ్ మునార్ చేతిలో 6-3, 6-0 తేడాతో ఓటమి పాలైన అతడు 25 ఆటల పరాజయాలకు తెరదించాడు. అంతేకాకుండా 37 ఏళ్ల ఈ అత్యున్నత ఆటగాడు తొలి 12 ఆటను గెలిచి అరుదైన గ్రాండ్ స్లామ్ మెయిన్ డ్రా "ట్రిపుల్ బాగెల్"కు దారితీశాడు, దీనిని ప్రొఫెషనల్ కాలంలో కేవలం ఐదుగురు ఆటగాళ్ళు మాత్రమే సాధించగా, చివరిగా 1993 ఫ్రెంచ్ ఓపెన్‌లో సెర్గి బ్రుగ్యురా సాధించాడు. అలాగే సహచర 2014 ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్ స్టాన్ వావ్రింకా రెండవ రౌండ్‌లో సిలిక్‌తో చేరాడు. స్విస్ ఆటగాడు ఒక సెట్ నుండి పరాజయం పాలైన తర్వాత అన్‌సీడెడ్ సెర్బ్ లాస్లో జెరెను 5-7, 6-3, 6-4, 7-6(4)తో ఓడించాడు.



# అల్కరాజ్ శుభారంభం

## చరిత్ర సృష్టించిన వీనస్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ, పురుషుల సింగిల్స్‌లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్ శుభారంభం చేశాడు. సోమవారం జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో అల్కరాజ్ 6-3, 7-6(7 6), 6-2 తేడాతో ఆస్ట్రేలియా ప్లేయర్ ఆడమ్ వాల్ట్‌ను ఓడించాడు. జర్మనీకి చెందిన యానిక్ హాన్ఫ్‌మాన్‌తో అతను రెండో రౌండ్‌లో ఆడనున్నాడు. గత నాలుగు ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో అల్కరాజ్‌కు నిరాశే ఎదురైంది. అతను క్వార్టర్ ఫైనల్స్ కూడా దాటలేదు. గతేడాది నొవాక్ జకోవిచ్ చేతిలో ఓడిన అల్కరాజ్, అంతకుముందు అలెగ్జాండర్ జ్వెరెవ్ చేతిలో ఖంగుతిన్నాడు. ఈ సారి ఆస్ట్రేలియా ఓపెన్‌లో విజేతగా నిలిస్తే ఏడు గ్రాండ్ స్లామ్ టైటిళ్లు గెలిచిన అతి పిన్న వయస్కుడిగా నిలుస్తాడు. 24 ఏళ్ల వయసులో రాఫెల్ నాదల్, 23 ఏళ్ల వయసులో బోర్గ్ ఈ ఫీట్ సాధించారు. ఇక అమెరికా టెన్నిస్ స్టార్ వీనస్ విలియమ్స్ ఓటమిపాలై చరిత్ర సృష్టించింది. 45 ఏళ్ల వయసులో ఆమె ఈ టోర్నీ ఆడి ఈ అరుదైన ఘనతను అందుకుంది. ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ చరిత్రలోనే సింగిల్స్ ఆడిన ఆమె జపాన్‌కు చెందిన కిమికో డేట్ (44 ఏళ్లు) రికార్డ్‌ను బద్దలు కొట్టింది. కాగా మహిళల సింగిల్ తొలి రౌండ్ మ్యాచ్‌లో వీనస్ విలియమ్స్ 7-6, 3-6, 4-6 తేడాతో సెర్బియాకు చెందిన ఓల్గా డానిలోవిచ్ చేతిలో ఓటమిపాలైంది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌ను వీనస్ విలియమ్స్ తృటిలో చేజార్చుకుంది. తొలి సెట్ గెలిచిన ఆమె రెండో సెట్‌లో ఓటమిపాలైంది. మూడో సెట్‌లో 4-0తో ఆధిక్యంలో నిలిచి ఆధిపత్యం చెలాయించింది. కానీ ప్రత్యర్థి ఓల్గా పుంజుకొని వీనస్ విలియమ్స్‌ను మట్టికరిపించింది.



# ఇండియా ఓపెన్‌లో ఛాంపియన్లుగా యంగ్, లిన్

**న్యూఢిల్లీ:** ఇండియా ఓపెన్ బ్యాడ్మింటన్‌లో ఆన్ సే యంగ్, లిన్ చున్‌యి మహిళల మరియు పురుషుల సింగిల్స్ ఛాంపియన్లుగా నిలిచారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 750 ఈవెంట్ ఇండియా ఓపెన్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్ అన్ సే యంగ్ మరోసారి చైనాకు చెందిన వాంగ్ జి యిని ఓడించి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ప్రపంచ నంబర్ 1 కొరియన్ క్రీడాకారిణి మహిళల సింగిల్స్ ఫైనల్‌లో చైనా రెండవ సీడ్ క్రీడాకారిణిపై 21-13, 21-11 తేడాతో విజయం సాధించింది. పురుషుల సింగిల్స్ ఫైనల్ కూడా ఏకపక్షంగా ముగిసింది. లిన్ క్రిస్టీని కేవలం 38 నిమిషాల్లో 21-10, 21-18 తేడాతో ఓడించి తన మొదటి బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 750 టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో థాయ్‌లాండ్‌కు చెందిన డెచాపోల్ పువారానుక్రోహ్-సుపిస్సారా పవ్‌సంప్రాన్ రెండవ గేమ్‌లో 4 మ్యాచ్ పాయింట్లను కాపాడుకుని, డానిష్ జంట మథియాస్ క్రిస్టియన్‌సెన్-అలెగ్జాండ్రా బోజేను 19-21, 25-23, 21-18 తేడాతో ఓడించింది. చైనా మహిళల మరియు పురుషుల డబుల్స్ టైటిళ్లను విభిన్న రీతిలో గెలుచుకుంది. మహిళల డబుల్స్ సమ్మిట్ పోరులో, లియు షెంగ్ షు మరియు టాన్ నింగ్ జపాన్‌కు చెందిన యుకి ఫుకుషిమా మరియు మయు మట్సుమోటోలను 2111, 2118 తేడాతో ఓడించగా, పురుషుల డబుల్స్ ఫైనల్‌లో లియాంగ్ వీ కెంగ్ మరియు వాంగ్ చాంగ్ 17-21, 25-23, 21-16 తేడాతో జపాన్‌కు చెందిన హిరోకి మిడోరికావా మరియు క్యోహీ యమషితపై విజయం సాధించారు.

# ప్రపంచ కప్: పరుగుల కింగ్స్

## అగ్రస్థానంలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ



**న్యూఢిల్లీ:** గత కొన్ని సంవత్సరాలుగా, ఐసీసీ పురుషుల టి20 ప్రపంచ కప్ టోర్నీ పలువురు అసాధారణ బ్యాటర్లకు వేదికగా నిలిచింది. చాలా మంది ఆటగాళ్ళు వివిధ ఎడిషన్లలో అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చినప్పటికీ, ఎంపిక చేసిన కొద్దిమంది బహుళ టోర్నమెంట్లలో ఆధిపత్యం చెలాయించడం ద్వారా ఆల్‌టైమ్ రన్ స్కోరింగ్ చార్టులలో అగ్రస్థానానికి చేరుకున్నారు. ఐసీసీ టి20 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో టాప్ ఐదు అగ్రశ్రేణి పరుగుల స్కోరర్ల జాబితాలో భారత్ స్టార్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అగ్రస్థానంలో ఉన్నారు. విరాట్ కోహ్లీ 33 ఇన్నింగ్స్‌లలో 1,292 పరుగులు సాధించాడు. 2014లో ఒకే టీ20 ప్రపంచ కప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా కూడా అతను రికార్డు సృష్టించాడు. అతని సగటు 58.72, స్ట్రైక్ రేట్ 128.81. టీ20 ప్రపంచ కప్‌లో విధ్వంసకర ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గాను, టీమిండియా సక్సెస్ నాయకుడిగా రోహిత్ శర్మ శాశ్వత ముద్ర వేశాడు. ఈ కుడిచేతి వాటం బౌలర్ 47 మ్యాచ్‌ల్లో 1,220 పరుగులు సాధించి, 12 హాఫ్ సెంచరీలతో టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో రెండవ స్థానంలో ఉన్నాడు. శ్రీలంక అత్యుత్తమ బ్యాట్స్‌మెన్లలో ఒకరైన మహేల జయవర్ధనే టి20 ప్రపంచ కప్ చరిత్రలో ఆల్‌టైమ్ రన్‌స్కోరర్ జాబితాలో మూడవ స్థానంలో ఉన్నాడు. 2007 మరియు 2014 మధ్య 31 మ్యాచ్‌ల్లో ఆడిన అతను 39.07 సగటుతో 1,016 పరుగులు చేశాడు. అతని జాబితాలో ఒక చిరస్మరణీయ సెంచరీ మరియు ఆరు అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఇంగ్లాండ్ బ్యాటింగ్ విజయానికి జోస్ బట్లర్ మూలస్తంభంగా నిలిచాడు. తన పేలుడు స్ట్రోక్ ఆటతో స్థిరంగా మ్యాచ్ నిర్వచించే ప్రదర్శనలను అందిస్తున్నాడు. 2022లో ఇంగ్లాండ్ టీ20 ప్రపంచ కప్ విజయానికి కీలక పాత్ర పోషించిన ఈ కుడిచేతి వాటం బౌలర్ టోర్నమెంట్ చరిత్రలో 1,013 పరుగులు సాధించాడు. అతని రికార్డులో ఒక సెంచరీ మరియు ఐదు అర్ధ సెంచరీలు ఉన్నాయి, అలాగే టీ20 ప్రపంచ కప్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఐదవ ఆటగాడిగా డేవిడ్ వార్నర్ ఉన్నాడు. ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ 41 మ్యాచ్‌ల్లో 984 పరుగులు సాధించి, అగ్రస్థానంలో తన నిలకడను ప్రదర్శించాడు. డైనమిక్ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ అయిన వార్నర్ ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. వ్యక్తిగత అత్యుత్తమ స్కోరు 89 నాటౌట్. 2021 ఎడిషన్ సమయంలో తమ తొలి ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ టైటిల్‌ను గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు.




# ప్రో రెజ్లింగ్ లీగ్‌లో.. మహారాష్ట్ర ఘన విజయం

## ముంబయి 6-3తో చిత్తు

**న్యూఢిల్లీ:** ప్రో రెజ్లింగ్ లీగ్-2026లో ముంబై దంగల్స్‌పై మహారాష్ట్ర కేసరి 6-3 తేడాతో ఘన విజయం సాధించడంలో మనీషా భన్వాలా ఆధిపత్య ప్రదర్శన చేసింది. మహిళల 57 కిలోల విభాగంలో భన్వాలా సాధించిన ఈ విజయంతో మహారాష్ట్ర ఈ సీజన్‌లో తొలి గెలుపు సాధించింది. మహారాష్ట్ర ఆది నుంచే ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. తొలి 62 కిలోల మహిళల పోటీలో దుడోవా బిల్యానా జివ్కోవా తొలి దశలోనే ఓటమి చెందినా, తర్వాత కోలుకుని సరికా మాలిక్‌పై 11-2 తేడాతో విజయాన్ని సాధించింది. పురుషుల 74 కిలోల విభాగంలో జరిగిన హై ఇంటెన్సిటీ పోటీలోనూ ఇదే జోరు కొనసాగింది, రెండవ పీరియడ్‌లో కేసరికి చెందిన యష్ బౌట్‌ను నిర్ణయాత్మకంగా మారి నవీన్ మాలిక్‌ను 13-5తో ఓడించాడు. ఈ భారీ గెలుపు మహారాష్ట్రను మరింత బలోపేతం చేసింది. 125 కిలోల పోటీలో కెప్టెన్ రాబర్ట్ బరాన్ టేక్‌డౌన్ చేసి ఒలెక్సాండర్ ఖోట్సియానివ్‌స్కీని 5-3తో ఓడించాడు. ఆ తర్వాత, మనీషా సాయంత్రం అత్యుత్తమ ప్రదర్శనతో అలీనా ఫిలిపోవిచ్‌ను పదే పదే పుష్‌అవుట్‌లతో ఓడించి మహారాష్ట్ర ఆధిక్యాన్ని 4-0కి పెంచింది. 65 కిలోల పురుషుల విభాగంలో టెవాన్యన్ వాజ్గెన్ వరుసగా ఐదవ విజయాన్ని నమోదు చేసి టైను నిర్ధారించడంతో మహారాష్ట్ర పోటీని ముగించింది. 86 కిలోల పురుషుల విభాగంలో ముకుల్ దహియా అద్భుత ప్రదర్శన చేసినా ముంబైకు చివరి దశల్లో ఎదురుదెబ్బ తగిలింది. ఉత్కంఠ పోటీలో ముకుల్ అమిత్‌ను 18-11తో ఓడించాడు. మహిళల 76 కిలోల పోటీలో హర్షిత మోర్ జ్యోతి బెర్వాల్‌ను 4-1తో ఓడించి ప్రారంభ ముంబై లోటును అధిగమించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.